



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 16 వెల: 6.50










పార్లమెంటులో మంగళవారం జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంశ్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, నిర్మలాసీతారామన్, జైశంకర్, జెపి నడ్డా, గడ్కరి, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

>> ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవి కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను అనుసరించి 2025 అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, ప్రచురించాలి.

నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరగా 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

>> చేస్తోందని, తమ అయిదేళ్ల పాలనలో ఈ కాలేజీలను సక్రమంగా నిర్వహించి ఉంటే పిపిపి మోడల్ అవసరమే ఉండేది కాదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. రాయలసీమకు అక్రమ మద్యం, నిధుల బదిలీ వంటి అంశాల్లో కేతిరెడ్డి వెంకట్రెడ్డి పాత్రపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి, ప్రజల ఆశీర్వాదం కారణంగానే రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోందని, ఈ అభివృద్ధి పథంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యం అవసరమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్- సూపర్ హిట్ మహాసభ ద్వారా రాష్ట్రంలోని 5 కోట్ల 30 లక్షల ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

>> మారుతున్నాయి. నగరంలో 27 కిలోమీటర్ల పరిధిలో ఏలూరు, బందర్, రైవస్ కాలువలు, 15 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తోంది. వీటిలో చెత్తా చెదారం వేయడం దోమల వ్యాప్తికి దారితీస్తోంది. ఒకట్రెండు రోజులైనా జ్వరం తగ్గనివారు, వైద్యులను సంప్రదిస్తున్నారు. విజయవాడలోని పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ లీకేజీలతో తాగునీరు కలుషితమవుతోంది. దీనివల్ల కూడా జ్వరాలు పంజా విసురుతున్నాయి. జీజీహెచ్‌లో రోజూ 40 నుంచి 50 ఓపీ కేసులు వైరల్ జ్వరాలవే నమోదువుతున్నాయి. సగటున రోజుకు 28 ఇన్ పేషెంట్లను చేర్చుకుంటున్నారు. వర్షాకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. డెంగీ బారినపడితే ప్రాణాపాయం ముప్పు ఎక్కువ ఉంటుంది. ముందుగానే గుర్తించి అప్రమత్తమవ్వకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ప్రధానంగా ప్లేట్‌లెట్స్ పడిపోవడం, శరీర వ్యాధి నిరోధక వ్యవస్థపై దాడి చేయడం జరుగుతుంది. డెంగీకి కారణమయ్యే దోమలు మంచినీటిలో పెరుగుతాయి. ప్రధానంగా వర్షం పడినప్పుడు ఇళ్లకు చుట్టుపక్కల ఉండే ఖాళీ పాత్రలు, కుండీల్లో నీరు చేరి వాటిలో డెంగీ దోమలు పెరుగుతుంటాయి. మురికి కాల్వల దగర ఇవి తక్కువ ఉంటాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో వారాల తరబడి చికిత్స కోసం చేరి ఆర్థికంగా, శారీరకంగా ఎన్నో కుటుంబాలు చితికిపోయాయి. విజయవాడలో ఎక్కువగా ప్రైవేటు ఆస్పత్రులను బాధితులు ఆశ్రయిస్తుండగా పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం వస్తున్నారు. ప్రజలు వర్షాకాలం వేళ తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాలు రాకుండా అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. సాధ్యమైనంతవరకు కాచి వడబోసిన నీటిని తాగడం మంచిదని సూచిస్తున్నారు. ఇక ఇంతగా విషజ్వరాలు ప్రబలుతుంటే ఆరోగ్యశాఖ తగిన రీతిలో స్పందించడం లేదనే అభియోగాలున్నాయి. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లులు ఫీవర్ సర్వేలు చేయడం లేదు, పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన మందులు లేవు.

## పిఎస్ఆర్, కాంతి రాణాల
# సస్పెన్షన్ పొడిగింపు

>> ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయనపై కూడా మరో 6నెలలపాటు పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూకమిటీ తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

>> టన్నులకు పెరిగింది (8 శాతం వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. ఈ రంగాల్లో ఆదాయం మరింతగా వృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయని సీఎం అన్నారు. కీలకంగా ఈ రంగాల్లో సుస్థిర ఆదాయ వృద్ధి మరింతగా ఉండాలన్నారు. అనుకున్న టార్గెట్స్ ఈ రంగంలో ఉండాలన్నారు. మైనింగ్ క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54 శాతం వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93 శాతం వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57 శాతం వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. ఈ క్రమంలో ఈ రంగంలో ఆదాయం మరింత రెట్టింపు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. హోటళ్లు, రవాణా పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92 శాతం వృద్ధి), రియల్ ఎస్టేట్ ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70 శాతం వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08 శాతం వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1 శాతం వృద్ధి)గా ఉంది. సేవారంగంలోను తగిన దృష్టిని పెడితే ఆదాయం వృద్ధి ఉంటుందన్నారు. ఆదాయం బాగా పెరిగితే సంక్షేమం పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు.

## 1500 కోట్ల తక్షణసాయం

>> ప్రధానిమోడీ ప్రశంసించారు. వరద నష్టాలను అంచనావేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లోపరనయటించాయి. ఈ క్రమంలో కేంద్ర నివేదికలతోరాష్ట్ర ప్రభుత్వం అందించిన విజ్ఞప్తుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని ప్రకటించారు.

## వారం - వర్జ్యం

10-09-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
తదియ మ.3.38
రేవతి సా.4.03
వర్జ్యం : ఉ.10.19-11.47
దు.ఉ.11.41-మ.12.30
శుభసమయం: ఉ.6.30-7.15, సా.5.15-5.45
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరమైన పరిస్థితి నెలకొంటుంది.

**వృషభం:** కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** అదృష్టానికి దగ్గరగా రోజులు గడుస్తున్నట్లు తోస్తుంది. సంపూర్ణమైన శుభఫలితాలు మాత్రం చేతికి అందవు.

**కర్కాటకం :** విదేశీయానికి చేసే ప్రయత్నాలు అనూహ్యంగా ముందుడుగు వేస్తారు.

**సింహం:** జీవిత భాగస్వామితో సామరస్యంగా వ్యవహరించి కుటుంబ వాతావరణాన్ని అనుకూలంగా మలచుకుంటారు.

**కన్య :** విద్యార్థినీ విద్యార్థులు విశేషమైన శ్రమ చేయవలసి ఉంటుంది. వాహనసౌఖ్యం.

**తుల :** శుభకార్యాలకు, సంఘంలో హోదా పెంచే కార్యక్రమాలకు అధికంగా ఖర్చుచేస్తారు.

**వృశ్చికం:** మంచి వ్యక్తిగా, మధ్యవర్తిగా పేరుగడిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**ధనుస్సు:** కీలక వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడినా పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసినప్పుడు ఆలోచించి ముందుకు సాగడం మంచిది.

**కుంభం:** ఉద్యోగులకు విధి నిర్వహణలో బాధ్యతలు పెరుగుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారు సామరస్యం వహించటం మేలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

>> ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి పిసి మోడీ తెలిపారు. 152 ఓట్ల మార్జిన్ అంటే ఉపరాష్ట్రపతి ఎన్నికలో అతితక్కువ మెజార్టీ అనే చెప్పాలి. 2022లో జగదీప్ ధన్‌కర్ ప్రత్యర్థి మార్గరెట్ ఆల్వాను భారీమెజార్టీతో ఓడించి గెలిచారు. గడచిన ఆరు ఉరాష్ట్రపతి ఎన్నికల్లో అన్నింటికంటే ఎక్కువ ఓట్లు సాధించారు. యానకు 528 ఓట్లు రాగా ఆల్వాకు కేవలం 182 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కూడా జరిగిందని చెపుతున్నారు. కనీసం 19 మంది ఎంపిలు ఎన్డీయే అభ్యర్థికి ఓటువేసినట్లు ఇండియా కూటమి అనుమానిస్తోంది. కాంగ్రెస్ పార్టీ 315 మంది విపక్ష ఎంపిలు తమకు ఉన్నారని ప్రకటించినా కేవలం 300 ఓట్లు మాత్రమే వచ్చాయి. చెల్లని 15 ఓట్లు ఇండియాకూటమి ఖాతాలోనే వేస్తున్నారని ఆరోపించింది. ఈ ఎన్నికలో 13 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. బిజుజనతాదళ్ ఏడుగురు, భారత రాష్ట్రసమితినుంచి నలుగురు, శిరోమణి అకాలిదళ్‌నుంచి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపి ఈ ఎన్నికలో పాల్గొనలేదు. ఉదయం పదిగంటలనుచి సాయంత్రం ఐదు గంటలవరకూ పోలింగ్‌కొనసాగితే సాయంత్రం ఆరుగంటలనుంచి ఓట్లలెక్కింపును ప్రారంభించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంమంత్రి అమిత్‌షాలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి మెజార్టీపట్ల అభినందించారు.

**రాధాకృష్ణన్‌ప్రస్థానం ఇదీ...!**

తమిళనాడులోని తిరుప్పూరులో 1957 అక్టోబరు 20వ తేదీ జన్మించిన చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘునుంచి తన ప్రజాజీవితం ప్రారంభించారు. 17 ఏళ్లకే ఆయన భారతీయ జన్‌సింఘ్‌లోచేరి తదనంతరం బిజెపిలోకి వచ్చారు. 1980లో పార్టీ ఆవిర్భావంనుంచి కూడా బిజెపికి సైనికుడిలా పనిచేసారు. తమిళనాడు యూనిట్‌లో అనేక కీలక పదవులు పోషించారు. రాష్ట్ర అధ్యక్షుడుగా 2004 నుంచి 2007 వరకూ పనిచేసారు. 93రోజులపాటు 19 వేల క ఇలోమీటర్ల రథయాత్రలో తమిళనాడు ప్రాంతం మొత్తం చుట్టివచ్చారు. నదుల అనుసంధానం, ఉగ్రవాదంపై పోరాటం, సామాజిక సంస్కరణలు, డ్రగ్స్ వ్యతిరేకప్రచారంతో ఈపాదయాత్రను నిర్వహించారు. ఆ తర్వాత మరో రెండు ప్రత్యేక అంశాలపై రెండు సార్లు పాదయాత్రలునిర్వహించారు. మొదటిసారిగా 1988లో పార్లమెంటులోకి కోయంబత్తూరు స్థానంనుంచి ఎన్నికయ్యారు. తిరిగి 1999లో కూడా ఆస్థానం నిలబెట్టుకున్నారు. అనేక పర్యాయాలు పోటీచేసిన ఆయన 2014లో బిజెపి సొంతంగాపోటీచేసినా కూడా 3.9లక్షల ఓట్లతో గెలిచారు. పార్లమెంటులో ఆయన టెక్స్‌టైల్స్‌పై నియమించిన స్థాయీ సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. పిఎస్‌యులు, ఫైనాన్స్, స్టాక్ ఎక్ఛేంజి కుంభకోణాల కమిటీకిఛైర్మన్‌గాపనిచేసారు. బిబిఎ చదివిన రాధాకృష్ణన్ పారిశ్రామిక వేత్తగా కూడా కొనసాగారు. 1985నుంచి 1988 వరకూ నూలు వడికిన ఫాబ్రిక్‌ను ఆయన బంగ్లాదేశ్‌కు ఎగుమతిచేసారు. యూరోప్, ఆసియా, మధ్యప్రాచ్యదేశాలతో ఎగుమతి సంబంధాలు కూడా పెంచుకన్నారు. కోయిర్ బోర్డుకు 2016 నుంచి 2020వరకూ ఛైర్మన్‌గాపనిచేసారు. కేరళ ఇన్‌ఛార్జిగా 2022లోపనిచేసారు. జార్ఖండ్‌కు గవర్నర్‌గా 2023 ఫిబ్రవరిలో నియమితులు కాగా పార్టీ రాజకీయాలనుంచి రాజ్యాంగ పదవిలోకి మారారు. నాలుగునెలల కాలంలోనేమొత్తం 24 జిల్లాల్లోపర్యటించారు. తెలంగాణకు కూడా ఇన్‌ఛార్జిగవర్నర్‌గా పనిచేసారు. పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా కొనసాగారు. 2024 జులైనుంచి ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతున్నారు.

# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

>> మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 201819 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 202021లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత శిలీనీత్రో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 202223 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.



కఠ్మాండులో మంగళవారం ఆందోళనల్లో పాల్గొన్న ప్రజలు

# నేపాల్‌లో కల్లోలం

>> సోషల్‌మీడియా బ్యాన్‌ను ఎత్తివేసినా కూడా ఎక్కడా తగ్గలేదు. మంత్రులు, ప్రధానులు, అధ్యక్షుడి వ్యక్తిగత నివాసాలను కూడా దగ్ధంచేస్తున్న ఆందోళనకారులు మంత్రులను పరుగులు పెట్టించి ఎగిరితన్ని మరీ కొడుతున్నారు. ఆందోళనకారుల అరాచకానికి వెనుకంజవేస్తున్న మంత్రులు రమేష్ లేఖక్; రామ్‌నాథ్ అధికారి, ప్రదీప్ యాదవ్ తదితరులతోపాటు అనేక మంది ఎంపిలు కూడా రాజీనామాలు అందచేసారు. ఈక్రమంలోనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసిన ప్రధాని కెపిఓలి శర్మ ప్రధానికార్యాలయంలో ఉండగానే ఆందోళనకారులు దూసుకురావడంతో ఓలి రాజీనామాచేసారు. అధ్యక్షుడు రామచంద్ర ఫౌడెల్ కూడా ప్రజ్వరిల్లిన హింసకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేసారు. ఆయనతోపాటు మంత్రులు, ఎంపిలు కూడా రాజీనామాలుచేసారు. అధ్యక్షుడు నివాసంతోపాటు మాజీ ప్రధాని పుష్కమాల్ దహల్, మంత్రి పృథ్వీసుబ్బ గురుంగ్, మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్‌ల ఆస్తులను ధ్వంసంచేసారు. ఆర్థికమంత్రి బిష్ణుప్రసాద్ పౌడెల్‌ను వీధుల్లో పరుగులు పెట్టించారు. మాజీ ప్రధాని షేర్ బహాదూర్ దేవుబా, ఆయన సతీమణి ప్రస్తుత విదేశాంగమంత్రి అర్జురాణా దేవుబాలపైనా దాడులుచేసారు. ఈక్రమంలోనే ప్రస్తుత ప్రధాని కెపిశర్మ ఓలి చికిత్స చేయించుకునే నెపంతో దుబాయికి వెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. వెంటనే ఆర్మీచీఫ్ అశోక్‌రాజ్ సిగ్దెల్‌తో చర్చలుజరిపిన తర్వాత రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దీనితో నేపాల్ మొత్తం ఇపుడు ఆర్మీచేతుల్లోకి వెళ్లింది. ఆందోళనకారులను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే మార్గంగా కనిపించింది. ప్రధాని తన నివాసం నుంచి సురక్షితంగా దుబాయ్‌కు వెళ్లేందుకుగాను హిమాలయన్ ఎయిర్‌వేస్ విమానం కూడా సిద్ధంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే అనేకమంది ఎంపిలు, మంత్రులు, ఇతర విఐపిలందరినీ సైనిక బ్యారక్‌లలోకి హెలికాప్టర్లలో తరలించారు. ఇప్పటివరకూ అధికారిక సమాచారంప్రకారం మొత్తం 22 మంది చనిపోగా 300మందికిపైగా గాయపడ్డారు. మాజీ ప్రధాని ఝూలానాధ్ ఖనాల్ నివాసానికి ఆందోళన కారులు నిప్పంటించడంతో ఆయన సతీమణి రాజ్యలక్ష్మి చిత్రకార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళన కారులు ఆమెను ఇంట్లో బంధించి నిప్పంటించారు. మంటల్లో చిక్కుకున్న ఆమెను సాయుధ సిబ్బంది బయటికి తెచ్చి హుటాహుటిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. సోషల్‌మీడియా నిషేధం, అవినీతి, నెపోకిడ్‌కు వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళన రానురాను తీవ్రం అయి బంగ్లాదేశ్, శ్రీలంకలను పోలిన ఆందోళనగా మారిపోయింది. జనరేషన్‌జెడ్ ఆందోళనలు కాస్తా రాజకీయ సంక్షోభంలోకి మారిపోయింది. సునద్ గురుంగ్ ఈ ఆందోళనలకు మూలకారకుడని ప్రభుత్వం గుర్తించింది. ప్రస్తుత నేపాల్ ఉద్యమంలో యువత విద్యార్థులే అత్యధికులు పాల్గొన్నారు. దీనితో ఆందోళనకు ఆగ్రహావేసాలు తోడయి మంత్రులు, ప్రధానులు, దేశ అధ్యక్షుడు, మాజీ ప్రధానులు ఇళ్లు, ఇతర వ్యక్తిగత ఆస్తులు కూడా విధ్వంసానికి గురయ్యాయి.

**తాత్కాలికప్రధాని ఎంపికకు కసరత్తు**

ప్రధాని కెపిశర్మ ఓలి రాజీనామాచేయడంతో ఇపుడు తాత్కాలిక ప్రభుత్వాధినేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఓలి దేశం వీడి వెళ్లే ప్రయత్నాల్లో ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా ఖాట్మండు మేయర్ బాలేంద్రషా అవుతారని ప్రచారం తెరపైకి వచ్చింది. ప్రజలు ఆయన్ను బాలెన్ అని పిలుచుకుంటుంటారు. అయితే సైనిక పాలనలోకి వెళ్లనున్నట్లయితే ఇక తాత్కాలిక ప్రభుత్వం అవసరం ఉండదని, ముందు ఆందోళనలను కట్టడిచేసేందుకు సైనిక పాలన ఒక్కటే కీలకమని తేల్చారు. నేపాల్‌లో పెచ్చుమీరిన హింసకారణంగా అక్కడి భారతీయ పౌరులను కేంద్ర విదేశాంగశాఖ అప్రమత్తంచేసింది. అవసరమైతే తప్ప బయటికి రావద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే భారత హైకమిషన్‌ను సంప్రదించాలని సూచించింది. ప్రస్తుతం నిరసనలు, ఆందోళనలను గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని విదేశాంగశాఖ వెల్లడించింది. ఇతర నగరాల్లో కర్ఫ్యూకూడా ఉందని నేపాల్‌ప్రభుత్వం శాంతియుత మార్గాలు చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు విదేశాంగశాఖప్రకటన విడుదలచేసింది. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేయడంతో భారత్‌నుంచి ఖాట్మండు వెళ్లిన విమానసర్వీసులు నిలిచిపోయాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో విమాన సర్వీసులు నిలిపివేసాయి. అక్కడి విమానాశ్రయంలో ల్యాండింగ్ సంకేతాలు రాకపోవడంతో తిరిగి లక్నోకే వచ్చేసాయి. దీనితో ప్రయాణీకులను అప్రమత్తం చేస్తూ ఆసంస్థలు మార్గదర్శకాలు కూడా జారీచేసాయి.

## ఎపిలోమరో నాలుగు రోజుల పాటు
# వర్షాలు కురిసే అవకాశం!

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ ఒడిశాఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకొని వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది. గంటకు 3040 కి.మీ. వేగంతో బలమైన గాలులకు తోడు పిడుగులు పడే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. కొన్ని చోట్ల గంటల వ్యవధిలోనే 60 మి.మీ పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సాయంత్రం ఐదు గంటల వరకు విశాఖ జిల్లా పెందుర్తిలో 81 మి.మీ., అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ వారాంతంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఏపీతోపాటు తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్రపై దీని ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపిన సంగతి తెలిసిందే. ఇది పశ్చిమవాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది.

# విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైఓవరు !

**విజయవాడ,సెప్టెంబరు9ప్రభాతవార్తప్రతినిది:** విజయవాడ నగరం పరిధిలో మరో భారీ ఫ్లైవోవరు అందుబాటులోకి రానున్నది. హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గొల్లపూడి నుంచి పున్నమిఘాట్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. తాజాగా ఎన్‌హెచ్65 రహదారి విస్తరణ గొల్లపూడి వరకు పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు కొత్తగా విస్తరిస్తున్న నేపథ్యంలో కొత్తగా ఏర్పాటు చేసే 4 కిలోమీటర్ల పొడవున ఫైవంతెన నిర్మాణం చేపట్టాలనేది ప్రతిపాదన. దీంతో పాటు ఇబ్రహీంపట్నంలోనూ ఓ ఫైవంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రతిపాదనలరు ఎన్‌హెచ్ఏ ఆమోదం పొందితే నగర ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరతాయి. బ్రహీంపట్నం ఊరిలో 1.3 కిలోమీటర్ల మేర మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు వేస్తున్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీ వారు ఎన్‌హెచ్ అధికారులకు ప్రతిపాదించారు. ఊరి ప్రారంభం నుంచి చివరి వరకు ఎటువంటి రహదారి ప్రమాదాలకు తావు లేకుండా ఫ్లైఓవర్ నిర్మించాలనే ఆలోచన చేసారు. హైదరాబాద్ వెళ్లేవారు, దుర్గగుడి, బస్టాండ్‌తో పాటు నగరంలోకి వచ్చే వారితో ఈ మార్గంలో ట్రాఫిక్ రోజురోజుకు రద్దీగా మారుతోంది. ప్రయాణికులు రోడ్డు మీదే ఇబ్బందులు పడరతున్నారు. దీనికి పరిష్కారంగా రహదారిని పున్నమిఘాట్ వరకు విస్తరించడమే భారీ ఊరట కలిగిస్తుంది. కాగా ఫైవంతెన కూడా నిర్మిస్తే నగరవాసులకు పెద్దవరం కాబోతోంది. ప్రతిపాదనల ప్రకారం గొల్లపూడి పశ్చిమ బైపాస్ దగ్గర ఈ ఫైవంతెన నిర్మాణం మొదలై దుర్గగుడి వంతెనలో కలుస్తుంది. ముందుగా అనుకున్న విధంగా రహదారి విస్తరణ చేపడితే గొల్లపూడి నుంచి భవానీపురం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఆరు లైన్ల విస్తరణకు దాదాపు 150 ఎకరాలు అవసరం అవుతుంది. అయితే ఆయా ప్రాంతాల్లో మార్కెట్ విలువ ప్రకారం ఎకరం ధర రూ.1030 కోట్లు ఉంది. భూసేకరణకు రూ.100ల కోట్లలో పరిహారం చెల్లించాలి. దారిపొడవునా ఉన్న దుకాణ, వ్యాపార సముదాయాలను పూర్తిగానో పాక్షికంగానో తొలగించాల్సి వచ్చేది. కోర్టుల్లో వివాదాలు వంటి అనేక సమస్యలు వచ్చే వీలుంది. ఇప్పుడు ఈ సమస్యలేవీ లేకుండా ఫైవంతెనతో పరిష్కారం చూపనున్నారు.

: fb.com/vaartha Digital

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

10-9-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 220 పేజీలు: 16 వెల: 6.50

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

అధ్యక్షుడు, ప్రధాని, మంత్రుల రాజీనామా

వారి ఇళ్లపై దాడులు జరిపిన నిరసనకారులు

మాజీ ప్రధాని ఝులానా ఖనాల్ సతీమణి హత్య

దుబాయికి వెళ్లేందుకు ప్రధాని ప్రయత్నం

పాలన సైనికుల చేతుల్లోకి!




# నేపాల్‌లో కల్లోలం

## దద్దరిల్లిన హిమాలయ దేశం

### అవినీతి, సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా భారీ ఆందోళనలు

**ఖాట్మండు, సెప్టెంబరు 9:** నేపాల్‌ను ఇపుడు సోషల్‌మీడియా బ్యాన్‌పై ఉన్న వ్యతిరేకతతోపాటు నెపోకిడ్‌రూపంలో మరో ఉద్యమం తీవ్రస్థాయికి చేరడంతో రాజకీయ సంక్షోభంలోని నేపాల్‌చేరింది. ఆందోళనల్లో నిరసనకారులు >>2



మొత్తం ఓట్లు: 781

పోలైనవి: 767

ఎన్డీయే: 452

విపక్షాలు: 300

చెల్లని ఓట్లు: 15

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

## ఎన్డీయే అభ్యర్థిదే విజయం

152 ఓట్ల ఆధిక్యత

19 మంది క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఇండియా కూటమి అనుమానం



ఓటు వేస్తున్న ప్రధాని మోడీ



ఓటు వేస్తున్న సోనియా


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రతిష్టాత్మకంగాజరిగిన ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థి మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. 68 ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్నికలనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో 452 ఓట్లు సాధించారు. ఆయనకు ప్రత్యర్థిగా ఇండియా కూటమి పార్టీల తరపున పోటీచేసిన సుప్రీం మాజీ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించాయి. దీనితో 152 ఓట్ల మెజార్టీతో సిపి రాధాకృష్ణన్ ఎన్నికయినట్లు ప్రకటించారు.మొత్తం 781 ఓట్లలో 767 ఓట్లు పోల్ అయితే 15 ఓట్లుచెల్లనివిగా ప్రకటించారు.14 మంది ఎంపిలు ఓటింగ్‌కు హాజరుకాలేదు. చెల్లుబాటయిన ఓట్లలోనే 452 ఓట్లు రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లుగా వచ్చాయి. ప్రత్యర్థి జస్టిస్ రెడ్డికి 300 >>2

# జాతీయ సగటు దాటిన ఎపి వృద్ధి

## గతేడాదికంటే మెరుగైన ఫలితాలు

## జిఎస్టీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి

### సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ సెప్టెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 202526 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతంవృద్ధి సాధనకు కృషిచేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.మనం ఎప్పటికప్పుడు మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు.ఇదే సందర్భంలో వృద్ధిరేటు అధికంగా ఉండాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని మరింత వ్యూహాత్మకంగా వృద్ధి శాతం పెంచుకోవాలన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో అవకాశాలను గుర్తించాలన్నారు.దీని వలన ఆర్థిక వృద్ధి పెరుగుతుందన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 202526 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడిం చారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. జీఎస్డీపీ మరింతగా వృద్ధి చేయడానికి అవకాశాలను గుర్తించాలన్నారు. ఈ విషయంలో ప్రణాళికా విభాగం మరింత దృష్టి కేంద్రీకరించాలన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65 శాతం వృద్ధి), చేపల పెంపకంఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52 శాతం వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ >>2

# వరద పీడిత హిమాచల్‌కు 1500 కోట్ల తక్షణసాయం

## ప్రధాని మోడీ ఏరియల్ సర్వే



మంగళవారం హెలికాప్టర్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో వరద వివరాలు వెల్లడిస్తున్న నేవీ అధికారి

**సిమ్లా, సెప్టెంబరు 9:** భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్‌ప్రదేశ్‌కు తక్షణ సాయం కిందప్రధానిమోడీ రూ.1500 కోట్లుప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వేద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి 50 వేల వంతున పరిహారం ప్రకటించారు. ఏరియల్‌సర్వే అనంతరం ప్రధానిమోడీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్‌శుక్లా తదితరులతో సమీక్ష నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసారు. వరద బాధితులు కొందరినిపరామర్శించారు. ప్రస్తుత విపత్కరపరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటి ఉంటామని వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నం అయిన ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రాష్ట్ర యంత్రాంగం సేవలను >>2



# రైతు సంతోషమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైఎస్సార్సీ హయాంలో అన్నదాతలు కన్నీరు పెట్టారు

### మంత్రి అచ్చెన్నాయుడు

**అనంతపురం, సెప్టెంబర్ 09(ప్రభాత వార్త బ్యూరో):** వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్ల క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, >>2

# పిఎస్ఆర్, కాంతి రాణాల సస్పెన్షన్ పొడిగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు పై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు ప్రభుత్వం పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశారు. ముంబైకి చెందిన నటి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సదరు ఐపీఎస్ అధికారి అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు గతంలో నిర్ధారణ అయింది.పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే..ఈకేసును ఆయనప్రభావితం చేసే అవకాశాలున్నాయని >>2

# నాలుగు దశల్లో స్థానిక ఎన్నికలు

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ



**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్నీ మీడియాతో మాట్లాడు తూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడునెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడునెలలు ముందుగా >>2

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్!

## నేటి మహాసభకు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు

### వైఎస్సార్సీ అసత్య ప్రచారాలకు తగిన సమాధానం ఇస్తాం: మంత్రి సత్యకుమార్ యాదవ్




సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు సత్యకుమార్‌యాదవ్, పయ్యావుల

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, అలాగే ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలపడం లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ (బుధవారం) అనంతపురం నగరంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ ఏర్పాట్లు అతి పెద్ద స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ మహాసభ విజయవంతం కావడంలో ఎటువంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం సభా ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించి సమీక్షించారు. ఈ పరిశీలనలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా బీజేపీ ప్రధాన నాయకులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, ప్రముఖ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా, జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు విస్తృతంగా తెలియజేయడం కోసం ఈ సభ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకూ వర్తింపు, ఆరోగ్య భీమా పథకం కింద రెండున్నర లక్షల మందికి ప్రభుత్వం ఉచితంగా ప్రీమియం చెల్లింపులు చేసింది. ఇక అభివృద్ధి రంగంలోనూ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతంగా ముందుకెళ్తోందని మంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చురుకుగా కొనసాగుతుండగా, అమరావతి రాజధాని నిర్మాణంకు వేగం పెరుగుతోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో రాష్ట్రానికి రెండు లక్షల పది వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, దీని ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మెడికల్ కాలేజీల పిపిపి మోడల్పై వైసీపీ అవాస్తవాలు వ్యాప్తి >>2

# వ్యాపిస్తున్న విషజ్వరాలు

## వణికిపోతున్న గ్రామాలు

### గుంటూరు, ప్రకాశం, తూ.గో., ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో అధికం



**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో జనం జ్వరంతో వణుకుతున్నారు,.తరుణ వ్యాధులైన డెంగీ, మలేరియాతో పాటు చికున్ గున్యా.టైఫాయిడ్ లక్షణాలతో కూడిన విషజ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయి.ఈ విషజ్వరాలు శోకిన వారిలో రాత్రి సమయాల్లో అత్యధిక టెంబరేచర్,జలుబు,తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు.క్రమంగా అరికాళ్ళలో, మోకాళ్ళల్లో నొప్పులు వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. శ్వాస సంబంధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు. ప్రకాశం, తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో విషజ్వరాలు అధికంగా ఉన్నాయి.దాదాపు ప్రతి జిల్లాల్లో ఆస్పత్రుల్లో రోగులు కిటకిటలాడుతున్నాయి.రోగులు ప్రభుత్వ, ప్రైవేటటు ఆస్పత్రులకు క్యూలు కడుతున్నారు.ఆసుపత్రులకు క్యూకడుతున్నారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు సాధారణమే అయినప్పటికీ ఈసారి కాస్త ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వరాల కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. విజయవాడ నగరంలోని పటమట, కృష్ణలంక, హౌసింగ్‌బోర్డ్‌కాలనీ, మాచవరం, గుణదల, సింగ్‌నగర్, జక్కంపూడి కాలనీల్లో వైరల్ జ్వరాలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. మారిన వాతావరణ పరిస్థితులు, ప్రధానంగా ఓపెన్ డ్రైనేజీలు అధికంగా ఉండడం, దోమల వ్యాప్తి పెరగడంతో విషజ్వరాలను అదుపు చేయడం కష్టంగా మారుతోంది. విజయవాడ నగరంలో వెయ్యికి పైగా ప్రాంతాలను ప్రమాదకరమైనవిగా గతంలోనే గుర్తించారు. చాలా కాలనీల్లో చెత్తను వీధుల్లో విచ్చలవిడిగా పడేస్తున్నారు. ఇవే దోమలకు ఆవాస కేంద్రాలుగా >>2

# నిషేధం ఎత్తివేసినా ఆగని నిరసనలు



## నేపాల్ మొత్తం ఉద్రిక్తం.. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు.. నిషేధాజ్ఞలు లెక్కచేయని ఆందోళనకారులు

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినా నేపాల్‌లో ఆందోళనలు సద్దుమణగలేదు. ప్రధాని పదవికి కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు. అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలంటూ కఠ్మాండు సహా పలు జిల్లాల్లో యువత ముఖ్యంగా విద్యార్థులు నిరసన చేపట్టారు. ప్రజలు గుమిగూడకూడదని ఆంక్షలున్నా లెక్కచేయకుండా ఆందోళన చేపట్టారు. మాజీ ప్రధానులు, మంత్రుల ఇళ్లపై రాళ్ల దాడులు జరిగాయి. నేపాల్‌లో వరుసగా రెండో రోజూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత ప్రభుత్వం సామాజిక మాధ్యమాలపై నిషేధం ఎత్తివేసినప్పటికీ యువత మంగళవారం నిరసనలు చేపట్టారు. నేపాల్‌రాజధాని కఠ్మాండులోని కలంకి, బనేశ్వర్, లలిత్‌పూర్ జిల్లాలోని చపాగౌన్, థెకోలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సోమవారం నిరసనల తర్వాత ప్రభుత్వం ఖాట్మండులో నిరవధిక కర్ఫ్యూవిధించారు. ప్రజలు గుమిగూడకుండా నిషేధం విధించారు. నిషేధాజ్ఞలు బేఖాతరు చేస్తూ యువత ముఖ్యంగా విద్యార్థులు మళ్లీ భద్రతా దళాలతో ఘర్షణకు దిగుతున్నారు. విద్యార్థులను చంపవద్దంటూ నినాదాలు చేస్తున్నారు. ప్రధాని కెపి శర్మ ఓలి రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి పరులైన నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నారు. కలంకి ప్రాంతంలో టైర్లు తగలబెట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కెపి శర్మ దొంగగాపేర్కొంటూ కెపి శర్మ దేశాన్ని వదిలి పోవాలని డిమాండ్ చేస్తున్నారు. లలిత్‌పూర్‌లో నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ మంత్రి పృథ్వీ సుబ్బా గురుంగ్ నివాసంపై రాళ్లు దాడిచేశారు. నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై నిషేధానికి గురుంగే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటిపై దాడి జరిగింది.

**మాజీ ప్రధానుల ఇళ్లు ధ్వంసం**

లలిత్‌పూర్‌లో ఉన్న మాజీ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండనివాసాన్ని సైతం నిరసకారులు ధ్వంసంచేశారు. కఠ్మాండులోని బుదా నిల్‌కాంత ప్రాంతంలో ఉన్న మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్ బా నివాసం ఎదుట విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. వరుసగా రెండోరోజూ ఆందోళనలు కొనసాగుతున్న వేళ నేపాల్ వ్యవసాయశాఖమంత్రి రామ్‌నాథ్ అధికారి తనపదవికి రాజీనామా చేశారు. సోమవారం నిరసనకారులపట్ల ప్రభుత్వ అనుసరించిన తీరును ఆయన ఖండించారు. ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం వల్ల 19 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనతెలిపారు. ఇప్పటికే ఘర్షణలకు బాధ్యత వహిస్తూ నేపాల్ హోంమంత్రి రమేష్ లేఖక్ రాజీనామా చేశారు. భద్రతా బలగాలతో యువత మళ్లీ ఘర్షణకు దిగడంతో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి కాఠ్‌మాండూ,భక్తాపూర్,లలిత్‌పూర్ తదితర జిల్లాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. కాఠ్‌మాండూలో సైన్యం పహారా కాస్తోంది. అయినప్పటికీ నిరసనకారులు ఏమాత్రం తగ్గడంలేదు. సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించడంపై నేపాల్‌లో సోమవారం యువత చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేపాలీ యువత కఠ్‌మాండులో నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు పార్లమెంటు ఆవరణలోకి చొచ్చుకెళ్లడంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. ఈ ఘటనలో 19 మంది మృతి చెందగా 300 మందికి పైగా గాయపడ్డారు. మరోవైపు, ఆందోళనల్లో పలువురు మరణించడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సామాజిక మాధ్యమాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆందోళనల్లో మరణించిన వారికి పరిహారం చెల్లిస్తామని నేపాల్ ప్రధాని కెపి శర్మ వెల్లడించారు. గాయపడిన వారికి ఉచితంగా చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.

### ఆర్థికమంత్రిని వెంటాడి కొట్టిన ఆందోళనకారులు

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** నేపాల్‌లో అవినీతిపై కదం తొక్కిన నేపాలీ యువత. మంత్రులు, అధికార పార్టీకి చెందిన నేతలే లక్ష్యంగా దాడులకు పాల్పడుతున్నారు. రాజధాని కఠ్మాండు, ఇతర ప్రధాన నగరాల్లోని మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెడుతున్నారు. తాజాగా ఆ దేశ ఆర్థిక మంత్రి, డిప్యూటీ ప్రధాని బిష్ణు ప్రసాద్ పౌడెల్‌పై ఆందోళనకారులు దాడికి పాల్పడ్డారు. కాలితో తన్ని, వీధుల్లో పరిగెత్తించి మరీ కొట్టారు. ప్రాణ భయంతో పారిపోయేందుకు ప్రయత్నించిన అతడిని వెంబడించి మరీ చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరోవైపు భక్తపూర్‌లోని ప్రధాని కెపి శర్మ ఓలి ప్రైవేట్ నివాసంపై దాడి చేసిన నిరసనకారులు దానికి నిప్పు పెట్టారు. అనంతరం డ్యాన్స్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్ అవుతోంది. యువత ఆందోళనలతో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగడంతో నేపాలీ ప్రధాని ఈ మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దేశంలో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో సైన్యం సూచన మేరకు ఆయన ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. ఆయన దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.



# నేపాల్‌కు విమానసర్వీసులు నిలిపివేత

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** నేపాల్‌రాజధాని ఖాట్మండూలో చెలరేగిన తీవ్ర అల్లర్ల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా కారణాల దృష్ట్యా అక్కడి త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. దీంతో ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఖాట్మండూకు తమ సర్వీసులన్నింటినీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పలు ఇతర అంతర్జాతీయ విమానాలను ఉత్తరప్రదేశ్‌లోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఈ పరిణామాలపై ఇండిగో ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఖాట్మండూ విమానాశ్రయం మూసివేత కారణంగా, మా విమాన సర్వీసులను రద్దు చేశాం. ప్రయాణికులు ఎదుర్కొన్న అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తమ వెబ్‌సైట్ ద్వారా ప్రత్యామ్నాయ విమానాన్ని ఎంచుకోవచ్చని లేదా డబ్బులు వాపసు (రీఫండ్) పొందవచ్చని సూచించింది. తాము స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరిస్తామని స్పష్టం చేసింది. తాజా సమాచారం కోసం తమ అధికారిక ప్రకటనలను గమనించాలని ప్రయాణికులను కోరింది. విమానాశ్రయం మూసివేతతో ఖాట్మండూవెళ్లాల్సిన అనేక విమానాలు లక్నోలో ల్యాండ్ అయ్యాయి. దుబాయ్ నుంచి బయల్దేరిన ఫ్లై దుబాయ్ (539) విమానం మధ్యాహ్నం 3:25 గంటలకు లక్నోలోదిగింది. అదే విధంగా, బ్యాంకాక్ నుంచి వచ్చిన థాయ్ లయన్ ఎయిర్ (220) విమానం మధ్యాహ్నం 3:05 గంటలకు లక్నో చేరుకుంది. ఢిల్లీనుంచి బయల్దేరిన ఇండిగో విమానం (6ఐ1153) కూడా మధ్యాహ్నం 2:40 గంటలకు లక్నోలోనే ల్యాండ్ అయింది. ముంబై నుంచి ఖాట్మండూ వెళ్లాల్సిన మరో ఇండిగో విమానాన్ని (6ఐ1157) మొదట లక్నోకు, ఆ తర్వాత ఢిల్లీకిమళ్లించారు. నేపాల్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చే వరకు విమాన రాకపోకలపై అనిశ్చితి కొనసాగనుంది. విమానయాన సంస్థలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి.

# నేపాల్‌లోని భారతీయులకు విదేశాంగశాఖ అలర్ట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** పొరుగు దేశమైన నేపాల్‌లో హింసాత్మక ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. నిరసనకారులు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణల్లో 19మంది ప్రాణాలు కోల్పోగా, వందలాదిమంది గాయపడ్డారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. నేపాల్‌లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగాఉండాలని,స్థానికఅధికార యంత్రాంగం జారీ చేసే మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఈరోజు హెచ్చరించింది. నిన్నటినుంచి నేపాల్‌లో జరుగు తున్న ఘటనలు మమ్మల్ని తీవ్రంగా కలచివేశాయి. ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా మని పేర్కొంది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా నేపాల్‌రాజధాని ఖాట్మండుతో పాటు పలు ప్రధాననగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. ఈనేపథ్యంలో భారతీయులు ఎలాంటి సమూహాల్లో పాల్గొనవద్దని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని విదేశాంగశాఖ సూచించింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఎత్తివేసిన మరుసటి రోజే నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారడంతో అధికారులు ఖాట్మండు రింగ్ రోడ్ పరిధిలో నిరవధిక కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

కర్ఫ్యూ సమయంలో నిరసనలు, సమా వేశాలు, సభలపై పూర్తి నిషేధం విధించినట్లు ఖాట్మండు జిల్లా అధికారి ఛబిలాల్ రిజాల్ వెల్లడించారు. ప్రభుత్వం అవినీతిని అరికట్ట డంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించ డంలో విఫలమైందంటూ "జెన్ జడ్" యువత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తోంది. దీనికి తోడు ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలపై ప్రభుత్వం నిషేధం విధించడం వారి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసింది.



## భారత సంతతి ప్రజలపై ఆసీస్ సెనేటర్ ఫైర్
### తక్షణమే క్షమాపణలు చెప్పాలని ప్రధాని సీరియస్

**కాన్‌బెర్రా, సెప్టెంబరు 9:** ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలను కించపరిచేలావ్యాఖ్యలు చేసిన సెనెటర్‌పై ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ తీవ్రంగా స్పందించారు. సదరు సెనెటర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, భారత సమాజానికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్ట్రేలియాలో పెరుగుతున్న జీవన వ్యయానికి, ఇతర సమస్యలకు భారత వలసదారులే కారణమంటూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ ఆరోపించారు. అధికార లేబర్ పార్టీ కేవలం ఓట్ల కోసమే భారతీయులను పెద్ద సంఖ్యలో దేశంలోకి రప్పిస్తోందని ఆమె విమర్శించారు. లేబర్ పార్టీకి వచ్చిన ఓట్లను, ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్యను పోల్చి చూస్తే విషయం అర్థమవుతుందని ఆమె వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై ఆస్ట్రేలియాలోని భారత సంతతి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జసింటా ప్రిన్స్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. మరోవైపు, ఆమె సొంత పార్టీ అయిన లిబరల్ పార్టీ కూడా ఈ వ్యాఖ్యలను ఖండించడం గమనార్హం. ఈ వివాదంపై ప్రధాని ఆంథోనీఆల్బనీస్ స్పందిస్తూ, సెనెటర్ చేసిన వ్యాఖ్యలు భారత సమాజాన్ని తీవ్రంగా బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణ చెప్పాలి. ఆమె సొంత పార్టీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ నిశితంగా పరిశీలిస్తూ, ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## దేశ పౌరులపై చైనా సాఫ్ట్‌వేర్‌తో పాక్ సైబర్ నిఘా

**ఇస్లామాబాద్,సెప్టెంబరు 9:** కోట్లాది మంది దేశ ప్రజలపై పాకిస్థాన్ నిఘాపెట్టింది. ఫోన్ ట్యాపింగ్ సిస్టమ్‌ద్వారా ఆ స్పైయింగ్ జరుగుతోంది. చైనా నిర్మించిన ఇంటర్నెట్ ఫైర్‌వాల్ ద్వారా పాకిస్తాన్‌లో సోషల్ మీడియాను సెన్సార్ చేస్తున్నారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొన్నది. మంగళవారం దీనికి సంబంధించిన రిపోర్టును రిలీజ్ చేశారు. చైనీస్, పాశ్చాత్య టెక్నాలజీ ద్వారానిర్మించిన మానిటరింగ్ నెట్వర్క్‌తో ప్రజలపై నిఘా పెడుతున్నట్లు ఆమ్నెస్టీ పేర్కొన్నది.

పాకిస్థాన్‌లో పొలిటికల్, మీడియా స్వేచ్ఛపై ఇప్పటికే ఆంక్షలు ఉన్నాయి.

లాఫుల్ ఇంటర్‌సెప్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎల్ఐఎంఎస్) ద్వారా సుమారు 40 లక్షల మొబైల్ ఫోన్లను ట్యాపింగ్ చేసే సామర్థం పాకిస్థాన్ నిఘా ఏజెన్సీలకు ఉన్నట్లు తెలుస్తోంది. రెండురకాల మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయని, కాల్ ట్యాపింగ్.. టెక్స్‌లను ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు తెలుసుకోవచ్చు అని, దేశవ్యాప్తంగా వెబ్‌సైట్లు, సోషల్ మీడియాను బ్లాక్ చేసే విధంగా టెక్నాలజీ కూడా ఉందని ఆమ్నెస్టీ చెప్పింది.

# నేపాల్ ఆందోళనకు కేంద్రబిందువు 'హామీనేపాల్'



**కఠ్మాండు, సెప్టెంబరు 9:** సామాజిక మాధ్యమాలపై నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకంగా నేపాల్ ప్రభుత్వాన్ని కూలదోసింది. పోలీసుల చర్యల వల్ల ఇప్పటివరకు కనీసం 20 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. పరిస్థితి తీవ్రతరమవడంతో పలువురు మంత్రులు కూడా రాజీనామా చేశారు. ఆందోళనకారుల డిమాండ్లకు కెపి శర్మ ఓలి తలొగ్గి ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ నిషేధంపై వెనక్కి తగ్గి, అత్యవసర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొంది. అయితే ఈ స్థాయిలో ఉద్యమం తలెత్తడానికి కారణం ఓ వ్యక్తి. అతడే 36 ఏళ్ల సుదన్ గురుంగ్. హామి నేపాల్ అనే ఎన్జీవో సంస్థకు అధ్యక్షుడు. 2015లో భారీ భూకంపం తర్వాత ఈ సంస్థను ఆయన స్థాపించారు. ఆ విపత్తులో తన బిడ్డను కోల్పోవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. అప్పటివరకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో ఉన్న సుదన్, తర్వాత పౌర సేవా కార్యక్రమాల్లోకి అడుగుపెట్టారు. భూకంపం తర్వాత సహాయ కార్యక్రమాలు చేపట్టిన ఆయన, తరువాత బిపి కొయిరాల హెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లో పారదర్శకత కోరుతూ 'ఘోప క్యాంప్' పేరుతో ఆందోళనలు వ్యక్తం చేశారు. ఈ సారి సామాజిక మాధ్యమాల నిషేధంపై యువతలో ఉధృతమైన ఆగ్రహాన్ని ఆయన ఒక దారిలోకి నడిపించారు. తాజాగా నేపాల్‌లో జరిగిన నిరసనల్లో ఎక్కువగా పాల్గొన్న వారు పాఠశాల, కాలేజీ విద్యార్థులే. వెంటనే సోషల్ మీడియా బ్యాన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. పరిస్థితి వేడెక్కడం వల్ల కొందరు పార్లమెంట్ కాంప్లెక్స్‌లోకే దూసుకెళ్లారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు జలఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. చివరికి కాల్పులు జరిపే స్థితి ఏర్పడింది. ఈ ఆందోళనలు పోఖరా, బుట్వాల్, భైరహ్వా, భరత్‌పూర్, ఇటాహరి, దమక్ వంటి ప్రాంతాలకు విస్తరించాయి. ఫలితంగా అనేక చోట్ల కర్ఫ్యూ అమలు చేయాల్సి వచ్చింది.

ఈ ఆందోళనతోపాటు మరో కొత్త తరహా ఉద్యమం కూడా ఊపందుకుంది. రాజకీయ నాయకుల పిల్లలు, ధనవంతుల వారసులు అవినీతి సొమ్ముతో సుఖాలు అనుభవిస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళనలు చేపట్టారు. నెపో కిడ్ మూవ్‌మెంట్‌గా పిలుస్తున్నారు. ఇక ప్రధాని పదవికి కెపి శర్మ ఓలీ రాజీనామాతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది. రాజీనామాకి ముందు నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో ప్రధాని కెపి శర్మ ఓలీ మాట్లాడి సమగ్ర చర్చలుజరిపారు. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని అడిగినట్లు తెలిపాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకు వస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. దేశంలోని అస్థిర పరిస్థితుల వేళ త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. అన్ని విమానాలను రద్దు చేశారు. 300 మంది సైనికులను అక్కడ మోహరించారు. మంత్రులను వారి అధికారిక నివాసాల నుంచి ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు.

# సరిహద్దుల్లో భారత్ మరింత అప్రమత్తం

**కఠ్మాండు, సెప్టెంబరు 9:** హిమాలయ దేశం నేపాల్‌లో ఉద్రిక్తతలు హింసాత్మకంగా మారాయి. ప్రధాని, డిప్యూటీప్రధాని, ఇతర విపక్ష నేతల ఇళ్లకు ఆందోళన కారులు నిప్పుపెట్టడంతో పరిస్థితి మరింత తీవ్రస్థాయికి చేరింది. ఆందోళనకారులు సుప్రీంకోర్టుకుసైతం నిప్పంటించారు. దీనితో దేశంలో పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఐదురాష్ట్రాల సరిహద్దులవద్ద భారీగా దళాలను మొహరించింది. బీహార్, ఉత్తరాఖండ్, కోల్‌కత్తా, ఉత్తరప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు నేపాల్‌సరిహద్దును పంచుకుంటున్నాయి. భారత్‌నేపాల్ సరిహద్దు వద్ద పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. పశ్చిమ బెంగాల్‌లోని నేపాల్ సరిహద్దు పానిటాంకి వద్ద పోలీసు పోస్టును ఏర్పాటు చేశారు. అక్కడికి అదనపు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. బార్డర్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు యువత ఆందోళనతో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు నేపాల్‌లోని భారతీయులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అక్కడ భారతీయ పౌరులు జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని సూచించింది.



స్థానిక అధికారుల మార్గదర్శకాలను పాటించాలని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'నిన్నటి నుంచి నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాము. చాలా మంది యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. రాజధాని కాఠ్మాండు సహా అనేక నగరాల్లో అధికారులు కర్ఫ్యూ విధించారు. నేపాల్‌లోని భారతీయ పౌరులు జాగ్రత్తగా ఉండాలి. అక్కడి అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి' అని ప్రకటనలో తెలిపింది.

# శిక్ష సరిగ్గా అనుభవించలేదు.. మళ్లీ జైలుకెళ్లండి
## థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు!



**బ్యాంకాక్, సెప్టెంబరు 9:** థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రకు ఆ దేశ సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. గతంలో ఓ కేసులో విధించిన శిక్షను సరిగ్గా అనుభవించలేదనే కారణంతో మరో సారి ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. 2006లో సైనిక తిరుగుబాటు కారణంగా థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థక్సిన్ షినవత్ర పదవి నుంచి వైదొలిగారు. 2008లో రాజకీయ ప్రేరేపిత ఆరోపణలపై ఆయనకు జైలు శిక్ష విధించడంతో థక్సిన్ దేశం నుంచి పారిపోయారు. విదేశాల్లో ఉంటున్న షినవత్ర 15 ఏళ్ల తర్వాత 2023లో థాయ్‌లాండ్‌కు తిరిగొచ్చారు. ఆయన స్వదేశానికి తిరిగొచ్చిన తర్వాత గతంలో నమోదైన కేసులో భాగంగా ఆయనకు సుప్రీంకోర్టు 8 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

అయితే థక్సిన్ అనారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శిక్షను యేడాదికి తగ్గిస్తూ రాజు నిర్ణయం తీసుకున్నారు. జైలు శిక్షను తగ్గించినప్పటికీ వైద్య కారణాలతో థక్సిన్ ఒక్కరోజు కూడా జైల్లో శిక్ష అనుభవించకపోవడంతో అక్కడి ప్రజల్లో పలు అనుమానాలు మొదలయ్యాయి. ఆయన నిజంగానే అనారోగ్యానికి గురయ్యారా లేదా శిక్ష నుంచి తప్పించుకోవడానికి తప్పుడు ఆధారాలు సృష్టించారా అనే ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అనుమానాల వేళ అప్పట్లో సరిగ్గా శిక్ష అనుభవించని కారణంగా థక్సిన్‌కు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కంబోడియా సెనెట్ అధ్యక్షుడు హన్‌సేన్‌తో థాయ్‌లాండ్ ప్రధాని, థక్సన్ కుమార్తె షినవత్ర ఫోనులో మాట్లాడటం సంచలనం రేపడంతో ఇటీవల అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం ఆమెను పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

## సంక్షిప్తంగా..

### 'ఆశ లేకపోతే.. జీవితం లేదు': డికె శివకుమార్



**బెంగళూరు, సెప్టెంబరు 9:** కర్ణాటకలో సిఎం మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. డిప్యూటీ సిఎం డికె శివకుమార్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆశ లేకపోతే జీవితమే లేదంటూ ముఖ్యమంత్రి పదవిపై డికె తాజాగా ఓ సదస్సులో పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఇండియాటుడే కాంక్లేవ్ సౌత్2025లో డికె శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రెండో అర్థభాగంలో ముఖ్యమంత్రి పదవి చేపడతారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికరంగా బదులిచ్చారు. నేరుగా సిఎం పోస్ట్ గురించి ప్రస్తావించకుండా 'దీనికి నేను జవాబు చెప్పను. కాలమే అన్నింటికి సమాధానం చెప్పాలి. చెబుతుంది కూడా. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతోనే జీవించాలి. ఆశ లేకపోతే జీవితమే లేదు' అని వ్యాఖ్యానించారు. అయితే, కర్ణాటకలో సమష్టి నాయకత్వం కొనసాగుతోందని డికె ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండే తమకు అత్యున్నతమని అన్నారు.

### వరదబాధితులకు విరాళంగా బంగారం, వెండి

**చండీగఢ్, సెప్టెంబరు 9:** వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు వంటివి విరాళంగా ఇవ్వడం చూస్తుంటాం. కానీ ఓ గ్రామంలో ప్రజలు ఏకంగా బంగారం, వెండిని విరాళంగా ఇచ్చారు. వాళ్లే హర్యానాలోని నుహ్ జిల్లాలోని మేవాట్ ప్రాంతానికి చెందిన గ్రామస్తులు. ఇటీవల పంజాబ్‌ను భారీ వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. కొండ ప్రాంతాల్లో పడిన వర్షాల కారణంగా దాదాపు 2 వేల గ్రామాలు ప్రభావితమయ్యాయి. వారికి సాయం అందించేందుకు మేవాట్ గ్రామస్తులు ముందుకొచ్చారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు వారి శక్తి మేరకు సాయం అందించారు. కొందరు మహిళలు బంగారం, వెండిని కూడా విరాళంగా అందించారు. తలక్‌పురి గ్రామానికిచెందిన 75 ఏళ్ల రహీమితో సహా సోహ్నా బ్లాక్‌లోని నుహ్ గ్రామానికి చెందిన మరికొంతమంది మహిళలు కలిసి రూ.5 లక్షల విలువైన సుమారు 2 కిలోల వెండి, 20 గ్రాముల బంగారాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతోపాటు దుప్పట్లు, పొడి రొట్టెలు వంటి వాటిని కూడా ఆ గ్రామస్తులు సాయంగా పంపారు.

### 'ఆపరేషన్ సిందూర్'లో 400 మంది శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ, జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు చెప్పారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయి. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్‌కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయి అని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్ర స్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు.

### నేపాల్ హింసపై నటి మనీషా కొయిరాలా ఆవేదన

**ముంబయి, సెప్టెంబరు 9:** పొరుగు దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తారస్థాయికి చేరింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం విధించిన నిషేధానికి వ్యతిరేకంగా చెలరేగిన నిరసనలు హింసాత్మకంగా మారి దేశాన్ని అట్టుడికిస్తున్నాయి. ఈ తీవ్ర పరిణామాల నేపథ్యంలో ప్రధాని కెపి శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన దుబాయ్‌లో ఆశ్రయం కోరినట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ఫేస్‌బుక్, వాట్సాప్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై భద్రతా కారణాలతో నిషేధం విధించడంతో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. దీనికి ప్రభుత్వ అవినీతి కూడా తోడవడంతో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఈ నిరసనలు అనతికాలంలోనే హింసాత్మకంగా మారాయి. మంగళవారం నిరసనకారులు ఏకంగా పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించి నిప్పుపెట్టడంతో పరిస్థితి చేయిదాటిపోయింది. ఈ ఘర్షణల్లో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, తన సొంత దేశంలో జరుగుతున్న హింసపై ప్రముఖ బాలీవుడ్ నటి మనీషా కోయిరాలా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణ పరిస్థితులపై స్పందించిన మనీషా కోయిరాలా, ఇన్‌స్టాగ్రామ్‌లో రక్తపు మరకలతో ఉన్న ఒక బూటు ఫొటోను షేర్ చేశారు. ఇది కేవలం ఫొటో కాదు, నేపాల్‌లో జరుగుతున్న హింసకు సాక్ష్యం. ఇది చాలా భయంకరంగా ఉందని ఆమె ఆవేదన చెందారు.

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం: ఎంపి బాలశౌరి



**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం కాబోతుంది.మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించారు.ఢిల్లీలో లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ చైర్మన్ హోదాలో వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్. రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాల గురించి చర్చించిన లోక్ సభ సబార్డినేట్ లేజిస్లేషన్ చైర్మన్ బాలశౌరి, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలురైల్వే అంశాలను రైల్వే బోర్డ్ చైర్మన్ దృష్టికి తేవడం జరిగింది. కృష్ణా జిల్లా ప్రజలచిరకాల వాంఛ అయిన మచిలీపట్నం రేపల్లె రైల్వే నూతన లైను గురించి రైల్వే బోర్డు చైర్మన్ తో చర్చించడం జరిగింది. ఈ నూతన రైలు మార్గం కోసం గతంలో అనేక ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయన్నారు. ఈ మార్గం వలన కోల్ కతా నుండి చెన్నై వెళ్ళే రైళ్ళువిజయవాడ జంక్షన్ మీదుగా వెళ్ళకుండా, మచిలీపట్నం మీదుగా వెళ్ళడానికి అవకాశం కలుగుతుందని, ఈ మార్గం గుండా రైళ్ళు ప్రయాణిస్తే 70 కిలో మీటర్ల మేరకు దూరం తగ్గడంతో బాటు, విజయవాడ జంక్షన్ పైన రైళ్ళ ట్రాఫిక్ భారం కూడా కొంతమేరకు తగ్గుతుందని, ప్రయాణ సమయం కలిసి రావడంతో బాటు సరుకు రవాణా ఖర్చులు కుడా గణనీయంగా తగ్గుతాయని తెలపడం జరిగింది, త్వరలో పూర్తి కానున్న మచిలీపట్నం పోర్టు నుండి కుడా సరుకుల రవాణాను తక్కువ ఖర్చుతో చేయవచ్చని చైర్మన్ కు ఎంపి వివరించారు.తీరప్రాంతంలో అత్యంత ముఖ్యమైన కోస్టల్ లైనుగా ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని, ప్రధానంగా మచిలీపట్నం పోర్టుకు సరుకు రవాణాలో కీలక మార్గం కాబోతుందని వివరించడం జరిగింది. ప్రతిపాదిత కోస్టల్ రైల్వే కారిడార్ లో ( నరసాపూర్ - మచిలీపట్నం - రేపల్లె - నిజాంపట్నం - బాపట్లలను కలుపుతూ ) ఇది ముఖ్యమైన పాత్ర వహిస్తుందని, అందువలన సదరు మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం యొక్క డి.పి.ఆర్ తయారిని వెంటనే పూర్తిచేసి పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయవలసినదిగా ఎంపి కోరారు. కృష్ణా జిల్లా ప్రజల నుండి వస్తున్న అనేక విజ్ఞప్తుల మేరకు, మరియు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి గాను, రామవరప్పాడు, గూడవల్లి, తెన్నేరు, పెడన, మచిలీపట్నం లో పెడన, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్ మరియు గుడివాడ గేట్ల వద్ద నూతనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు ప్రతిపాదనలను రైల్వే బోర్డు చైర్మన్ కు ఎంపి బాలశౌరి అందచేశారు. ఇవన్నికూడా కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ సమస్యలకు తగ్గించడానికి సరైన పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పటినుండో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారు. దీనిగురించి చైర్మన్ తో మాట్లాడుతూ గతంలో నర్సాపురం నుండి కొన్ని బోగీలు, మచిలీపట్నం నుండి కొన్ని బోగీలు గుడివాడలో కలిపి తిరుపతికి వెళ్ళేవారని, అందువలన తిరుపతి వెళ్ళే ప్రయాణికులకు ముఖ్యంగా వృద్ధులకు, మహిళలకు అసౌకర్యంగా ఉంటుంది అని, లగేజిని తీసుకు వెళ్ళడం, ప్లాట్ ఫారం లు మారడం ఇబ్బందికరంగా ఉందని వచ్చిన ఆరోపణల నేపధ్యంలో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజూ తిరిగేలాగున ఒక రైలు ఏర్పాటు చేయాలని చైర్మన్ ను కోరడంజరిగింది.

# దసరా ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



దసరా ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్, ఇఒ వికె శీనా నాయక్, ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ సిఎం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించగా, వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు. కమీషనర్, ఇఒ లు సిఎంకు ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించాలని కోరారు. దుర్గమ్మ ఆలయంలో భక్తులకు వైద్య సేవలందించడానికి ఇద్దరు వైద్యులను కేటాయిస్తూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. భక్తులకు సేవలందించడానికి ఇద్దరు అర్హత కలిగిన ఎంబిబిఎస్ వైద్యులను కేటాయించాలని ఇఒ వికె శీనా నాయక్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖకు లేఖ రాశారు. ఆ మేరకు వైద్య ఆరోగ్య శాఖ డా సురేష్‌బాబు, డా ఉదయకృష్ణలను డిప్యుటేషన్‌పై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఘాట్‌రోడ్డుపై, కనకదుర్గానగర్‌వైపు కూడా అంబులెన్సులు ఇప్పటికే సిద్ధం చేశామని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. దుర్గమ్మవారిని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోను ఎఇవో రమేష్‌బాబు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# గణనాధునికి 'మహానందీశ్వరుని' పట్టువస్త్రాలు సమర్పణ



శ్రీమహానంది దేవస్థానం తరపున కాణిపాకం స్వామివారికి పట్టు వస్త్రసాలను తీసుకువస్తున్న ఈఓ శ్రీనివాస్‌రెడ్డి,కాణిపాకం ఈఓ పెంచల కిషోర్, అధికారులు,అర్చకులు.

**కాణిపాకం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మహానంది శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు మంగళవారం శ్రీమహానంది దేవస్థానం ఈఓ ఎన్.శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అధికారులు కాణిపాకం ఆలయం ఈఓ ఈఓ కె.పెంచల కిషోర్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిది:గృహం నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి,అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.
అలాగే మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను,
ప్రసాదాలను అందజేశారు.
ఈకార్యక్రమంలో శ్రీమహానంది దేవస్థానం ఏఈఓ మధు సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు,
టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ నిర్వహించడం చరిత్రాత్మకం

## - కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** తిరుపతిలో సెప్టెంబరు 14,15వ తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహించడం దేశ చరిత్రలోనే ఏపీ రాష్ట్రానికి చారిత్రాత్మక ఘట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కాన్ఫెరెన్స్ దిగ్విజయంగా నిర్వహించుటకు లైజన్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించుటపై దిశా నిర్దేశం చేశారు. ఈ జాతీయ మహిళా సాధికారిత కాన్ఫెరెన్స్ మన రాష్ట్రం మన జిల్లా నందు మొట్ట మొదటి సారిగా జరుగుందని, దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొనన్నున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చు ప్రముఖులకు ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారులకి స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి శిక్షణా తరగతులు నిర్వహించి వారికి వచ్చు ప్రముఖులతో ఎలా వ్యవహరించాలనే విషయాలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఆంధ్రప్రదేశ్ లెజిస్టేటివ్ సెక్రటరీ జనరల్ కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్, ప్రోటోకాల్ డెప్యూటీ కలెక్టర్ శివరాం నాయక్, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైకాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్నదాత పోరు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం మంగళవారం వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాత పోరు ఆందోళన కార్యక్రమాలు జరిగాయి.,పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని తరలి వచ్చారు.దాదాపు ప్రతి నియోజకవర్గంలో నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం సందర్భంగా పోలీసులు కొన్ని షరతులు విధించడంతో కొన్ని చోట్లు వైకాంగ్రెస్ కార్యకర్తలు అసహనం వ్యక్తం చేసారు.తాము చేపట్టింది శాంతియుత కార్యక్రమమని ఆ పార్టీ శ్రేణులు వ్యాఖ్యానించాయి.పోలీసులు తమపై అత్యుత్సాహం ప్రదర్శించారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు.నందిగామ,విజయవాడలోని కొన్ని డివిజన్లో అన్నదాత పోరు ఆందోళన పోలీసులతో వైకాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు.రైతులతో కలిసి రాష్ట్రంలోని అన్ని ఆర్డీఓ కార్యాలయాలకు వెళ్లి, ఆర్డీఓలకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ రంగంలో సంక్షోభం మొదలైందని.. విత్తనాలు మొదలు, పంటలు అమ్ముకునే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైయస్సార్‌సీపీ స్పష్టం చేసింది. ఇప్పుడు సాగు సీజన్ ఆరంభమైనా ఎక్కడా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రోజంతా క్యూలో నిల్చున్నా, ఒక్క బస్తా కూడా దొరకడం లేదని.. బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో బస్తాపై రూ.300కు పైగా ఎక్కువ వసూలు చేస్తున్నారని వైయస్సార్‌సీపీ వెల్లడించింది. ఇంత కఠోర వాస్తవాలు కళ్ల ముందే కనిపిస్తున్నా, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ బొంకుతోందని ఆక్షేపించింది.

# రైల్వే ఎడిఆర్‌ఎంల నియామకం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న పలువురు అధికారులకు అదనపు డిఆర్‌ఎంలుగా నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఈశాన్య రైల్వే జోన్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారిణి నీతును లక్నో అదనపు డిఆర్‌ఎంగా అలాగే ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో హైదరాబాద్ ఏడిఆర్‌ఎంగా పనిచేస్తున్న కె ముత్యాల నాయుడును సికింద్రాబాద్ ఏడిఆర్ ఎంగా బదిలీ చేసి ఆయన స్థానంలో దక్షిణ మధ్య రైల్వేలో ఎస్‌ఏ గ్రేడ్ హోదాలో పనిచేస్తున్న ఐఆర్‌ఎస్ఇ అధికారి డిఎస్ రామారావును హైదరాబాద్ డివిజన్‌లో అదనపు డిఆర్‌ఎంగా నియమించారు.

# ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విద్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి, భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అయ్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమ సమాచారాలను, అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. యన్ ఆర్ ఐల అభివృద్ధికి ఏ పీ యన్ ఆర్ టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జర్మన్ పెట్టుబడుల అవకాశాలపై మంత్రి శ్రీనివాస్ కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతోపాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సిఇవోలుగా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో



జర్మన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై అక్కడి కాన్సులేట్ జనరల్ బృందంతో సమీక్షిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

పాల్గొని విలువైన సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని భరోసా మంత్రి బరోసానిచ్చారు.
ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు ప్రభంజన్, ఉపాధ్యక్షులు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సి ఇ వో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, పాల్గొన్నారు.

# రైతు ద్రోహి జగన్ రైతు బాంధవుడు సిఎం చంద్రబాబు

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** రైతుల పట్ల జగన్ ముఠా చూపిన వైఖరి అసలు రైతు శ్రేయస్సు కోసం కాదని, కేవలం మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేసిన పాలన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిన వాస్తవం, జగన్ పాలన రైతులపై ఎలాంటి ద్రోహం జరిగిందో స్పష్టంగా చెబుతోందని ఆయన



అన్నారు. పల్లా మాట్లాడుతూ"జగన్ దృష్టి ఎప్పుడూ రైతుపై కాదు, మాఫియాలపై. ఇసుక మాఫియా, మద్యం మాఫియాలకు అండగా నిలిచి రైతు సమస్యలను విస్మరించాడు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల పేరుతో కొత్త నాటకాలాడుతున్నారు. కానీ రైతులు జగన్ దగా ఎప్పటికీ మర్చిపోరు" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన"ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ఏకంగా 7 లక్షల టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇది జగన్ పాలనలో కంటే లక్ష టన్నులు ఎక్కువ. రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చింది కేవలం 7,500 మాత్రమే. కానీ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ ద్వారా 14,000 అందించారు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతు ద్రోహి? సమాధానం రైతులే చెబుతున్నారు" అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలోనూ కూటమి రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు."జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రూ 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ 18 వేల కోట్లు జమ చేసింది. ఇదే రైతు పట్ల నిజమైన నిబద్ధత" అని పల్లా గారు స్పష్టం చేశారు. ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, పావలా వడ్డీ రుణాలు అన్నీ జగన్ పాలనలో రైతులకు ద్రోహంగా మారాయని పల్లా గారు ఆరోపించారు."చంద్రన్న 90 శాతం సబ్సిడీ ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేసి, పావలా వడ్డీ రుణాలను నిలిపివేసి రైతులపై భారం మోపింది జగన్ ప్రభుత్వం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014-19 మధ్య చంద్రన్న రూ.71 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రారంభించలేదు" అని విమర్శించారు."అన్నమయ్య ప్రాజెక్టు విషాదానికి, ఇసుక మాఫియాకు 43 మంది ప్రాణాలు బలైపోయారు. రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలిచిన ప్రభుత్వం జగన్‌దే. రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరించిన నాయకుడు ఒక్కరే..చంద్రబాబు నాయుడు " అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.


**VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 30/2025-26/EE-IX/VMRDA, Dt. 08-09-2025 | 3,80,400/- | 15-09-2025, 3.30 P.M. |

For details Logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA


# తురకపాలెంలో చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం మంగళవారం సందర్శించి, ఇన్ఫెక్షన్ కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్తితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు , మందులు , సూచనలు ఇవ్వడం జరిగిందని , అవసరమైన వారికి అధునాతన స్కాన్ల కోసం జీజీహెచ్ రిఫర్ చేస్తున్నారన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల బృందం, ప్రైవేట్ ఆసుపత్రుల సంక్రమణ వ్యాధి నిపుణులతో కలిసి కేసు షీట్లు పరిశీలిస్తూ మరణాల కారణాలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్లు గ్రామంలో నిధి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, చుట్టుపక్కల శుభ్రత, భద్రమైన ఆహార అలవాట్లపై గ్రామస్తులకు నిరంతరం విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. అదే విధంగా అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తు న్నారని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తున్నారన్నారు.

# వైఎస్సార్సీ ఒక విషవృక్షం : మంత్రి సుభాష్

**సచివాలయం,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త :** విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు.రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేది ఆయన మాటల తీరుతో అర్థమవుతుందన్నారు.వైసీపీ జిల్లా అద్యక్షుడిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టంచేశారు.ఫోటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని,తమకు వారిలా ఫోటోల పిచ్చిలేదని మంత్రి తెలియజేశారు.ఫోటోల పిచ్చితోనే 11స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు.బిసిల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు.ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు,శాసనసభ్యులతో సమావేశం కూడా నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తుందన్నారు.బిసిలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని,బార్లు,వైన్ షాపుల్లో శెట్టి బలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మంత్రి తెలిపారు.సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు.యూరియా పై కూడా రైతుల్లో అనవసర భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు.జగన్‌రెడ్డి తన ఐదేళ్ళ పాలనలో ఏటా సగటున 5లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని,కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోనికి తెచ్చామని ఆయన వివరించారు.ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712టన్నులు,ఈనెలలో 94,482టన్నులు సరఫరా చేశారన్నారు.

# సమాచార శాఖలో ఆరుగురు ఎడిలకు డిడిలుగా పదోన్నతులు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ(ఐఅండ్‌పీఆర్)లో సహాయ సంచాలకులుగా(ఎడీ)లుగా పని చేస్తున్న ఆరుగురికి పదోన్నతి లభించింది.ఐఅండ్‌పీఆర్ లో పి,వెంకటరాజు గౌడ్, ఎం,భాస్కరనారాయణ, ఎన్,వేలాయుధం, పి,వేణుగోపాలరెడ్డి, డి.రమేష్, ఎల్,రమేష్‌లు ఇప్పటివరకు ఎడీలుగా ఉన్నారు.

# సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటుపడాలి

## ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ

**విజయవాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహోత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు.


సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Central Bank of India
శాఖా కార్యాలయం : చురు
సెక్యూరిటైజేషన్ చట్టం 2022 యొక్క 13(2) డిమాండ్ నోటీస్

[illegible]

స్థిరాస్తి యొక్క షెడ్యూల్ మరియు ఇతర వివరాలు

| ఋణగ్రహీత/హామీదారుని యొక్క పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ యొక్క తేదీ/ బకాయి మొత్తం | తనఖా ఆస్తుల యొక్క వివరణ (స్థిరాస్తులు) |
|---|---|---|
| ఋణగ్రహీత:- 1. శ్రీ మనోజ్ కుమార్ S/o. లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్ 2. శ్రీ మహేష్ కుమార్ S/o. లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్, ఇద్దరి చిరునామా: ఎ-34, అగర్‌సేన్‌నగర్, చురు జిల్లా చురు, పిన్‌కోడ్-331001. హామీదారుడు:- లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్ మీనా S/o. భగవానా రామ్ మీనా దాని చట్ట వారసుల ద్వారా:- 1. శ్రీ మనోజ్ కుమార్ S/o. లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్, 2. శ్రీ మహేష్ కుమార్ S/o. లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్, 3. శ్రీ అశోక్ కుమార్ మీనా S/o. లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్. అందరూ R/o-A-34, అగర్‌సేన్ నగర్, చురు జిల్లా, చురు, పిన్‌కోడ్-331001. 4. శ్రీమతి మీనాక్షీ మీనా W/o. శ్రీ సురేష్ కుమార్ మీనా చిరునామా:- 210-A, CISF న్యూ కాంప్లెక్స్, ఉక్కునగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-పిన్ 530032. | 02/08/2025 రూ.32,54,529.76, 02.08.2025 నాటికి నోటీస్ యొక్క తేదీ అనగా 02.08.2025 నుండి వడ్డీ యొక్క వర్తించే రేట్లలో వడ్డీ తదుపరి వడ్డీతో NPA తేది : 01.09.2020 | స్థిరాస్తి :- రాజస్థాన్ చురు మరియు వినాయక్ సిటీ సెంటర్, మొదటి అంతస్తు, షాప్ నం. F-11 వద్ద వున్న లేట్ శ్రీ మహావీర్ ప్రసాద్ మీనా S/o భగవానా రామ్ మీనాచే యాజమాన్యం కలిగిన 126-50చ.అ. యొక్క ఏరియా కొలత కమర్షియల్ షాప్ యొక్క మొత్తం అన్ని భాగాలు మరియు మొత్తం అదంతా.: సరిహద్దులవే : ఉత్తరం : 7 అడుగుల దారి, దక్షిణం : ప్రేమ్‌చంద్ యొక్క షాప్, తూర్పు: సెల్లర్ యొక్క షాప్, పడమర: బాల్కానీ మరియు మెయిన్ రోడ్ |

సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి మీకు అందుబాటులోని సమయానికి సంబంధించి సర్ఫాసీ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(8) యొక్క ఏర్పాట్లును మీ దృష్టికి తీసుకురావడమైనది.

ప్రదేశం : చురు, తేది: 02.08.2025
(ఆశిష్ కుమార్ మీనా) అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరకు



pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A
ఇ-వేలం-స్థిరాస్తి (లు) యొక్క అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా చదువబడు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ- 110001, ఫోన్స్: 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com
విశాఖపట్నం బ్రాంచ్ : PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సవిత ఎడిఫిస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, ఎలెన్ సోలీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003.

[illegible] www.pnbhousing.com [illegible]

| ఋణం నెం./ఋణగ్రహీత పేరు/ సహ-ఋణగ్రహీత/ హామీదారు(లు)/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం మరియు తేదీ (B) | స్వాధీనత తరహా(C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వ్ ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | ఇన్స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | [illegible] (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0217/351442, B.O.: విశాఖపట్నం, గోదావరి వ్యూయల్ పాయింట్, [illegible] | రూ. 2904516.58 23.07.2021 తేదీ నాటికి | భౌతికంగా స్వాధీనత | ఫ్లాట్ నెం. 245, సర్వే నెం. 64 6, తిరుమల నగర్, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530046, ఇండియా. | రూ. 8284000 | రూ. 828400 | 29.09.2025 | రూ. 20,000 | 18.09.2025 ఉ.11 గం.నుండి సా.5గం. | 30.09.2025 ఉ.02 గం.నుండి మ.3గం. | తెలియదు |

[illegible] 9948562888/9703801419/7428193765 లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము : విశాఖపట్నం, తేది : 10.09.2025
సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

10-9Pg6exHMNWJQE.qxd:10-9Pg6exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1



# అందరి కళ్లు చంద్రబాబు పప్పు.. బెల్లాలపైనే!

## అనంతకు ఏమైనా హామీలు ఇచ్చేనా?

## పి-4 తరహాలో పని చేస్తున్న ఆర్డిటి సమస్యపై స్పందించేనా?

## హంద్రీనీవా కింద పిల్ల కాలువలు, సాగునీటి పరిస్థితి ఏమిటి?

## నేడే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాక



అనంతపురం సభ ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలోని నలుమూలల నుంచి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇతర టీడీపీ నేతలందరూ బుధవారం అనంతపురంలో జరిగే సూపర్‌సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ సభకు రానున్నారు. ఈ సభలో లక్షలాది మంది తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఇతర వర్గాలు హాజరయ్యే విధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి జన సమీకరణకు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేశామని అనంతపురం సభ ద్వారా కూటమి ప్రభుత్వం చెప్పేందుకు సిద్ధమైంది. వామపక్ష పార్టీలు సూపర్ సిక్స్ పథకాల్లో అరకొర చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా చేయలేదని, మీరిచ్చిన హామీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శనాత్మకంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు, ఇతర వర్గాల వారికి చంద్రబాబు సర్కార్ మోసం చేసిందని, సూపర్‌సిక్స్ పథకాలు సరిగా అమలు చేయడం లేదని వైసిపి నేతలు కూడా విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో కడప మహానాడుకు రెట్టింపు స్థాయిలో 10వ తేదిన సూపర్ సిక్స్ విజయోత్సవ సభను 3.5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు గత వారం పదిరోజులుగా సన్నాహాలు చేస్తూ వచ్చారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ అయ్యప్ప గుడి వద్ద అట్టహాసంగా మైదానంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తదితర ముఖ్యులు హాజరు కానున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అధికార పర్యటనలు ఖరారయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో నేరుగా విజయవాడ నుంచి అనంతపురం వస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రమానికి చేరుకుని అక్కడి నుంచి హెలీ కాప్టర్ లో అనంత పు రంకు చేరుకోను న్నారు. ఈ నేప థ్యం లో అనంత పురం లో జరిగే సూపర్ సిక్స్- సూపర్‌హిట్ విజ యోత్సవ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏమి హామీలు ఇస్తారు.. అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఈ సభ నిర్వహించడం ద్వారా జిల్లాకు మేలు జరుగుతుందని జిల్లా ఎమ్మెల్యేలు, నేతుల వివిధ రాజకీయ పార్టీల నాయకులు భావిస్తున్నారు. ముఖ్యంగా హంద్రీనీవా సుజల స్రవంతి పథకం విషయంలో కాలవ వెడల్పు, లైనింగ్ పనులను మూడు రోజుల్లోనే కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. లైనింగ్ పనుల వల్ల నీరు వృథా కాదన్న అభిప్రాయం ఉన్నప్పటికీ కాలువకు అటు ఇటు భూ గర్భ జలాలు ఇంకవని అభిప్రాయం రైతుల్లో ఉంది. నీరు వృథా కాకుండా ప్రధాన కాలువ లైనింగ్ పనులు చేశామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతుంటే కుప్పంకు నీళ్ల తీసుకెళ్లేందుకే లైనింగ్ పనులు చేశారని, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా హంద్రీనీవా ప్రధానకాలవను ఇంకా ఎక్కువ సామర్థ్యంతో నీరు వచ్చే విధంగా వెడల్పు వచ్చే విధంగా లైనింగ్ పనులు చేస్తే బాగుండేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం హంద్రీనీవా కాలవలకు పిల్ల కాలవలు తవ్వి చెరువులకు నీరు సంవృద్ధిగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు హంద్రీనీవా కింద పంట పొలాలకు, ఆయకట్టుకు సాగు నీరు ఇచ్చేందుకు దశల వారీగా చర్యలు తీసుకోవాలని, అనంతపురం సభ ద్వారా సీఎం హామీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా హంద్రీనీవా పథకానికి అనుబంధంగా బిటిపి ప్రాజెక్టును, పేరూరు ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు తగిన నిధులు ఇచ్చేందుకు ఈ సభ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎం తగిన హామీ ఇవ్వాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. యాడికి కాలవ కింద కాలవలు తవ్వారని చివరి ఆయకట్టుకు నీరు పోకపోవడంతో కాలువలే పూడిపోయే పరిస్థితి నెలకొందని యాడికి కాలవ విషయంలో కూడా సీఎం శ్రద్ధ చూపాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు నీటి సౌకర్యాలపైన సీఎం స్పందించాలని అన్నదాతలు కోరుతున్నారు. అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం వద్ద సమస్య పెండింగ్‌లో ఉంది. ఈ సమస్యపై జిల్లా ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని కలిసి విన్నవించినా, ఇంత వరకు అతీగతి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ర్రభుత్వం ద్వారా పి-4 పథకం కింద పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, ఇతర సంస్థల ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాలను ఇతర సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

# ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని, దాని చిహ్నాన్ని ఏ ఇతర సంస్థలు ఎవరూ వినియోగించరాదు

## - కౌన్సిల్ కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేది ఖిప్రెస్ కౌన్సిల్ చట్టం, 1978ఖి కింద ఏర్పాటు చేయబడిన సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క చట్టబద్ధమైన సంస్థని,ఇది భారతదేశంలో పత్రికా స్వేచ్ఛను కాపాడటం మరియు వార్తాపత్రికలు మరియు వార్తా సంస్థల ప్రమాణాలను నిర్వహించడం మరియు మెరుగుపరచడం అనే రెండు లక్ష్యాలతో ఏర్పాటు చేయబడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.ధీరజ్ కకాడియ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు వ్రాసిన డిఓ లేఖలో తెలియజేశారు.అంతేగాక ప్రెస్ కౌన్సిల్ సెక్రటేరియట్ సూచ్నా భవన్, దిబివీ కాంప్లెక్స్,లోధీ రోడ్,న్యూఢిల్లీలో ఉందని దీనికి దాని తరపున పని చేయడానికి ఏ రాష్ట్ర శాఖ లేదా అధికృత/ఏ ఇతర సంస్థ లేదని ఆయన స్పష్టం చేశారు.ఇదే పేరును ఇతర ప్రెస్ సంస్థలు ప్రెస్ కౌన్సిల్ అనే పదాన్ని ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఆవిధంగా వినియోగించడం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క సంస్థాగత విలువను క్షీణింపజేయడమే కాకుండా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క ప్రత్యేక డొమైన్ మరియు శీర్షికను కూడా ఉల్లంఘించినట్టు అవుతుందని డా.కకాడియా స్పష్టం చేశారు. కావున కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా మరే ఇతర సంస్థ అయినా ఖిప్రెస్ కౌన్సిల్ ఖి అనే పదాన్ని ఉపయోగించడం,చిహ్నాం మరియు పేర్లు(అనుచిత వినియోగం నివారణ)చట్టం, 1950 లోని ఎంట్రీ 7() తో చదవబడిన సెక్షన్ 3 ను ఉల్లంఘించడమేనని న్యాయ వ్యవహారాల శాఖ అభిప్రాయపడిందని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియా పేర్కొన్నారు. అందువల్ల దేశవ్యాప్తంగా "ప్రెస్ కౌన్సిల్" / లేదా దాని హిందీ సమానమైన పేరును ఉపయోగించి ఏదైనా స్థానిక లేదా ప్రభుత్వ సంఘం / సంస్థ యొక్క రిజిస్ట్రేషన్‌ను నిషేధించడానికి లేదా సరిదిద్దడానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి డా.కకాడియలేఖలో విజ్ఞప్తి చేశారు.

### నేటి నుంచి రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లకు హాల్టింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 9,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు సంబంధించిన హాల్టింగులు/స్టాపింగులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 10 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే 137రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్లలో హాల్టింగులు/ స్టాపింగులను ఈ నెల 10న బుధవారం నుంచి పునరుద్ధరించింది. వీటిలో రాయలసీమ జిల్లాల మీదుగా తిరిగే 46రైళ్లకు, ఆయా ప్రతిపాదిత 46రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచకొని పునరుద్ధరించామన్నారు.

# వైద్యరంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో ప్రభుత్వం

## గవర్నర్ అబ్దుల్ నజీర్



ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్నాత కోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య రంగంలో విశిష్ట ఆవిష్కరణ దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ అన్నారు,.ఆరోగ్య విద్యలో అనేక సంస్కరణలు,నూతన వైద్యకళాశాలల ఏర్పాటు దిశలో విజయవంతంగా ముందుకు అడుగులు వేస్తోందని తెలిపారు.స్దానిక తుమ్మలపల్లి క్షేత్రయ్యగారి కళాక్షేత్రంలో మంగళవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవాల్లో గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ వర్సిటీ కులపతి హోదాలో కీలక ఉపన్యాసం చేసారు.క్యాన్సర్ రహిత సమాజం కోసం తమ ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్యవిశ్వవిద్యాలయ పరిధిలోని మెడికల్ కాలేజీల బోధనాస్పత్రుల్లో నిరంతరం పరిశోధనలు సాగుతున్నాయన్నారు.ఎటువంటి సంక్లిష్ట శస్త్రచికిత్సనైనా అందించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు.తరుణ వ్యాధుల నియంత్రణ,క్షేత్రస్దాయి నుంచి ఆస్పత్రుల ఆధునీకరణ ఇతరంశాల్లో తమ ప్రభుత్వం ఒక స్దిర చిత్తంతో ఉందన్నారు. గ్రామీణ స్దాయిలో విలేజీ క్లినిక్‌ల ఏర్పాటు విస్తృతంగా సాగుతుందన్నారు.ఇక వైద్య విద్యలో ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందిస్తుందని తెలిపారు.ప్రతి వైద్యకళాశాల బోధనాస్పత్రిలో ఆధునీక వైద్యచికిత్స విధానాల్లో శిక్షణ,అత్యాధునీక వైద్యపరికరాలు వినియోగం జరుగుతుందన్నారు.ఎటువంటి సంక్లిష్ట రోగ స్దితులకైన చికిత్స అందుతుందన్నారు.హృద్రోగం,కిడ్ని,ఆర్ధోపెడిక్,పిడియాట్రిక్స్ సేవలు లభిస్తాయన్నారు.

అంతర్జాతీయ గుర్తింపు ఉన్న వైద్యులు.బోధకులు,. శస్త్రచికిత్స నిపుణులు అందుబాటులో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీకి చెందిన కార్డియో దోరాసిక్ సర్జన్ డాక్టర్ ఒపి యాదవకు డాక్టర్ ఆఫ్ సైన్స్ అవార్డుతో సత్కరించారు.27వ స్నాతకోత్సవానికి సంబందించి 53మందికి,28వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది వైద్యవిద్యార్ధులకు పతకాలు, నగదు బహుమతులు అందజేసారు.కొందరు ఈ కార్యక్రమంలో గవర్నర్ నుంచి నాలుగు నుంచి ఆరు పతకాలు అందుకున్నారు.

# రైతులు ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా?

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 09 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో వ్యవసాయ రంగా నికి చంద్రబాబు తెగులు పట్టుకుందని, రైతులకు యూ రియా సరిగా సరఫరా చేయలేకపోతున్నారని, హంద్రీ నీవా నీటిని అనంతపురం జిల్లాలో చెరువులకు ఇవ్వకుండా చిత్తూరు జిల్లా కుప్పానికి తీసుకెళ్లారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. దశాబ్దాల క్రితమే వ్యవసాయ దండగ అని ప్రకటించిన చంద్రబాబు పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు చెప్పారు. యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో అన్నదాత పోర్తు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా నేతలు అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ శైలజా నాథ, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి , వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు.

## - ఇఒగా సింఘాల్ మళ్లీ రావడంతో..

# టిటిడిలో మలివిడత ప్రక్షాళనకు శ్రీకారం




**ప్రభాత వార్త ప్రతినిధి- తిరుమల:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వ హణాధి కారిగా ఆత్మస్థైర్యంతో, మొండి పట్టుతో ప్రభుత్వం ఆదేశించిన విషయాలను సమర్ధవంతంగా అమలుచేయడంలో ఒక ప్రత్యేకత చాటుకున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ మళ్ళీ ఇఒగా రావడమే ఓ బ్రాండ్‌గా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. గతంలో ఆయన ఇఒగా 2017లో నియమితులైన తొలిసారిగా కేంద్రంలోని ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు సిఫార్సుతో టిటిడిలోకి రావడం,ఆయన పనిచేసిన నాలుగుసంవత్సరాల కాలంలో ఉద్యోగుల పక్షపాతిగా...సమస్యల పరిష్కారంలో సున్నితత్త్వంతో వ్యవహరించారనే చెబుతున్నారు. అప్పటి టిటిడి తిరుమల జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇఒ పోలా భాస్కర్‌ల సహకారంతో సమష్టి కృషితో కొన్ని నిర్ణయాలను అమలు చేయగలిగారు. టిటిడి పాలనలో సుప్రీమ్ అయిన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్,సభ్యులతో సఖ్యతగా వ్యవహరించి పలు కీలక విషయాలను ముందుకు నడిపించిన సమర్ధ అధికారిగా సింఘాల్ పేరుతెచ్చుకున్నాడు. 2019వ సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకుల వడీ ంట్లు తగ్గడంతో ఆయా బ్యాంకుల్లో కాలపరిమితి ముగిసిన డిపాజిట్ల ద్వారా వెంకన్నకు రాబడి తీసుకువచ్చే దిశగా ఆయన ఆలోచనతో కొన్ని ప్రైవేట్ బ్యాంకుల్లో నగదు,బంగారు డిపాజిట్ చేయడానికి పథకం రచించారు.అధికవడ్డీరేటు ఇస్తారంటూ ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్‌లు చేయించేలా చూశారు. అయితే చివరకు విమర్శలు, ఆరోపణలు వచ్చినా ఒకటిరెండు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయించారు. దీనిపై అటు టిటిడి ఉద్యోగులు ఇటు ప్రజలకు ఎక్కడా సమాచార లోపం రానీయకుండా సానుకూల ధోరణితో సింఘాల్ ముందుకు నడిచాడు. 2019 మే నెలలో అప్పట్లో రాష్ట్రంలో ప్రభుత్వం మారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదికిపైగా ఆయన ఇఒగా కొనసాగారంటే సింఘాల్ పని తీరు ఏ పాటిదో అర్థమవుతుంది. 2019లోనే టిటిడి తిరుమల ఆలయంతోబాటు అనుబంధ ఆలయాల్లో సుదీర్ఘకాలంగా వయసుభారంతో అర్చకత్వం కొనసాగించిన ప్రధాన అర్చకులతోబాటు అర్చకులను పదిమంది వరకు పదవీ విరమణ చేయించి వారికి బెనిఫిట్స్ ఖాతాల్లో జమచేయించాడు. ఈ విషయంలో మాజీ ప్రధాన అర్చకులు ఏకంగా న్యాయ స్థానాన్ని ఆశ్రయించినా, పలు రకాల ఆరోపణలు చేసినా సింఘాల్ బేఖాతర్ చేశారు. ఆ తరువాత అర్హత, అనుభవం ఉన్న అదే వంశస్థులైన అర్చకులను ప్రధానఅర్చకులుగా నియమించడంలో ఇఒగా ఈయన సఫలీకృతులు కాగలిగారు.

## దసరా మహోత్సవాలకు సిఎం నారా చంద్రబాబు నాయుడికి ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం ఉన్నతాధికారులు, అర్చకులు ఆహ్వానించారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్‌తో పాటు అర్చకులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 22వ తేదీ నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి. ఈ సారి దసరా నవ రాత్రులు 11రోజులు వచ్చాయి. ఈ నేప థ్యంలో ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారు.. 11 అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదీకాక ఈ ఏడాది దసర నవరాత్రుల వేళ.. విజయవాడ వేదికగా విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాత 10లక్షలు రూపాయలు విరాళ మిచ్చాడు. మంగళవారం ఉదయం రాజమండ్రికి చిరంజీవి తలారి హాశితశ్రీఐశ్వర్య విరాళాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు డిడిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డుసభ్యుడు జ్యోతులనెహ్రూ పాల్గొన్నారు.

## మీ సేవలు అపురూపం

### - కూరగాయల దాతలను అభినందించిన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమలలో అన్నప్రసాదాలు మరింత నాణ్యతగా రుచికరంగా అందిస్తూ ,భక్తుల సంతృప్తిని టిటిడి పొందగలిగిందని, ఇందుకు కూరగాయల దాతల సహకారం కూడా ప్రధానమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. 24మంది దాతలు 25 రకాల కూరగాయలు అందిస్తుండటం అపురూపమన్నారు. మీ సేవలు టిటిడి ఎన్నటికీ మరచిపోదన్నారు. అన్నప్రసాద సేవలందించి భక్తుల మన్ననలు అందుకోవడానికి తోడ్పడుతున్న కూరగాయల దాతల సేవలు అమూల్యమైనవని అన్నారు. బ్రహ్మోత్సవాల ముందు ఆనవాయితీగా కూరగాయల దాతలను ఆహ్వానించి సన్మానించడం పరిపాటి. మంగళవారం తిరుమలలో అన్నమయ్యభవనంలో కూరగాయల దాతలతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరగాయల దాతలు సేవలను ప్రత్యేకంగా ఆయన కొనియాడారు. అన్నప్రసాదం విభాగం అధికారులు డైనమిక్ మ్యాపింగ్ ద్వారా వివిధ రకాల కూరగాయలను దాతల నుండి సేకరించాలన్నారు. దాతలతో వాట్సాప్‌గ్రూప్ ప్రారంభించి మరింత ఉపయోగకరంగా సేవలందుకోవాలని సూచించారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో రోజుకు 10టన్నులు కూరగాయలు అవసరం ఉంటుందని, దాతలు సరఫరాచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,అన్నప్రసాదం ఎఇఒ శివశంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శ్రీవారి ప్రసాదాలు, శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ అభివృద్ధికే సమష్టి కృషి

### - సిఎం రేవంత్ విజన్‌తో పనితీరు - తెలంగాణ మంత్రి పొన్నం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాత వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆశయమని, అందుకు అనుగుణంగా అందరూ కలసి సమష్టిగా కృషి చేస్తున్నామని తెలంగాణమంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు. ఒక విజన్‌తో రేవంత్ ముందుకు వెళుతున్నారని అన్నారు. తెలంగాణప్రజలు సంతోషంగా ఉన్నారని, సకాలంలో వర్షాలతో పుష్కలంగా జలాశయాల్లోకి నీరు రావడంతో రైతాంగం ఆనందంగా ఉన్నారన్నారు. తెలంగాణ ప్రజలకు అన్ని విధాలా మంచిచేసేందుకే కాంగ్రెస్ కృషి అన్నారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన పొన్నం ప్రభాకర్ విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అదికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పదేళ్లలో కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారు

### - తిరుమలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** గత పదేళ్ళలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణను అభివృద్ధిచేశారని ఎమ్మెల్యే మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని మల్టీనేషనల్ కంపెనీలన్నింటినీ కెటిఆర్ హైదరాబాద్‌కు తీసుకువచ్చాడని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా పరిస్థితి బాగోలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్‌రంగంలో దేశంలోనే మొదటిస్థానంలో హైదరాబాద్ ఉండేదని, ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ఆంధ్రలో ఆస్తులు అమ్ముకుని హైదరాబాద్‌కు వచ్చేవాళ్ళని, ఇప్పుడు తెలంగాణ వాళ్ళు ఏపిలో ఆస్తులు కొంటున్నారని అన్నారు. వ్యాపారాలు మొదలుపెడుతున్నారన్నారు. మొత్తం సీన్ రివర్స్ అయ్యిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబునాయుడు బాగా అభివృద్ధి చేస్తున్నాడన్నారు. తెలంగాణాలో మళ్ళీ కెసిఆర్ వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటానన్నారు. గత ఏడాది వచ్చినపుడు యూనివర్సిటీలు కావాలని స్వామివారిని వేడుకున్నానని గుర్తుచేశారు.నా కోరిక మన్నించి దేవుడు నాకు దేశంలోనే మూడు పెద్ద డీమ్డ్ యూనివర్సిటీలను ఇచ్చి నడిపిస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ఆయన మంగళవారం తిరుమల పర్యటనలో టిటిడి నిబంధనలకు విరుద్ధంగా ఆలయం ముందు రాజకీయవ్యాఖ్యలు చేయడం దుమారం రేపుతోంది. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో ఇద్దరు వేర్వేరు పార్టీల తెలంగాణ ప్రజాప్రతినిధులు కలసి రావడం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒకే సమయంలో ఆలయంలో క్యూలైన్లలో కలుసుకున్నారు.

## శ్రీవారి సేవలో మహిళా క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహిళ క్రికెటర్ నల్లపురెడ్డి శ్రీచరణి మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆమె ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనంచేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. వైఎస్ఆర్ కడపజిల్లాకుచెందిన ఈమె ఎడమచేతి స్పిన్నర్, బ్యాటర్‌గా ఇటీవల శ్రీలంకలో జరిగిన మహిళల వన్డేసిరీస్‌లో పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులందుకున్నానని, తనకు విజయాలు కలగాలని వేడుకున్నానన్నారు.

## కుటుంబసభ్యుల చెంతకు ఒంటరిమహిళ



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అనాదిగా,ఒంటరిగా తిరుగుతున్న ఓ మహిళను తిరుమల 1టౌన్ పోలీసులు కనుగొని ఆమెను సురక్షితంగా కుటుంబసభ్యులకు అప్పగించారు. మంగళవారం ఉదయం తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్ మోహన్‌నాయుడు, సిబ్బంది స్వాతి(38)ని అప్పగించారు. విశాఖపట్నం జిల్లా గాజువాక అక్కిరెడ్డిపాళెంకు చెందిన స్వాతి కొంతకాలంగా తిరుమలలోనే ఉంటుంది. కుటుంబసమస్యలతో ఆమె భర్తనుండి దూరమై పదిరోజులుగా తిరుమలలో సంచరిస్తోంది. పోలీసులు నాకాబందీలో ఆమెను గమనించి చేరదీశారు. ఆప్యాయంగా పలకరించి వివరాలు రాబట్టి మంగళవారం ఆమెను కుటుంబసభ్యులకు అప్పగించారు.

10 -9 pg 9.qxd:10 -9 pg 9.qxd 1/1/02 6:07 AM Page 1



# పేద బాలికల రక్షణ కోసం..

**జలుబు దగ్గర్నుంచి ఏ చిన్న అనారోగ్యమొచ్చినా బయటకు చెబుతాం. కానీ నెలసరి సమస్యల్ని మాత్రం రహస్యంగా దాచడానికే చేస్తాం. ఈ పరిస్థితిలో మార్పు తేవాలనుకుంది విశ్వనాథుల మౌనిక. 'సాక్ష్య' పేరుతో సంస్థను ప్రారంభించి, ఆ దిశగా కృషి చేస్తోంది కూడా !**




ఓసారి కళాశాలలో రుతుస్రావమైంది. దుస్తులకు మరకలు అంటడం చూసి, 'బ్యాగో గొడుగో అడ్డు పెట్టుకుని వెళ్లు' అని స్నేహితులు సలహా ఇచ్చారు. అప్పుడే జ్వరం, జలుబు ఇలా ఏదొచ్చినా బయటకు చెబుతాం. మరి నెలసరి, దానికి సంబంధించిన సమస్యలను ఎందుకు దాయాలి? చిన్న దెబ్బ తగిలి రక్తమొస్తే అయ్యో అంటారు కదా! దీన్ని మాత్రం ఎందుకు పట్టించుకోరు? ఇలా ఎన్నో సందేహాలు. ప్రతి అమ్మాయీ ఒప్పందం ధైర్యంగా మాట్లాడినప్పుడే పరిస్థితిలో మార్పు వస్తుంది. అందుకోసం ఏదైనా చేయాలనుకున్నా. మాది నల్గొండ జిల్లా నకిరేకల్. అమ్మానాన్నలు రమాదేవి, వజ్రాచారి. పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివా. ఆపై బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తిచేశా. ప్రస్తుతం 'యాగ్లోటెక్' అనే అంకుర సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగంలో చేరాక నా లక్ష్యంపై దృష్టిపెట్టా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బాలికల సురక్షిత జీవనమే లక్ష్యంగా మూడేళ్ల క్రితం



'సాక్ష్య' ప్రారంభించా. మా సంస్థ, సోషల్ యాక్టివిస్ట్ శ్రీపాది నందన్, ఓ ఎన్‌జిఓ, కొందరు స్నేహితులతో కలిసి దీన్ని నిర్వహిస్తున్నా. సాక్ష్య ద్వారా నల్గొండ జిల్లా నకిరేకల్, తాటికల్, మంగళపల్లి, చందుపట్ల పాఠశాలల్లోని ప్రభుత్వ విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్లు ఉచితంగా అందజేస్తున్నాం. ఏటా రెండుసార్లు సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశాం. ఇవి పాఠశాల హెచ్‌ఎం, ఓ ఉపాధ్యాయురాలి ఆధ్వర్యంలో ఉంచుతాం. బాలికలు అవసరమైనప్పుడు వాటిని తీసుకోవచ్చు. ఏటా ఒక పాఠశాలను పెంచుకుంటూ వెళ్లాలనేది లక్ష్యం. ఇందుకు అవసరమయ్యే నిధులు మా వేతనాల నుంచే సమకూర్చుతున్నాం. ఇవేకాదు, నెలసరి సందేహాలనూ తీరుస్తున్నాం. తొలిరోజుల్లో విద్యార్థినులు మాట్లాడటానికే సంకోచించేవారు. ఎన్నో ప్రయత్నాల తరవాత వారిలో మార్పు కనిపిస్తోంది. లైంగిక వేధింపులు, గుడ్, బ్యాడ్ టచ్ వంటివాటిపై అవగాహన కల్పిసునతన్నా. వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేసేలానూ వారికి సిద్ధం చేయాలనుకుంటున్నా. నెలసరి ఆరోగ్యం, బాలికలపై హింస, లైంగిక వేధింపుల నిరోధంపై 'మెలడీస్ అండ్ హారోమనీస్', సౌండ్ ఆఫ్ సైలెన్స్'అనే పుస్తకాలు కూడా రాశాను. ఈ క్రమంలో అవార్డులూ అందుకున్నా. సాక్ష్య పేరు వింటే ఆప్యాయత, భద్రత, ఆరోగ్యం గుర్తుకు వచ్చేలా సంస్థను తీర్చిదిద్దాలన్నది నా ఆశయం. ◻

# వాస్తవికతకు దగ్గరగా పెయింటింగ్స్

**కొన్ని సీనరీస్‌ని చూస్తే.. అది ఫొటోనా? లేదంటే కుంచె పట్టి చేత్తో గీసిన చిత్రమా? అనేది పోల్చుకోలేం. వాస్తవికతకు అంత దగ్గరగా ఉంటాయి బహార్ ఆనంద్ వేసిన బొమ్మలు కూడా!. అందుకే విదేశీయులు సైతం ఆమె వేసిన చిత్రాలపై ముచ్చట పడుతుంటారు. తమ మనసులోని ఆలోచనల్ని పంచుకుంటూ కస్టమైజ్డ్ పెయింటింగ్స్ వేయించుకుంటారు. ఈ గుర్తింపే తన కెరీర్ దిశను మార్చేసిందంటోంది యంగ్ పెయింటర్. మొదటి ప్రదర్శన రంగంలోకి అడుగుపెట్టాలని ఆమె. ఇంతకీ తన కెరీర్‌ని మలుపు తిప్పిన గోల్డెన్ ఛాన్స్ ఏమిటో తెలుసుకుందాం..**



ప్రైజులన్నీ ఆమెకే! బహార్‌ది ఢిల్లీ. ప్రతి ఒక్కరికీ చిన్నతనం నుంచి ఏదో ఒక అభిరుచి ఉన్నట్లు.. తానూ పెయింటింగ్ అంటే ఎంతో ఇష్టపడింది. ఈ మక్కువతోనే స్కూల్లో జరిగే ఆర్ట్ పోటీల్లో పాల్గొని.. ప్రైజులన్నీ తానే సొంతం చేసుకునేది. స్కూల్లో ఓసారి భవిష్యత్ లక్ష్యాలు, ఆశయాల గురించి పిల్లలందరినీ అడిగారు టీచర్లు. నేను ఆర్టిస్టన్నవుతా అని చెప్పా. దాంతో కొందరు టీచర్లు కీప్ ఇట్ అప్ అని ప్రోత్సహిస్తే. మరికొంతమంది 'ఇది విలువైన కెరీర్ కాదు.. దీని ద్వారా డబ్బు ఎక్కువగా సంపాదించడం'



అంటూ నిరుత్సాహపరచాలని చూశారు. అయినా అవేవీ పట్టించుకోకుండా ముందు పై చదువులపై దృష్టి పెట్టా. కామర్స్ డిగ్రీ పూర్తిచేశా. ఇలా ఓవైపు చదువు కొనసాగిస్తూనే.. మరోవైపు నా మనసులో వచ్చిన ఆలోచనల్ని కాన్వాస్‌పై పెట్టి అందమైన చిత్రాలుగా మలిచేదాన్ని..

అంటోంది బహార్.

**ఆ పెయింటింగ్‌తో మలుపు!** పిల్లలకు నచ్చిన రంగంలో ప్రోత్సహిస్తే అందులో వారు అద్భుతాలు సృష్టించ గలరు. బహార్ విషయంలోనూ ఇది నిరూపిత మైంది. తనకు పెయింటింగ్‌పై ఉన్న ఇష్టాన్ని తన తల్లిదండ్రులు గుర్తించారని.. వాళ్ల ప్రోత్సాహం వల్లే తాను ఈ రంగంలో రాణించగలుగుతున్నానని చెబుతోందీ యంగ్ ఆర్టిస్ట్. "పెయింటింగ్‌పై నాలో ఉన్న మక్కువను గుర్తించిన మా నాన్న ఓసారి నాకో పరీక్ష పెట్టాడు. విక్టోరియన్ స్టైల్ డ్రాయింగ్ రూమ్‌లో డ్యాన్స్ చేస్తోన్న ఓ మహిళ ఫొటో గీయమని అడిగారు. నిజానికి పెద్ద కాన్వాస్పై నేను గీసిన తొలి చిత్రమిదే! అద్భుతంగా వచ్చింది. ఈ ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేయగా ఎంతోమంది లైక్ చేశారు. అప్పుడు నా ట్యాలెంట్ ఏంటో నాకు అర్థమైంది. దాంతో అప్పటిదాకా జిఎంఎటి రాసి ఎంబిఎ చేద్దామనుకున్న నేను ఆ ఆలోచనను పక్కన పెట్టి ఆర్టిస్ట్‌గా ఎదగాలను కున్నా. దీన్ను నా కెరీర్‌గా మార్చుకోవాలన ుకున్నాను. ఈ క్రమంలోనే ఇన్‌స్టాలో ప్రత్యేకంగా ఓ పేజి తెరిచి.. అందులో నేను వేసిన పెయింటింగ్స్ ఫొటోల్ని పోస్ట్ చేయడం ప్రారంభించా అని చెబుతోంది బహార్.

**వాస్తవికతకు దగ్గరగా..!** వాస్తవికతకు దగ్గరగా పెయింటింగ్స్ వేయడంలో ఆరితేరింది బహార్. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసే పెయింటింగ్ ఫొటోలు, వీడియో ఇందుకు నిదర్శనం. అయితే అభిరుచులకు అనుగుణంగా బొమ్మలు గీయడమే కాదు.. వాటిని జాగ్రత్తగా వాళ్ల దగ్గరికి చేర్చడంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందామె. బొమ్మలు వేయడం ఒకెత్తయితే.. వాటిని ప్యాకింగ్ చేయడం మరో ఎత్తు. ఈ పర్యావరణహిత ప్యాకింగ్ ప్రాధాన్య మిస్తున్నా. పెయింటింగ్ కొలతల్ని బట్టి ప్రత్యేకంగా తయారుచేసిన చెక్క బాక్సుల్లో వాటిని ప్యాక్ చేసి కస్టమర్లకు చేరవేస్తున్నా. నేను వేసే పెయింటింగ్స్ కస్టమర్ల వ్యక్తిత్వాన్ని, వారి దృష్టి కోణాన్ని ప్రతిబింబిస్తుంది. ఇంటి అలంకరణతో పాటు వాణిజ్య సముదాయాల్లో అందాన్ని జోడించి ఆయా థీమ్స్‌ని బట్టి చిత్రాలను గీస్తున్నా.. పెయింటింగ్ నాలో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇదే నా ఒత్తిడి బస్టర్ కూడా! ఇలా ప్రతి ఒక్కరికీ నచ్చిన యువత దృష్టి పెడితే కెరీర్‌లో ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారు.. అంటూ తన మాటలతోనూ నేటికీ స్ఫూర్తి నింపుతోంది బహార్. ఇలా తన వ్యాపకాన్నే వ్యాపారంగా మలచుకొని ప్రస్తుతం లక్షలు ఆర్జిస్తోందీ యువ పెయింటర్. ◻

# పిల్లల కోసం ఇవి అడగాలి !

**పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చే దాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలంటారు** పెద్ద వాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించి ఏ విషయాలు అడగాలో తెలుసుకుందాం..



**ఏడాది లోపు..** చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? ఈ విషయంలో ఏవైనా నియామాలు పాటించాలి?

- బేబి సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- .డైపర్లను వాడచ్చా? ఒకవేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసారి మార్చాలి?
- పాపాయికి విటమిన్ డి సరి పడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?



- బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

1-4 ఏళ్ల లోపు వారికి : పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?

- పాటీ ట్రెనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
- వయసుకు తగ్గ బరువు ఉందా?
- ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి. అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- . ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి.

వీటితోపాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. ◻

# అమ్మాయి టీనేజి దశలోకి చేరుతోందా?

**రజస్వల వయసుకి చేరవుతోన్న అమ్మాయిల్లో శారీరకంగా, మానసికంగా పలు మార్పులు చోటుచేసుకోవడం సహజం.** హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల వల్లే ఇలా జరుగుతుంటుంది. నిజానికి ఈ మార్పులు టీనేజీ దశలోకి ప్రవేశించే అమ్మాయిలకు కాస్త అసౌకర్యాన్ని, ఇబ్బందిని కలగజేస్తాయి. అయితే ఈ దశలో హార్మోన్లలో మార్పులొచ్చినా.. వాటి ప్రభావం వారిపై పడకుండా ఉండాలంటే. వారి ఆహారంలో పలు మార్పులు చేర్పులు చేయాలంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ముందు నుంచే కొన్ని పదార్థాల్ని వారికి అందించడం వల్ల.. పోషకాలన్నీ వారి శరీరానికి అంది.. ఈ దశనూ వారు సౌకర్యవంతంగా దాటేయగలరని చెబుతున్నారు. ఏంటా పదార్థాలు? తెలుసుకుందాం..



◻ హార్మోన్లను సమతులంగా ఉంచడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి రజస్వలకు చేరువవుతోన్న అమ్మాయిల్లో హార్మోన్ల ఆరోగ్యానికీ ఐరన్ అధికంగా లభించే మునగాకు పొడి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు నిపుణులు. రోజూ టీస్పూన్ పొడిని వారు తినే వంటకాల్లో భాగం చేయడం లేదంటే ఉదయాన్నే ఓ గ్లాసు నీటిలో కలిపి ఇవ్వడం వంటివి చేస్తే మంచిది.



◻ అవిసె గింజల్లో ఐరన్, క్యాల్షియం, మెగ్నీసియంతో పాటు సి, ఇ, కె.. వంటి విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలన్నీ హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరించేవే కాబట్టి టీనేజ్ అమ్మాయిలకు ఇది మంచి ఆహారం. వీటిని లడ్డూలు, పొడి, కూరల్లో భాగం చేయడం.. ఇలా వారికి నచ్చినట్లుగా అందించచ్చు.

◻ రజస్వల ప్రారంభమైన తొలినాళ్లలో కొంతమంది అమ్మాయిలకు ఎక్కువ బ్లీడింగ్ అవుతుంటుంది. దీనివల్ల రక్తహీనత తలెత్తకుండా ముందు నుంచే జాగ్రత్తపడమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో అంజీర్‌ను వారి ఆహారంలో చేర్చడం మంచిది. ఈ పండు హెమోగ్లోబిన్ స్థాయుల్ని పెంచడమే కాదు. రక్తాన్నీ శుద్ధి చేస్తుంది. అయితే వేడి శరీరం ఉన్న అమ్మాయిలకు దీన్ని రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే ఇవ్వాలి. తద్వారా ఒంట్లో వేడి మరింత పెరగకుండా జాగ్రత్తపడచ్చు.

◻. టీనేజ్‌లోకి ప్రవేశించే అమ్మాయిల్లో ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం ఎక్కువగా ఉండే పాలు, పాల పదార్థాల్ని అందించాలి. ఒకవేళ ఇవి ఇష్టపడక పోతే.. బాదం/కొబ్బరి/సోయా పాలు చక్కటి ప్రత్యామ్నాయం. అలాగే ఆకుకూరలు, బ్రకలీ కూడా వారికి మేలు చేస్తాయి.

◻ శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల నీరసం, అలసట ఆవహిస్తుంది. వీటిని ఎదుర్కొని శారీరక శక్తి స్థాయుల్ని పెంచుకోవాలంటే బీన్స్, పప్పులు, చేపలు, నిమ్మజాతి పండ్లు, సెరల్స్, వంటివి మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

◻. శరీరంలో కొన్ని రకాల హార్మోన్లలో మార్పుల కారణంగా కడుపుబ్బరం.. వంటీ జీర్ణ సంబంధిత సమస్యలొస్తాయంటున్నారు నిపుణులు. కాబట్టి ఎదిగే అమ్మాయిల్లో ఈ సమస్య తలెత్తకుండా ఉండాలంటే ఫైబర్ అధికంగా బ్రౌన్ రైస్, క్వినోవా, ఓట్స్, తాజా పండ్లు, కాయగూరలు, పప్పులు వారి మెనూలో చేర్చాలంటున్నారు. .◻

# మైక్రో ఫైబర్ జాగ్రత్తగా !

తడిని ఇట్టే పీల్చేసుకుంటుంది... జిడ్డుని వదలగొడుతుంది. సులువుగా శుభ్రం చేయొచ్చు... వంటి కారణాలతో మైక్రో ఫైబర్ క్లాత్ వినియోగం పెరుగుతుంది. పైగా ఎక్కువ కాలం మన్నుతాయి. రీయూజ్ చేసుకోవచ్చు కూడా... అందుకే, వీటిని వాడటానికి మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. చిన్న, సన్నటి ఫైబర్ వీటిని తయారు చేస్తారు. కిటికీలు, అద్దాలు, గాజులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వంటగది, చెక్కఫర్నిచర్... వంటివాటికోసం ఈ మైక్రోఫైబర్ క్లీనింగ్ క్లాత్‌లను వినియోగించుకోవచ్చు. ఇవి గీతలు పడకుండా చేయడమే కాదు, దుమ్ము, ధూళితో పాటు గ్రీజు మరకల్నీ త్వరగా వదిలివేస్తాయి.



తడి, పొడి... రకాలుగా దీన్ని ఉపయోగించొచ్చు. అయితే, ఆ తర్వాత వాటిని సరిగా ఉతకకపోతే మాత్రం వృద్ధి చెందే అవకాశం ఉంది. అందుకే, పని అయ్యాక ప్రతిసారీ వేడి నీళ్లల్లో కాస్త వంటసోడా వేసి వాష్ చేయండి. అయితే, వేరే వస్త్రాలతో వీటిని కలపొద్దు. అలానే కఠిన రసాయనాలతో కాకుండా సహజ క్లీనర్లతో శుభ్రం చేయడం వల్ల ఐక్రోప్లాస్టిక్‌ని విడుదల చేయకుండా అడ్డుకోవచ్చు. .◻

# భక్తుడి కోసం భగవంతుడు

భగవంతుడు భక్తప్రియుడు. భాగవతుల హృదయమే ఆయనకు మందిరం. తనను నమ్మిన వారిని తప్పకుండా రక్షిస్తాడు. పురాణేతిహాసాలు ఈ విషయాన్ని కథల రూపంలో మనసుకు హత్తుకునేలా వివరించాయి. భక్తులందరూ భగవంతుడికి కన్నబిడ్డలే. ఎలాంటి విభేదాలూ ఉండవు. భక్తుడికీ, భగవంతుడికీ నడుమ ఏవీ అడ్డురావు. ఎవరిని, ఎప్పుడు ఏ విధంగా ఆదుకోవాలో స్వామికి బాగా తెలుసు. రామదాసు, కనకదాసు-ఇద్దరూ భక్తులే. ఒకరు రాముణ్ణి, ఇంకొకరు కృష్ణుణ్ణి నమ్ముకున్నారు. ఉడుపి బాలకృష్ణుణ్ణి కనులారా చూసి ఆనందించాలి అనుకున్న కనకదాసు బయల్దేరాడు. ఆనాటి ఆచారాలను బట్టి ఆయనకు దేవాలయ ప్రవేశం కలగలేదు. జాత్య హంకారులు కనకదాసును, కట్టేసి, కనీసం నోరారా శ్రీకృష్ణుని పిలవడానికి వీల్లేకుండా హింసించారు. అయినా కనకదాసు వెనకాడలేదు. గళమెత్తి పాడాడు. ప్రహ్లాదకుమారుణ్ణి తండ్రి హిరణ్యకశిపుడు 'ఏడీ శ్రీహరి' అని గర్జించగా.. ఇందు గలడు, అందు లేడు అనే సందేహం లేకుండా స్తంభం లోంచి నరహరిగా ప్రత్యక్షమయ్యాడు సర్వాంతర్యామి అయిన శ్రీహరి. లోకకంటకుడైన హిరణ్యకశిపుని తుదముట్టించి, తన భక్తుణ్ణి రక్షించాడు. దేవతలు ఆనందంతో పూలవర్షం కురిపించారు. ఇక గజేంద్రుడు మొసలినోట చిక్కి నువ్వే నాకు దిక్కు అని మొరపెట్టుకున్నాడు. వెంటనే వైకుంఠం నుంచి హరి దిగివచ్చి ఏనుగును మొసలి బారినుంచి రక్షించి, మోక్షప్రాప్తి కలిగించాడు. కనుకదాసు కూడా ఆ గజేంద్రుడిలా నీవే శరణని ప్రార్థించాడు. దేవా! తలుపు తీసి, నీ దర్శనభాగ్యం కలిగించు అని ఎలుగెత్తి పిలిచాడు. ఆలయంలో ఘనంగా పూజలు జరుగుతున్నాయి. ఇంతలో ఒక వింత జరిగింది. అహంకారాల అడ్డు గోడ బద్దలయ్యింది. స్వామి వెనుదిరిగి కనుకదాసుకు దివ్యరూప సందర్శనం ప్రసాదించాడు. కరిరాజు కోసం హడావుడిగా విష్ణువు బయల్దేరినప్పుడు.. వైకుంఠపురంలోకి పరివారం అంతా కదిలి వచ్చినట్లు ఉడుపి క్షేత్రంలోని కృష్ణ విగ్రహం తిరిగిన దిశలో హారతి పళ్లేలు, తీర్థప్రసాదాలు మలుపు తిరిగాయి. గుడిగంటలు గణగణమోగాయి. భక్తి మహిమ ప్రపంచానికి మరోసారి నిరూపితమైంది. భక్తి ఉన్నచోట జ్ఞానవైరాగ్యాలూ ఉంటాయి. భక్తులు జీవన్ముక్తులు అవుతారు.

ఆధ్యాత్మికం

# పులియబెట్టే మూతలు !

కొంత మంది పచ్చళ్లు పెడితే భలే వస్తాయి. మరికొందరు పెడితే పైన బూజులా వస్తుంది. కారణం.. సరైన పద్ధతిలో పులియబెట్టడం రాకపోవడమే. పచ్చళ్లని పద్ధతిగా పులియబెట్ట డానికి మూతలు అందుబాటులోకి వచ్చాయి. వీటినిఫెర్మంటేషన్ లిడ్స్ అంటారు. పచ్చడి పెట్టిన జార్‌కి వివిధ సైజులకి సరిపోయేట్టుగా ఉండే ఈ మూతలని బిగిస్తే చాలు. పచ్చడిలో ఏర్పడిన గ్యాస్‌ని బయటకు పంపేసి లోపల బూజు ఏర్పడకుండా చేస్తాయి. తక్కువ సమయంలో పులిసి పచ్చళ్లు రుచిగా ఉండేట్టు చేస్తాయి. ◻





# గచ్చును ఇలా శుభ్రం చేయాలట !

వర్షాకాలంలో బయటి నుంచి ఇంటి కొచ్చే వాళ్ల కాళ్లకు అంటుకొని బురద, క్రిములు.. ఇంట్లోకి చేరతాయి. అందులోనూ నేలపై అంటుకున్న మురికి, మరకలు ఓ పట్టాన వదలవు. అందుకే ఈ రోజుల్లో ఇంట్లోని ఫ్లోర్ని శుభ్రం చేయడం వల్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది, ఇంటిని క్రిమిరహితంగా మార్చుకోవచ్చంటున్నారు. అదెలాగో చదివేద్దామా?! తేమ పీల్చుకోకుండా... వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనితో ఫ్లోర్ చెమ్మగా మారుతుంది. సోపెన్, గ్రానైట్ తరహా ఫ్లోర్ అయితే ఈ విషయంలో కాస్త జాగ్రత్త పడాల్సిందే.. ఎందుకంటే వీటికి తేమను పీల్చుకునే గుణం ఎక్కువగా ఉంటుంది. ఏదైనా మరక అయితే అది వెంటనే



గట్టిపడిపోతుంది. ఇక దాన్ని వదిలించుకోవడం కష్టమవుతుంది. అందుకే వాటిపై మార్బుల్ సీలర్ వేయడం మంచిది. ద్రవరూపంలో ఉండే దీన్ని మెత్తటి రంగు బ్రష్ లేదా శుభ్రమైన వస్త్రం సాయంతో అప్లై చేస్తే సరిపోతుంది. లేదా ఫ్లోర్ పాలిషింగ్ చేయించడం ద్వారా కూడా తేమను పీల్చుకునే గుణాన్ని తగ్గించవచ్చు.

**వేడినీటితో...** వర్షాకాలంలో రోడ్ల పైకి చేరే మురుగు నీటి కారణంగా హానికారక క్రిములు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. అందుకే రోజూ ఇంట్లోని ఫ్లోర్‌ని శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం అప్పుడప్పుడూ ఫ్లోర్‌ని వేడినీటితో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నూలు వస్త్రం లేదా స్పాంజ్‌తో తుడిచేస్తే సరిపోతుంది. దీనికోసం ఫ్లోర్ క్లీనర్లను సైతం ఉపయోగించచ్చు. సాధారణ లేదా టైల్స్ ఉన్న ఫ్లోర్ విషయంలో ఈ రెండు చిట్కాలను పాటించవచ్చు. అదే మార్బుల్ ఫ్లోర్ అయితే.. వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా తయారుచేసిన మార్బుల్ ఫ్లోర్ క్లీనర్లు ఉపయోగిం చడం మంచిది. వీటివల్ల మార్బుల్ నాణ్యత దెబ్బ తినకుండా జాగ్రత్త పడచ్చు. అలాగే వెనిగర్, నిమ్మ, అమ్మోనియా వంటి వాటిని మార్బుల్ ఫ్లోర్ శుభ్రం చేయడానికి ఉపయోగించకపోవడమే మంచిది.



**కిచెన్‌లో ఇలా..** ఇంట్లో మిగిలిన గదులన్నింటిలోనూ నేలను శుభ్రం చేయడం ఒకెత్తయితే.. కిచెన్‌లో ఫ్లోర్‌ను శుభ్రం చేయడం మరో ఎత్తు. వంట చేసేటప్పుడు చిందే నూనె కారణంగా అక్కడి టైల్సే కాదు.. ఫ్లోర్ కూడా జిడ్డుగా తయారవుతుంది. కాబట్టి దీన్ని శుభ్రం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. దీనికోసం పావు బకెట్ వేడినీళ్లలో అరకప్పు వెనిగర్ వేసి మిశ్రమంగా తయారుచేయాలి. దీనిలో మాప్‌ను ముంచి నేలను శుభ్రం చేయాలి. ఆపై పొడి వస్త్రంతో తుడిచేస్తే సరిపోతుంది. వంట చేసేటప్పుడు పొరపాటున నూనె కిందపడిపోతే దానిపై పేపర్ టవల్ వేయాలి. ఇది నూనెను పీల్చేసుకుంటుంది. ఆ తర్వాత మెత్తటి వస్త్రాన్ని ఫ్లోర్ క్లీనర్‌లో ముంచి తుడిస్తే జిడ్డు త్వరగా వదిలిపోతుంది. .◻

10-09pg10.qxd:10-09pg10.qxd 1/1/02 6:16 AM Page 1



### టీమిండియాకు షాక్

# ఒక్కొక్కరూ ఔట్

### 4 నెలల్లో ఐదుగురు రిటైర్మెంట్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర కొనసాగుతోంది. నాలుగు నెలల్లో టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ ఈ ఏడాది జనవరి 10న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు. అలాగే భారత వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇక భారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వరల్డ్ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. భారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.



అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. తాజాగా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈ నెల 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో, చివరి టెస్ట్ డిసెంబర్‌లో, చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.




### వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్..

## క్వార్టర్ ఫైనల్స్‌కు జైస్మిన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్ అస్తానా బంగారు పతక విజేత, భారత్ బాక్సర్ జైస్మిన్ లంబోరియా రెండుసార్లు ఒలింపియన్ బ్రెజిల్‌కు చెందిన జుసిలెన్ సెర్క్వేరా రోమియుపై ఆధిపత్య విజయంతో క్వార్టర్ ఫైనల్ స్థానాన్ని బుక్ చేసుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 57 కిలోల విభాగంలో జైస్మిన్ రోమియోను మట్టి కరిపించింది. భారత బాక్సర్ గట్టి పోరాటం తర్వాత విజయం సాధించింది. లివర్‌పూల్‌లో, జైస్మిన్ మూడు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించి 5-0 తీర్పును సాధించింది. దీంతో ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకానికి కేవలం ఒక విజయం దూరంలో ఉంది. ఇక ప్రపంచ బాక్సింగ్ కప్ రజత పతక విజేత అభినాష్ జామ్వాల్ కూడా పురుషుల 65 కిలోల రెండవ రౌండ్‌లో మెక్సికోకు చెందిన హ్యూగో బారన్‌పై 5-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని సజీవంగా ఉంచుకున్నాడు.

అయితే, మహిళల 54 కిలోల బరువు విభాగంలో సాక్షి 16వ రౌండ్‌లో టర్కీకి చెందిన హాటిస్ అక్బాస్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోవడంతో ఆమె ముగింపు పలికింది. పురుషుల 80 కిలోల విభాగంలో జోర్డాన్‌కు చెందిన హుస్సేన్ ఇయాషైష్‌ను ఓడించి భారత్‌కు చెందిన లక్ష్య చాహర్ క్లినికల్ ప్రదర్శనతో 16వ రౌండ్‌కు చేరుకున్నాడు. లక్ష్య దూకుడుగా బౌట్‌ను ప్రారంభించినా జోర్డాన్ ఆటగాడు రెండవ రౌండ్‌లో అంతరాన్ని తగ్గించగలిగాడు. అయితే, మూడవ రౌండ్‌లో భారత ఆటగాడు 5-0 ఆధిక్యతతో విజయం సాధించాడు.

### ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

## క్వార్టర్ ఫైనల్స్‌కు నిఖత్ జరీన్

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్ తన అద్భుతమైన పరుగును కొనసాగించింది. లివర్‌పూల్‌లో మంగళవారం జరిగిన మహిళల 51 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన యుమా నిషినాకాను 5-0 తేడాతో ఓడించింది. 29 ఏళ్ల ఆమె తొలి రౌండ్‌లో ఉత్సాహభరితమైన సవాలును ఎదుర్కొంది కానీ నిషినాకా తన లయకు అంతరాయం కలిగించలేకపోయింది. జపాన్ బాక్సర్ మితిమీరిన క్లించింగ్‌కు రెండు పెనాల్టీ పాయింట్లు కూడా అందుకుంది. ఇది ఈ సంవత్సరం నిఖత్ యొక్క మొదటి అంతర్జాతీయ పోటీలో విజయం. కాగా మరో ముగ్గురు భారత మహిళా బాక్సర్లు పోడియం చేరుకోవడానికి కేవలం ఒక విజయం దూరంలో ఉన్నారు. పురుషుల ఈవెంట్ 60 కిలోల విభాగంలో సచిన్, 75 కిలోలలో సుమిత్, 90+ కిలోల విభాగంలో నరేందర్ అందరూ తమ తమ పోటీలలో ఓడిపోవడంతో వారి ప్రచారం ముగిసింది. సచిన్ 1-4 తేడాతో కజకిస్తాన్‌కు చెందిన బిబార్స్ జెక్సెన్ చేతిలో ఓడిపోయాడు, సుమిత్ బల్గేరియాకు చెందిన రామి కివాన్ చేతిలో 0-5 తేడాతో, నరేందర్ 1-4 తేడాతో ఇటలీకి చెందిన డియెగో లెంజీ చేతిలో ఓడిపోయాడు. మహిళల 65 కిలోల ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో, నీరజ్ ఫోగట్ ఇంగ్లాండ్‌కు చెందిన సచా హిక్కీపై ధైర్యంగా పోరాడింది. కానీ 2-3 తేడాతో ఓడిపోయింది. నిఖత్ జరీన్ ఈ పోటీలో ముందుండడంతో, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లు క్వార్టర్ ఫైనల్స్ దశకు చేరుకోవడం రికార్డని చెప్పవచ్చు.

### గ్రాండ్ స్విస్: పసికూన చేతిలో

## గుకేష్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025, చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా చేతిలో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలన ఓటమి చెందాడు. గ్రాండ్ స్విస్‌లో 5వ రౌండ్‌లో మిశ్రా చేతిలో పరాభవం చెందాడు. 16 ఏళ్ల మిశ్రాతో జరిగిన మ్యాచ్‌లో గుకేష్ డ్రాతో సరిపెట్టుకోకుండా, విజయం కోసం ప్రయత్నించి మూల్యం చెల్లించుకున్నాడు. అమెరికన్ అయిన మిశ్రా 12 సంవత్సరాల, 4 నెలల, 25 రోజుల వయసులో ఈ ఘనతను సాధించి చరిత్రలో అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే, గుకేష్ త్వరలోనే స్కోరును సమం చేశాడు. అయితే డ్రాతో సరిపెట్టుకోవడానికి నిరాకరించిన గుకేష్ దాడిని మిశ్రాపైకి తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో అతను కొన్ని తప్పులు చేయడంతో ఓటమిపాలయ్యాడు. మరోచోట, ప్రజ్ఞానంద రమేష్‌బాబు కూడా ఐదవ రౌండ్‌లో ఓడిపోయాడు. మథియాస్ బ్లూబామ్ తెల్లటి పావులతో అతనికి షాక్ ఇచ్చాడు. ఓపెన్ విభాగంలో మరో చోట, నిహాల్ సరిన్ లియోన్ మెండోంకాతో జరిగిన అఖిల భారత పోరులో తన దేశ సహచరుడిని తెల్లటి పావులతో ఓడించి విజయం సాధించాడు. అర్జున్ ఎరిగైసి తెల్లటి పావులతో నికితా విటియుగోవ్‌పై కూడా విజయం సాధించగా, అభిమన్యు పురాణిక్ అధిక రేటింగ్ పొందిన వ్లాదిమిర్ ఫెడోసీవ్‌ను ఓడించాడు. మరోవైపు ఇటీవల గ్రాండ్‌మాస్టర్‌గా పట్టాభిషేకం చేసిన దివ్య దేశ్‌ముఖ్, అదే సమయంలో షంసిద్దీన్ వోఖిడోవ్ చేతిలో ఓడిపోయింది.



## నేషన్స్ కప్: ఒమన్‌పై భారత్ గెలుపు

**న్యూఢిల్లీ:** సిఎఎఫ్ఎలో నేషన్స్ కప్‌లో భారత్ చరిత్రలో తొలిసారి ఒమన్‌ను ఓడించింది. పెనాల్టీలతో భారత్ ఫుట్‌బాల్ జట్టు 3-2 తేడాతో ఒమన్‌ను ఓడించింది. నేషన్స్ కప్‌లో పెనాల్టీ షూటౌట్‌లో కెప్టెన్ గురుప్రీత్ సింగ్ సంధు అద్భుతమైన సేవ్ చేయడంతో భారత్ ఒమన్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. తజికిస్తాన్‌లో జరిగిన ఈ నేషన్స్ కప్‌లో అదనపు సమయంలో 1-1తో ముగిసిన తర్వాత పెనాల్టీలతో 3-2 తేడాతో ఉన్నత స్థానంలో ఉన్న ఒమన్‌ను ఓడించి, భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఉదాంత సింగ్ కుమామ్ 80వ నిమిషంలో చేసిన గోల్, జమీల్ అల్ యహ్మది 55వ నిమిషంలో చేసిన ఓపెనర్ ఆటను రద్దు చేసిన తర్వాత, 30 నిమిషాల అదనపు సమయం కూడా ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో భయంకరమైన పెనాల్టీ షూటౌట్ ద్వారా అంతా రద్దయింది. 96వ నిమిషంలో ఒమన్ డిఫెండర్ అలీ అల్ బుసైదికి రెడ్ కార్డు పడింది. పెనాల్టీలలో భారత్ తరపున లలియన్జువాలా చాంగ్టే, రాహుల్ భేకే, జితిన్ ఎంఎస్ గోల్స్ చేయగా, అన్వర్ అలీ స్పాట్‌కిక్‌ను సేవ్ చేసి ఉదాంత గోల్ చేయడంలో విఫలమయ్యాడు. ఇంతలో, ఒమన్ తరపున థాని అల్ రుషైది, ముహ్సేన్ అల్ గస్సాని మాత్రమే స్పాట్ కిక్‌లు సాధించారు. హారిబ్ అల్ సాది, అహ్మద్ అల్ కాబి తమ గోల్‌ను మిస్ అయ్యారు. అయితే గురుప్రీత్ సింగ్ సంధు నాటకీయ రీతిలో జమీల్ అల్ యహ్మది నుండి ఆట చివరి కిక్‌ను సేవ్ చేశాడు. రెండు జట్లు దాదాపు సమాన సంఖ్యలో అవకాశాలను పంచుకున్నాయి. భారత్ ఆడటం ప్రారంభించి వింగ్స్‌పై విక్రమ్ ప్రతాప్ సింగ్, లలియన్జువాలా చాంగ్టే ద్వారా ఎదురుదాడులు ప్రారంభించింది. రెండవ అర్ధభాగంలో పునఃప్రారంభమైన 10 నిమిషాల్లోనే గోల్ చేశాడు. రాహుల్ భేకే 80వ నిమిషంలో వేసిన లాంగ్ త్రోను డానిష్ ఫరూఖ్ హెడ్ ద్వారా ఫార్ పోస్ట్ వైపు ఫ్లిక్ చేశాడు, ఉదాంత వేగంగా వచ్చి సహజంగానే హెడర్ కొట్టి నెట్‌లోకి దూసుకెళ్లి గోల్ చేశాడు. ఇక అదనపు 30 నిమిషాల్లో భారత్ షూటౌట్‌లో 2-0 ఆధిక్యంతో కాంస్య పతకాన్ని గెలుచుకుంది.



## తులం 1.10 లక్షలు



### బులియన్ చరిత్రలో కనివినీ ఎరుగని బంగారం రికార్డు ధరలు.. అదే దారిలో వెండి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో బంగారం ధరలు కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయి. అమెరికా సుంకాలు, రష్యా అమెరికా యుద్ధం, నేపాల్ హింస వంటి వాటిప్రభావం బులియన్‌మార్కెట్‌కు సానుకూలంగా మారింది. దీనికితోడు ఈక్విటీ మార్కెట్లు సైతం ఈ వారంలో నత్తనడకలనే నడిచాయి. దీనితో ఇన్వెస్టర్లుసురక్షిత మార్గంగా బంగారంపై పెట్టుబడులను ఎంచుకున్నారు.

మంగళవారంక్కొరోజే తులం బంగారం లక్షా 10 వేలకు చేరింది. యాక్సిస్ మూచువల్‌ఫండ్ నివేదికలను అనుసించి చూస్తే 2025లో గతచరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని, ఔన్స్‌కి అంతర్జాతీయ మార్కెట్‌లో 3475 డాలర్లుగా ఉందని, వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 40 డాలర్లుగా నడుస్తోంది. ఈ రెండు విలువైన ఖనిజాలు కూడా ఏటికేడాది చొప్పున 35నుంచి 45శాతం పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్టర్లుకూడా సురక్షిత విభాగాలనే ఎంచుకోవడంతో ఇపుడు బంగారం,వెండిపై పెట్టుబడులు పెరిగిపోయాయి. ఫెడ్‌రిజర్వుకూడా వడ్డీరేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు కూడా బులియన్ మార్కెట్‌ను ప్రభావితంచేసాయి. డాలర్ సూచీలో గడచిన ఫిబ్రవరి నుంచి 110 పాయింట్లు డాలర్ తగ్గి 99.7కి చేరింది. అమెరికా వ్యవసాయేతర గణాంకాలు కూడా నిరాశగా ఉన్నాయి. కేవలం 73 వేల మందికి మాత్రమే ఉపాధి కల్పించారు. 1.25 లక్షలమంది లక్ష్యం అయితే అధిగమించలేకపోయింది. దీనికితోడు డాలర్ మరింత క్షీణించగలదన్న అంచనాలు కూడా పెరగడంతో ఇపుడుబంగారంపై పెట్టుబడులు ఒక్కటే మార్గం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు. డాలర్ క్షీణిస్తే బంగారం చౌకధరలకు మళ్లుతుందని ఇతర కరెన్సీల ఇన్వెస్టర్లుకూడా ఇపుడు ఇలాంటి అంశాలపైనే ఫోకస్ ఎక్కువ పెంచుతారని నిపుణుల అంచనా. అమెరికా ద్రవ్యోల్బణం 2.7శాతంగా జులైలో నమోదయింది.

ఫెడ్ రిజర్వు వడ్డీరేట్లను 60 బేసిస్‌పాయింట్లవరకూ ఈఏడాదిచివరినాటికత గ్గించవచ్చని, సెప్టెంబరులోనే 80శాతం రేట్‌కట్ అవకాశాలున్నట్లు కరెన్సీ నిపుణుల అంచనా. రెండోత్రైమాసికంలో బంగారం డిమాండ్ మూడుశాతంపెరిగి 1249 టన్నులకు చేరింది. ఈటీఎఫ్‌లలో కూడా మొదటి అర్ధభాగంలోనే 400 టన్నులవరకూ పెట్టుబడులుపెట్టారు. కేంద్ర బ్యాంకులు నికరంగా 166 టన్నులు అదనంగా కొనుగోలుచేసారు. ఆభరణాలు వార్షిక పద్ధతిలోచూస్తే 357 టన్నులు వినియోగించారు. పారిశ్రామికంగా కూడా 680 మిలియన్ ఔన్సుల వినియోగం జరిగింది.



## జేన్‌స్ట్రీట్ అప్పీళ్లను స్వీకరించిన శాట్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** సెక్యూరిటీస్ అప్పిలేట్‌ట్రిబ్యులన్ అమెరికాకు చెందిన జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థలు దాఖలుచేసిన అప్పీలును విచారణకు స్వీకరించింది. హైఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ సంస్థగా ఉన్న జేన్‌స్ట్రీట్ అనుబంధ సంస్థల నిఫ్టీ బ్యాంకుసూచీ ఆధారంగా లొసుగులను పట్టుకుని అవకతవకలకు పాల్పడటంతో సెబీ జేన్‌స్ట్రీట్‌సంస్థను ట్రేడింగ్‌నుంచి సస్పెండ్‌చేసింది. దీనిపై ముగ్గురుసభ్యులున్న శాట్ బెంచ్ సెబీని ఇందుకు సంబంధించి మూడువారాల్లోపు వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వచ్చే విచారణను నవంబరు 18వ తేదీకి వాయిదావేసింది. దేశీయ డెరివేటివ్ మార్కెట్‌లో బోర్డు పరంగా సమస్యలున్నందున నవంబరు 18వ తేదీవరకూ విచారణకు అనుమతించింది. జేన్‌స్ట్రీట్ ప్రతినిదులు సెబీనుంచి వ్యక్తిగత విచారణకూడా ఈనెల 15వ తేదీకి వాయిదావేసింది. సెబీ తరపున సీనియర్ కౌన్సెల్ గౌరవ్ జోషి తన వాదనలు వినిపిస్తూ జేన్‌స్ట్రీట్ ఇప్పటికీ తన వివరణను సమాధానాన్ని దాఖలుచేయలేదని, జులై 3వ తేదీ వరకూ ఇవ్వకపోవడంవల్లనే ఎక్స్‌పార్టీ తాత్కాలిక ఉత్తర్వులు జారీచేస్తూ సంస్థ ట్రేడింగ్ యాక్సెస్‌ను సస్పెండ్‌చేసినట్లు వివరించారు. సెబీ సంస్థ ఇందుకు సంబంధించి సంజాయిషీ నోటీసు కూడా ఇవ్వలేదని గుర్తుచేసారు. జేన్‌స్ట్రీట్ తమ ట్రేడింగ్ వ్యూహాల వివరాలను సెబీకి ఇవ్వాలని, ముసాయిదా నివేదికలు, మీటింగ్స్ మినిట్స్, సర్క్యులర్ల విశ్లేషణ వంటివాటిని చేయడానికి ఎలాంటి వివరాలు ఇవ్వలేదని వెల్లడించారు. అప్పిలెంట్ల తరపున హాజరయిన సీనియర్ కౌన్సెల్ డేరియస్ ఖంబాటా తన వాదనలో ఎస్ఎస్, సెబీ సమీకృత నిఘావిభాగం దర్యాప్తులో ఎలాంటి అవకతవకలు గుర్తించలేదన్నారు.


# పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఛార్జీల బాదుడు

**ముంబయి, సెప్టెంబరు 9:** ప్రభుత్వరంగంలో రెండో అతిపెద్ద బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ కస్టమర్లకు ఊహించని షాక్ ఇచ్చింది. కొన్ని సేవలకు సంబంధించిన సర్వీస్ ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఛార్జీలను దసరా ముందు రోజు అంటే అక్టోబర్ 1 నుంచే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. కొత్త మార్పుల్లో లాకర్ ఛార్జీలు, స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీలు, స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్, ఫెయిల్యూర్ ఛార్జీలు, నామినేషన్ ఛార్జీలు ఉన్నాయి.




ప్రధానంగా లాకర్ తీసుకున్న వారిపై అదనపు భారం పడనుంది. బ్యాంకు ఉన్న ప్రాంతం, లాకర్ పరిమాణం వంటి కేటగిరీల ఆధారంగా లాకర్ ఛార్జీలను పెంచింది. 5 గ్రామీణ కేటగిరీల్లో 3 కేటగిరీలకు లాకర్ రేట్లను మార్చకుండా ఊరట ఇచ్చింది. అన్ని 5 సెమీ అర్బన్ కేటగిరీల్లో మాత్రం ఛార్జీలు పెంచేసింది. వీటితో పాటు అర్బన్, మెట్రో సిటీల్లోనూ ఛార్జీలు పెంచడంతో పాటు వేరు వేరుగా ఉంటాయని తెలిపింది. అలాగే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్ ఫెల్యూర్ నెలవారీ ఛార్జీలను కొత్తగా తీసుకొస్తున్నామని తెలిపింది. ప్రస్తుతం పీఎన్‌బీఐ ఒక్క ఇన్‌స్ట్రూమెంటుకు స్టాప్ పేమెంట్ ఇన్‌స్ట్రక్షన్ ఛార్జీ రూ.100గా ఉంది. అయితే, ఒకేసారి ఎక్కువ చెక్కులు జారీ చేస్తూ స్టాప్ పేమెంట్ రిక్వెస్ట్ చేసినట్లయితే ఆ ఛార్జీలు రూ.300లుగా ఉన్నాయి. అయితే, ఇప్పుడు దానిని రూ.500 లకు పెంచారు. ఒక్క రిక్వెస్ట్ అయితే ఛార్జీలు రూ.100గానే ఉంటాయి 3 ఆపైన చెక్కులు జారీ చేసి రిక్వెస్ట్ చేస్తే మాత్రం ఇకపై రూ.500 పైన ఛార్జీలు కట్టాలి. లాకర్ పరిమాణం, బ్రాంచ్ ప్రాంతం బట్టి ఛార్జీలను పెంచింది పీఎన్‌బీ. వచ్చే సంవత్సరం రెంటు బకాయిలకు కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. చిన్న లాకర్లకు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000గానే ఉంటారు. సెమీ అర్బణ్ ప్రాంతంలో అయితే రూ.1250 నుంచి రూ.1500లకు పెంచారు. ఇక అర్బన్, మెట్రో ప్రాంతాల్లో రూ.2000 స్థిరంగానే ఉంది. ఇక మధ్య స్థాయి పరిమాణం గల లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2200 నుంచి రూ.2500లకు పెంచారు. సెమీ అర్బణ్ అయితే రూ.2500 నుంచి రూ.3 వేలకు పెంచారు. మెట్రో ప్రాంతాల్లో రూ.3500 నుంచి రూ.4 వేలకు పెంచారు. ఇక పెద్ద లాకర్లకు గ్రామీణ ప్రాంతాల్లో రూ.2500 నుంచి రూ.4 వేలకు పెంచారు. సెమీ అర్బన్ రూ.3 వేల నుంచి రూ.5000 చేశారు. అర్బన్ ఏరియాల్లో రూ. 6500గా నిర్ణయించారు. మెట్రో ప్రాంతాల్లో రూ.5500 నుంచి రూ.7 వేలకు పెంచారు. వీ లార్జ్ లాకర్ల ఛార్జీల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఏ మార్పు లేకుండా రూ.6000 గా ఉంది. సెమీ అర్బణ్ ప్రాంతంలో రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పెంచారు. అర్బణ్ ఏరియాలో రూ.8500, మెట్రో ప్రాంతాల్లో రూ.9000 పెంచారు. ఇలార్జ్ లాకర్లు అయితే గ్రామీణ ప్రాంతాల్లో రూ.10 వేలు, సెమీ అర్బణ్ రూ.10,500, అర్బణ్ ఏరియా రూ.11 వేలు, మెట్రోలో రూ.12 వేలుగా ఛార్జీలు పెంచారు. లాకర్ తీసుకునే సమయంలో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రామీ, సెమీ అర్బణ్ ప్రాంతాల్లో ఈ ఛార్జీలు రూ.200, అర్బన్ మెట్రో ప్రాంతాల్లో రూ.500గా ఉన్నాయి. కొత్త ఛార్జీల ప్రకారం గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో అన్ని సైజుల లాకర్లకు రూ.200, స్మాల్, మీడియం లాకర్లు అర్బణ్, మెట్రో ప్రాంతాల్లో అయితే రూ.500గా నిర్ణయించారు. ఇక అర్బణ్, మెట్రో నగరాల్లో లార్జ్, వెరీ లార్జ్, ఎక్స్రా లార్జ్ లాకర్లకు రూ.1000కి పెంచారు. ఇక నామినేషన్ ఛార్జీలను రూ.100గా నిర్ణయించారు.

## స్టాక్ సూచీలకు టెక్ కంపెనీల జోష్



**ముంబయి, సెప్టెంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఈనెల 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబాక్‌పై నిర్ణయం తీసుకోనున్నట్లు కంపెనీ సంకేతాలివ్వడంతో ఇన్ఫోసిస్‌షేర్లు రాణించాయి. టిసిఎస్, హెచ్‌సిఎల్ షేర్లుకూడా సూచీలకు మద్దతిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్లవద్ద లాభాల్లోప్రారంభం అయింది. రోజంతా అదేజోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్లవద్ద గరిష్టాన్ని చేరుకున్న సూచీ చివరకు 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ కూడా 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్దముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.10గా చెలామణి అయింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, ఆదాని పోర్టులు, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్,టిసిఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్ అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్‌షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో కోస్పి, హ్యాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే జపాన్ ణిక్కీమాత్రం నష్టపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచముడఉ బ్యారెల్‌ధర 66.55 డాలర్లవద్దట్రేడ్ అవుతుంటేబంగారం ఔన్స్ ఒక్కింటికి 3653.04 డాలర్లవద్ద కొనసాగుతోంది.

వాణిజ్యం



### భారీగా పెరగనున్న

## విమాన ఛార్జీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం భారం కస్టమర్లపై పడుతోంది. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకుంటే అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిఫుణులు అభిప్రాయపడుతున్నారు. జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చన్న ఆందోళనల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 10, సెప్టెంబర్ 2025




## ఏఎస్ఈఏఎన్ నుండి రాష్ట్రానికి
# బౌద్ధులు రావడానికి ప్రయత్నం

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఏఎస్ఈఏఎన్ నుండి 240 మిలియన్ల మంది బౌద్ధులను మన రాష్ట్రానికి తీసుకురావడానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా, విశాఖపట్నంలోని కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు వియత్నాం ట్రావెల్ అసోసియేషన్ చైర్మన్ కావో ట్రై డంగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక అవగాహన ఒప్పందంపై మంగళవారం సంతకం చేశారు. ఏఎస్ఈఏఎన్ దేశాలతో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడానికి, మన బౌద్ధ 10వ పేజీలో

## రైతు ద్రోహి జగన్..
# రైతు బాంధవుడు చంద్రన్న

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రైతుల పట్ల జగన్ ముఠా చూపిన వైఖరి అసలు రైతు శ్రేయస్సు కోసం కాదని, కేవలం మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేసిన పాలన అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. దేశంలోనే కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచిన వాస్తవం, జగన్ పాలన రైతులపై ఎలాంటి ద్రోహం జరిగిందో స్పష్టంగా చెబుతోందని ఆయన అన్నారు. పల్లా మాట్లాడుతూ "జగన్ దృష్టి ఎప్పుడూ రైతుపై కాదు, మాఫియాల పై ఇసుక మాఫియా, మద్యం మాఫియాలకు అండగా నిలిచి రైతు సమస్యలను విస్మరించాడు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత 10వ పేజీలో

## విశాఖ ఉక్కులో
# అగ్నిప్రమాదం



గాజువాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ ఉక్కులో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. స్టీల్ ప్లాంట్ ఆర్ఎమ్ హెచ్ పి(రా మెటీరియల్ హేండ్లింగ్ ప్లాంట్) బాయిలర్ కోల్ యార్డ్‌లో మంగళవారం ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో ఉద్యోగులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన ఉద్యోగులు సిఐఎస్ఎఫ్ ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపుచేశారు.

ఆర్ఎమ్హెచ్‌పి కోల్ యార్డ్‌లో ఎగసి పడిన మంటలు

### ఉక్కులో నిరంతర ప్రక్రియ..

స్టీల్ ప్లాంట్‌లో ఆర్ఎమ్‌హెచ్‌పి అనేది కీలకమైన విభాగం. ప్లాంట్‌కి కావలసిన రా మెటీరియల్స్ ఇక్కడే నిల్వ వుంచి, అక్కడినుండి వివిధ విభాగాలకు కన్వేయర్ బెల్ట్ ద్వారా పంపిస్తారు. అయితే 10వ పేజీలో

# విశాఖకు తలమానికం టీసీఎస్

### ప్రారంభం అయిన కార్యకలాపాలు నారా లోకేష్ కృషికి యువత ఫిదా







విశాఖపట్నం ప్రతినిధి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ భవిష్యత్ దేదీప్యమానంగా వెలిగే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రతిష్టాత్మకమైన టాటా కంపెనీ తన పెట్టుబడులు విశాఖలో పెట్టడం, దానిని మరింత విస్తరింపచేసే దిశగా నిర్ణయాలు తీసుకోవడం వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందనే చెప్పాలి. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖలో మిలీనియం టవర్స్ నిర్మించి ఐటీ రంగానికి శ్రీకారం చుట్టారు. అయితే అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి చెందడం, వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చి విశాఖ రాజధాని అని ప్రకటించడం తప్ప ఎటువంటి కంపెనీలను విశాఖ కు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదు. విశాఖ లోని వివిధ పార్టీల నాయకులు కూడా ఏనాడూ విశాఖ అభివృద్ధి పై పోరాడింది లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు, లోకేష్ విశాఖ పై ప్రధానంగా దృష్టి సారించారు. విశాఖ ను ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చాలని లోకేష్ తీవ్రంగా ప్రయత్నించారు. పలుమార్లు టాటా కంపెనీ ప్రతినిధులతో సమావేశమై వారిని విశాఖ లో పరిశ్రమలు పెట్టే విధంగా ప్రేరేపించారు. కారు చవుకగా భూములను కేటాయించడమే కాకుండా ప్రభుత్వం నుంచి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధమని హామీ ఇచ్చారు. అలాగే ప్రముఖ కంపెనీలను 10వ పేజీలో

## శాలరీ ప్యాకేజ్ కింద
# బీమా క్లెయిమ్ చెల్లింపు




విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్పీఎఫ్) మధ్య ప్రత్యేక శాలరీ ప్యాకేజ్ ఒప్పందంలో భాగంగా, సహజ మరణం సంభవించిన పక్షంలో ఉద్యోగులకు రూ.15 లక్షల బీమా రక్షణ కల్పించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ఒక ఘటనలో, ఏపీఎస్పీఎఫ్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కొనతల పరమేశ్వరరావు, బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారకానగర్ బ్రాంచ్ కస్టమర్, దురదృష్ట వశాత్తు ఈ ఏడాది మే 31న అనారోగ్య కారణంగా మృతి చెందారు. 22 మే 2024న కుదిరిన ఎంఓయు నిబంధనల ప్రకారం, బ్యాంక్ వెంటనే బీమా క్లెయిమ్ను వేగవంతం చేశారు. దీంతో రూ.15 లక్షల చెక్కును మరణించిన వారి భార్యకు కొనతల అన్నపూర్ణకి అందజేశారు. ఈ చెక్కును యూనిట్ ఇన్స్పెక్టర్ జి.మహేష్ వారి బృందం, బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ లీనా గొహైన్, అలాగే రీజినల్ ఆఫీస్ సిబ్బంది సమక్షంలో అందజేశారు. ఈ ఘటన, ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబాల సంక్షేమం, ఆర్థిక భద్రత పట్ల బ్యాంక్ ఆఫ్ బరోడా కట్టుబాటును నిలబెట్టారు.

# నగరాభివృద్ధిపై దృష్టి సారించండి

### 4వ జోన్ సమీక్షలో అధికారులకు నిర్దేశించిన జీవీఎంసీ కమిషనర్




10లో

# మావోయిస్టు పార్టీ ఏరియాకమిటీ సభ్యుడు దిరిదో దేవ పోలీసుల ఎదుట లొంగుబాటు

### మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్



పాడేరు,సెప్టెంబర్9 ప్రభాతవార్త

మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి స్వచ్ఛందంగా మావోయిస్టు పార్టీ ఏరియాకమిటీ సభ్యుడు దిరిదో దేవ లొంగి పోయినట్టు అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. మంగళ వారం పాడేరు అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అమిత్ బర్దర్, ఏఎస్పీ (ఓపీఎస్), జగదీష్ అదహళ్లీ ఎదుట సిపిఐ (మావోయిస్టు) పార్టీ,ఏరియా కమిటీ సభ్యుడు దిరిదో దేవ(34) స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లాకు చెందిన మావోయిస్టు దిరిదోదేవ 2001వ సంవత్సరంలో 14 సంవత్సరాల వయసు లో బెజ్జి ఏసిఎం, ఎల్ఓఎస్ కమాండర్ అయిన వెట్టి రామ తన గ్రామానికి తరచుగా వెళ్లిమావోయిస్టుల భావజాలం వైపు గ్రామస్తులను ప్రేరేపించేవాడు. అతని ప్రసంగాలకు ఆకర్షితుడై దిరిదో దేవ మావోయిస్ట్ పార్టీలో చేరి సుమారు 25 సంవత్సరాలు వివిద హోదా, విభాగాలలో బాలల సంఘం, డీఏకేఎంలో సభ్యునిగా, పార్టీ సభ్యునిగా, ఏరియా కమిటీ సభ్యునిగాను, పార్టీ ప్లటూన్ కమాండర్ గాను, యాక్షన్ టీం సభ్యునిగా మరియు మావోయిస్ట్ పార్టీలో శిక్షకునిగా పనిచేసి ప్రస్తుతం కొంట 10వ పేజీలో

# రైతు ద్రోహి జగన్..

9వ పేజీ తరువాయి ..

మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల పేరుతో కొత్త నాటకాలాడుతున్నారు. కానీ రైతులు జగన్ దగా ఎప్పటికీ మర్చిపోరు" అని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించిన ఆయన "ఈ ఖరీఫ్ సీజన్‌లోనే ఏకంగా 7 లక్షల టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇది జగన్ పాలనలో కంటే లక్ష టన్నులు ఎక్కువ. రైతు భరోసా పేరుతో జగన్ ఇచ్చింది కేవలం 7,500 మాత్రమే. కానీ చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ ద్వారా 14,000 అందించారు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతు ద్రోహి సమాధానం రైతులే చెబుతున్నారు" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలోనూ కూటమి రికార్డు సృష్టించిందని ఆయన తెలిపారు. "జగన్ పాలనలో కేవలం 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రూ 1,674 కోట్లు బకాయిలు పెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం మూడు నెలల్లోనే 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమ చేసింది. ఇదే రైతు పట్ల నిజమైన నిబద్ధత" అని పల్లా స్పష్టం చేశారు. ఇన్పుట్ సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, పావలా వడ్డీ రుణాలు అన్నీ జగన్ పాలనలో రైతులకు ద్రోహంగా మారాయని పల్లా ఆరోపించారు. "చంద్రన్న 90 శాతం సబ్సిడీ ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేసి, పావలా వడ్డీ రుణాలను నిలిపివేసి రైతులపై భారం మోపింది జగన్ ప్రభుత్వం. ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014-19 మధ్య చంద్రన్న రూ.71 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే పెట్టాడు. కొత్త ప్రాజెక్టు ఏదీ ప్రారంభించలేదు" అని విమర్శించారు. "అన్నమయ్య ప్రాజెక్టు విషాదానికి, ఇసుక మాఫియాకు 43 మంది ప్రాణాలు బలైపోయారు. రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలిచిన ప్రభుత్వం జగన్‌దే. రైతు పట్ల నిబద్ధతతో వ్యవహరించిన నాయకుడు ఒక్కరే..చంద్రబాబు నాయుడు" అని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ఏఎస్ఈఏఎన్ నుండి రాష్ట్రానికి..

9వ పేజీ తరువాయి ..

సర్క్యూట్‌లు, గిరిజన సర్క్యూట్‌లకు ఇన్‌బౌండ్ పర్యాటకులను ఆకర్షించడం పై ప్రత్యేక దృష్టి సారించారు. అజయ్ జైన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, టూరిజం అండ్ కల్చర్, ఇందులో పాల్గొన్నారు. హరేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం ఎ.శ్రీనివాస్ - డిప్యూటీ సీఈఓ, ఏపీటీఏ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక అభివృద్ధితో పాటు సహకారాన్ని ప్రోత్సహించడానికి వియత్నాం సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ఒక గమ్యస్థానంగా నిలవనుంది. బౌద్ధ సర్క్యూట్‌ను పరిశీలించడానికి, ఉమ్మడి కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లను సులభతరం చేయడానికి, పర్యాటక రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడానికి, పర్యాటక మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి, పరిశోధనకు వియత్నాం, టిటిఏఏ, టిటిఏఏ మధ్య సహకారాన్ని పెంపొందించడానికి పరస్పర అవగాహనను ప్రోత్సహించడానికి వియత్నాం ఏజెంట్లు ఏపీ ట్రావెల్ ఏజెంట్ల మధ్య పర్యాటకాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా అజయ్ జైన్ మాట్లాడుతూ, వియత్నాం భారతదేశం చాలా బలమైన సంబంధాన్ని పంచుకుంటున్నాయని ఇటీవల పర్యాటక మంత్రి దుర్గేషాద్ ఇటీవల వియత్నాంను సందర్శించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, యుంగ్‌ను కూడా ఆంధ్రప్రదేశ్‌కు బుద్ధగయను సందర్శించే బౌద్ధులందరికీ పర్యటనను ఎలా విస్తరిస్తారో చూడాలని కోరారు. తూర్పు దేశాలతో పర్యాటకాన్ని మరింతగా పెంపొందించడానికి మన రాష్ట్రానికి మరింత పర్యాటకాన్ని పెంపొందించడానికి ఇది మొదటి అడుగు అని కలెక్టర్ అన్నారు. ఏఎస్ఈఏఎన్‌లోని 240 మంది బౌద్ధులు జపాన్, చైనా, కొరియా తైవాన్లలో 640 మిలియన్ల మంది బౌద్ధులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ టూరిజం ఫోరం అధ్యక్షుడు విజయ్ మోహన్ అన్నారు. ఈఎంఓయు ద్వారా హోటళ్ల ఆక్యుపెన్సీకి ప్రయోజనం చేకూరుస్తుందని హెచ్ఆర్ఏపి అధ్యక్షుడు పవన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తుందని యుంగ్ అన్నారు. ఎఫ్ఏఎంఎస్ నిర్వహణలో ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

# మావోయిస్టు పార్టీ ఏరియాకమిటీ సభ్యుడు..

9వ పేజీ తరువాయి ..

ఏరియా కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నాడను ఎస్పీ తెలిపారు. మావోయిస్టు దేవ ఐఈడీలు, బూబి ట్రాప్‌లు తయారు చేయడంలోను, అమర్చడంలోనూ, మావోయిస్ట్ పార్టీ గెరిల్లా యుద్ధంలో నిష్ణాతుడన్నారు. మావోయిస్టు దేవ 02 హత్యా సంఘటనలలోను, 13 ఎదురుకాల్పుల సంఘటనలలోను, 02 రోడ్ వేయడానికి వినియోగిస్తున్న యంత్రాలను కాల్చి వేసిన సంఘటనలో పాల్గొన్నాడన్నారు. అదేవిధంగా అనేక ప్రాంతాలలో పోలీసులను చంపాలనే ఉద్దేశ్యంతో పేలుడు పదార్థాలను అమర్చిన సంఘటనలలోను, మావోయిస్ట్ పార్టీకి చెందిన ప్రేలుడు పదార్థాలు, విప్లవ సాహిత్యం, ఇతర వస్తువులను, అనేక గ్రామాల అటవీ ప్రాంతాలలో దాచిపెట్టిన సంఘటనలలోఋుక్తపాత్ర పోషించాడన్నారు. మావోయిస్టు పార్టీకి పట్టున్న ప్రదేశాలలో పోలీసులు కూంబింగ్ పెరగడం మరియు కొత్త పోలీస్ క్యాంప్‌లు పెట్టడం వల్ల స్వేచ్ఛగా తిరగలేక ప్రాణ భయానికి గురికావడం. మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం, పార్టీ భావజలం మీదభ్రమలు తొలిగిపోవడం. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని లింగిపోయినట్టు ఎస్పీ తెలిపారు. ఈ మధ్య కాలంలో దేవ తమ్ముడు మోటార్ సైకల్ ప్రమాధంలో చనిపోవడం వల్ల, తండ్రిని చూసుకోవడానికి ఎవరూ లేని కారణం చేత. అన్నింటిని మించి వీరి ప్రాంతంలో యువత కోసం పోలీసులు నిర్వహిస్తున్న అనేక ఉద్యోగ,ఉపాది అవకాశాలను మరియు అభివృద్ధి కార్యకలాపాల గురించి తెలుసుకొని ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆకర్షణీయమైన పునరావాస విధానం, సరెండర్ రివార్డ్ అమౌంట్‌తో పాటు భూమి, ఉద్యోగం మరియు ఇతర ప్రయోజనాలను తెలుసుకొని మావోయిస్టు పార్టీని వీడి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకోవడంతో లొంగిపోయినట్టు ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదేవిధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పాడాలని మావోయిస్టులకు ఎస్పీ పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. మావోయిస్టు పార్టీ నుండి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలి అనుకొనేవారు స్వచ్చందంగా గాని, బంధుమిత్రుల ద్వార గాని తమ దగ్గర లోని పోలీసు స్టేషన్‌లో గాని, లేదా జిల్లా పోలీసు ఉన్నత అధికారులను గాని సంప్రదించాలని ఎస్పీ అమిత్ బర్దర్ పిలుపు నిచ్చారు.

# విశాఖ ఉక్కులో అగ్నిప్రమాదం

9వ పేజీ తరువాయి ..

ఇక్కడకు కోకింగ్ కోల్, నాన్ కోకింగ్ కోల్ అనే రెండు రకాల కోల్స్ వస్తాయి. ఇందులో నాన్ కోకింగ్ కోల్ నే బాయిలర్ కోల్ అని కూడా అంటారు. దీనిని టిపిపి విభాగంలో ఉపయోగిస్తారు. దీనికి మండే స్వభావం ఎక్కువగా ఉంటుంది. దానివలన ఆర్ఎమ్‌హెచ్‌పి స్టాక్ యార్డ్‌లో నిల్వ ఉంచిన బాయిలర్ కోల్ గుట్టల నుండి మంటలు రావడం ఆ మంటలను అక్కడే ఉన్న కాంట్రాక్ట్ సిబ్బంది వాటర్ స్ప్రే చేసి ఆర్పుతూ ఉంటారు.ఇది నిరంతరం జరిగే ప్రక్రియ.

### కార్మికుల తొలగింపుతో సమస్యలా?

ఇటీవల ఉక్కు యాజమాన్యం అనేకమంది కాంట్రాక్ట్ కార్మికుల్ని ఉన్నపలంగా ఉద్యోగాలనుంచి తొలగించింది. అందులో ఆర్ఎమ్‌హెచ్‌పి విభాగంలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కూడా తొలగించారు. వారి స్థానంలో ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్ మొదలగు ప్రాంతాల నుంచి కాంట్రాక్ట్ కార్మికుల్ని తీసుకువచ్చి పనిచేయిస్తున్నారు. వారికి సరైన అవగాహన, అనుభవం లేకపోవడం వలన కోల్ యార్డ్‌లో మంటలు వచ్చినప్పుడు వాటరింగ్ చేయలేకపోతున్నారు. ఈ కారణంగానే మంగళవారం కోల్ యార్డ్‌లో మంటలు ఒక్కసారిగా చెలరేగాయని అంటున్నారు.

### యాజమాన్యంపై..ఉద్యోగుల ఆరోపణ..

కాగా, ఆర్ఎమ్‌హెచ్‌పి కోల్ యార్డ్‌లో గత చాలరోజుల నుంచి మంటలు వస్తున్నాయని చెప్పినా, తెలిసినా ఉక్కు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. దానిమూలంగానే చిన్న మంటలు మంగళవారం ఒక్కసారిగా పెద్ద మంటలుగా మారాయని అంటున్నారు.

### సిఐఎస్ఎఫ్ ఫైర్ సిబ్బంది కొరత కూడా ఒక కారణం..

కాగా, పొదుపు చర్యల్లో భాగంగా ఉక్కు యాజమాన్యం 1300 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బంది సంఖ్యను 600కి తగ్గించివేసింది. దానివలన ఉక్కు సిఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్‌లో పూర్తిస్థాయి సిబ్బందిలేకపోవడం వలన ఎక్కడైనా ఉక్కులో అగ్నిప్రమాదం జరిగితే వెంటనే అదుపుచేయలేని ప్రమాదం పొంచి ఉందని కార్మిక నాయకులు, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎంహెచ్‌పి కోల్ యార్డ్‌లో ఒక్కసారిగా బొగ్గు నిల్వల నుండి మంటలు ఎగసిపడటానికి ఇదీ ఒక కారణంగా భావిస్తున్నారు.

### యాజమాన్యం పటిష్ట చర్యలు చేపట్టాలి..

జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఉక్కు యాజమాన్యం ఆర్ఎమ్‌హెచ్‌పి విభాగంలో అనుభవజ్ఞులైన పాత కాంట్రాక్ట్ కార్మికుల్ని తిరిగి నియమించాలని సిఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్‌ను పటిష్టం చేయాలని, అలాగే కోల్ యార్డ్‌లో మంటలు చెలరేగకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలని ఉక్కు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# జేసీఐ పతాక ఆవిష్కరణతో ఘనంగా మొదలు అయినా జేసిఐ వారోత్సవాలు

## అధ్యక్షులు జేసీ భార్గవి ప్రియా



విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

జేసీఐ వీక్ భాగంగా మంగళవారం మహా రాణిపేటలోని ప్రియాంకా విద్యోదయ హై స్కూల్ ప్రాంగణంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమంతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జేసీఐ, దాని విలువలు, నాయకత్వం, సేవ ప్రాముఖ్యతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించే శ్రావ్యమైన సెషన్ కూడా నిర్వహించబడింది. 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భానికి ప్రత్యేక అతిథులుగా జోన్ డైరెక్టర్ - లేడీ జేసీస్ హకల్య వుల్లూరి చార్టర్ ప్రెసిడెంట్, నేషనల్ ట్రైనర్ జేఎఫ్ఎం రాజేష్ కుమార్ వుట్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసిన మా అధ్యక్షురాలు జేఎఫ్ఏ భార్గవి ప్రియా వుట్టి, జేసీఐ వీక్ కోఆర్డినేటర్ జెసి మనోజ్, డే-1 కోఆర్డినేటర్ జెసి హేమ బాడే సహకరించిన సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రత్యేక కృతజ్ఞతలు జెసి ఫరూక్, ప్రియాంకా విద్యోదయ హై స్కూల్ యాజమాన్యం, సిబ్బందికి తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం జేసీఐ వీక్‌లో మరో మైలురాయిగా నిలిచింది. ఇంకా అనేక ప్రభావవంతమైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు

# విశాఖకు తలమానికం టీసీఎస్

9వ పేజీ తరువాయి ..

స్వయంగా వెళ్లి కలిసి వారిని ఒప్పించడంలో సఫలీకృతం అయ్యారు. వాస్తవానికి ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున యువత హైదరాబాద్, బెంగుళూరు వెళ్లి అక్కడ కంపెనీలలో ఉపాధి పొందుతున్నారు. వారంతా లోకేష్ కృషి చూసి ఫిదా అవుతున్నారు. ప్రముఖ కంపెనీలు విశాఖ కు వస్తే ఇక్కడ ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలతో కలిసి ఉండవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### 75 శాతం పనులు పూర్తి అయ్యాయి...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని కీలక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, పెండింగ్లో ఉన్న అన్ని కీలక మౌలిక సదుపాయాలు, ఇంటీరియర్ డిజైన్ పనులు సెప్టెంబర్ 20, 2025 నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. రుషికొండ కొండ నంబర్ 3లోని మిలీనియం టవర్స్ ఎ మరియు బి లలో టీసీఎస్ కి ప్రభుత్వం 2,08,280 చదరపు అడుగుల ఆఫీస్ స్థలాన్ని కేటాయించింది. ప్రస్తుతం దాదాపు 75% పనులు పూర్తయ్యాయి. ఏప్రిల్ 21, 2025న, ప్రభుత్వం 1,370 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న శాశ్వత క్యాంపస్ కోసం టీసీఎస్ కి 0.99 పైసలకు ఐటీ హిల్ నంబర్ 3 వద్ద 21.16 ఎకరాలను కేటాయించిన విషయం తెలిసిందే. సదరు కంపెనీ 12,000 మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇపుడు శాశ్వత భవనాలు ఏర్పడే వరకూ వేచి చూడకుండా టెంపరరీగా అద్దె భవనాల్లో టీసీఎస్ తన కార్యకలాపాలను ప్రారంభించడం విమర్శకుల నోటికి తాళం వేసింది.

### లోకేష్ రుణం తీర్చుకోలేనిది.....

విశాఖ కేంద్రంగా మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని, ఆయన రుణం తీర్చుకోలేనిదని విశాఖ ఐటీ అభివృద్ధి విభాగం వైస్ చైర్మన్ నరేష్ కుమార్ అన్నారు. కారు చవుకగా కోట్లాది విలువైన భూములను సదరు కంపెనీకి ప్రభుత్వం కట్టబెడుతుందని కొన్ని రాజకీయ పార్టీలు విమర్శించడం సరికాదన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని, అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల యువతకు మంచి ఉపాధి అవకాశాలు కలగడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మంచి ఆదాయ వనరులుగా ఈ కంపెనీలు మారుతాయని అన్నారు. లోకేష్ చేస్తున్న ఈ పని చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని కొనియాడారు.

# నగరాభివృద్ధిపై దృష్టి సారించండి

విశాఖపట్నం సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నగరాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ 4వ జోనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ జోనల్ కార్యాలయంలో 4వ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అంకిత భావంతో నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని, నగరాభివృద్ధిపై,జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. 4వ జోన్ పరిధిలో ఎన్ని అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, పనులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మంజూరైన పనులు నిర్ణీత సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ చే ఆరంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి వారి ధరావత సొమ్మును జీవీఎంసీ కి జమ చేయాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా ఇంజనీర్లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందించు తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే డ్రైన్లలో నీటి పైపులైన్లు లీకులు లేకుండా నిత్యం పర్యవేక్షణ జరపాలని, నీటి నాణ్యతను నిత్యం పరీక్షించాలన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు, సోలార్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు లపై కమిషనర్ సమీక్షించారు. జోన్ పరిధిలో ఎన్ని అనధికార కట్టడాలు గుర్తించారని వాటిపై తీసుకున్న చర్యలపై ఆరా తీస్తూ అనధికార నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేయరాదని, అలా కాకుండా నిర్లక్ష్యం వహించి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేసే అధికారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జోన్ పరిధిలోని ఖాళీ స్థలాలపై ఆరా తీస్తూ వాటి పరిరక్షణకు కృషి చేయాలని, రోడ్డు విస్తరణ పనులు ఉంటే వాటిని వెంటనే మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు. ప్లాన్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తును రెండు రోజుల కంటే ఎక్కువ కాలం తమ లాగిన్ లో ఉంచకుండా పై అధికారులకు పంపించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ లక్ష్మీని కమిషనర్ ఆదేశించారు. ఆస్తి పన్ను, నీటి చార్జీలు, అద్దెలు, ఆశీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి పన్నులు మొదలైనవి శత శాతం వసూలు చేయాలని రెవిన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పన్నులు వసూలు చాలా మందకొడిగా కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవిన్యూ అధికారులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ కొత్తగా చేయవలసిన ఆస్తి అసెస్మెంట్ లు, నీటి చార్జీలు వేసేందుకు కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని ఆస్తులను దత్త చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రాత్రి పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని కమిషనర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశించారు. జోనల్ పరిధిలో వ్యర్థాలు అధికంగా ఉండే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడవేయకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఇంటింటికి వచ్చే క్లాప్ వాహనానికి వ్యర్థాలు ప్రజలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డు సానిటరీ సెక్రటరీ లు నిత్యం ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించాలన్నారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణను పరిశీలిస్తూ రోజుకు ఒక క్లాప్ వాహనంతో సెక్రెటరీ లు పర్యవేక్షించాలన్నారు. ప్రతి వ్యాపారస్తుని వద్ద డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండాలని అలా కాకుండా వ్యర్థాలు బహిరంగంగా పడవేసిన వారిపై జరిమానాలను విధించాలన్నారు.పశువులు, వీధి కుక్కలు, పందులు నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి వాటి నియంత్రణకు కృషి చేయాలని, వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమల నియంత్రణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ నిత్యం చేపట్టాలని ఆదేశిస్తూ ప్రస్తుతం జోనల్ పరిధిలో ఎన్ని ఫాగింగ్ మిషన్లు, ఎంతమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. సెంటర్ మీడియన్ లో పచ్చదనం నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని, మొక్కలకు నీరు పోయడంతో పాటు చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమము నిత్యం చేపట్టాలని, మొక్కలకు ట్రిమ్మింగ్ నిర్వహించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కల విభాగంలో ఎంతమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని హార్టికల్చర్ అధికారి వెంకటరమణను ఆరా తీశారు. ఈ సమీక్షలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళీకృష్ణ, నర్సింగరావు, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి ,అన్నమ నాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ విల్సన్, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# ఎదురులేని దబంగ్ ఢిల్లీ కేసీ

## సీజన్లో వరుసగా నాల్గో విజయం నమోదు -45-34తో బెంగాల్ వారియర్స్‌పై గెలుపు -ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 12



విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

దబంగ్ ఢిల్లీ కేసీకి ఎదురులేదు. ప్రొ కబడ్డీ లీగ్ (పీకెఎల్) సీజన్ 12లో దబంగ్ ఢిల్లీ కేసీ వరుసగా నాల్గో విజయం సాధించింది. మంగళవారం విశాఖపట్నంలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన పీకెఎల్ 12 లీగ్ మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్‌పై దబంగ్ ఢిల్లీ 45-34తో గెలుపొందింది. దబంగ్ ఢిల్లీ కేసీ తరఫున రెయిడర్ ఆషు మాలిక్ (16 పాయింట్లు), అజింక్య పవార్ (8 పాయింట్లు), నీరజ్ నర్వాల్ (6 పాయింట్లు) రాణించారు. బెంగాల్ వారియర్స్ నుంచి రెయిడర్ దేవాంక్ (12 పాయింట్లు) సూపర్ టెన్ షో, విశ్వాస్ (9 పాయింట్లు) మెరిసినా.. డిఫెండర్లు అంచనాలు అందుకోలేదు. పీకెఎల్12లో దబంగ్ ఢిల్లీ కేసీకి ఇది నాలుగు మ్యాచుల్లో నాల్గో విజయం కాగా.. బెంగాల్ వారియర్స్ నాలుగు మ్యాచుల్లో మూడో ఓటమి చవిచూసింది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో దబంగ్ ఢిల్లీ కేసీ అగ్రస్థానానికి ఎగబాకింది. ద్వితీయార్థంలో బెంగాల్ వారియర్స్ ఆట మెరుగైనా.. దబంగ్ ఢిల్లీ కేసీ డీలా పడలేదు. దేవాంక్‌కు మరో రెయిడర్ విశ్వాస్ జత కలవటంతో బెంగాల్ వారియర్స్ కూతకెళ్లి వరుస రెయిడ్లలో పాయింట్లు సాధించింది. దేవాంక్, విశ్వాస్ విఫలమైతే.. బెంగాల్ వారియర్స్‌కు పాయింట్లు సాధించే మరో రెయిడర్ కరువయ్యాడు. సెకండ్‌హాఫ్‌లో మరోసారి బెంగాల్ వారియర్స్‌ను ఆలౌట్ చేసిన దబంగ్ ఢిల్లీ కేసీ 45-34తో 11 పాయింట్ల తేడాతో గెలుపొందింది. ద్వితీయార్థంలో బెంగాల్ వారియర్స్ 20 పాయింట్లు సాధించగా, దబంగ్ ఢిల్లీ కేసీ 22 పాయింట్లు గెల్చుకుంది.

# ప్రధాన జంక్షన్లు, రోడ్లను పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దండి..

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



విశాఖ నగరంలో త్వరలో జరుగనున్న ప్రధాన సమ్మిట్లు, ఐఎఫ్ఆర్ కార్యక్రమాలకు విశాఖ నగరం వేదిక కానున్నందున నగరాన్ని పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ 8వ వార్డు పరిధిలోని ఋషికొండ, టిటిడి దేవాలయం వరకు ఉన్న సెంటర్ మీడియన్, రోడ్లను, ఫుట్పాతులను ఏపీజీబీసీ - ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ నాగేంద్ర, జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర్ రావు, ఆర్కిటెక్ట్ సత్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో పలు సమ్మెట్లు, ఐఎఫ్ఆర్ తదితర కార్యక్రమాలు త్వరలో జరుగునున్న నేపథ్యంలో ప్రధాన జంక్షన్ లను, రోడ్లను, సెంటర్ మీడియన్లను పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టాలని డిడిహెచ్ దామోదర్ ను ఆదేశించారు. ఋషికొండ నుండి 1 గ్రాండ్ వరకు అలాగే టిటిడి దేవస్థానం మొదలైన చోట్ల ఉన్న ప్రధాన రోడ్డులోని సెంటర్ మీడియన్, ఫుట్పాతులు మొదలైనవి కమిషనర్ పరిశీలించి ఐఎఫ్ఆర్, సమ్మిట్లకు దేశ విదేశాల నుండి ప్రతినిధులు నగరానికి వస్తారని అందుకు గ్రీన్ బెల్ట్ లు, సెంటర్ మీడియన్లు, రోడ్లు, ప్రధాన జంక్షన్లు పచ్చదనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగరంలో రెండు రోజులు సంయుక్తంగా ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి అవసరమగు ప్రణాళికలు సిద్ధం చేసి వారం రోజులలో నివేదికను సమర్పించాలని ఏపీజీబీసీ - ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ నాగేంద్ర, జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదర్ రావు, ఆర్కిటెక్ట్ సత్య లకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఋషికొండ జంక్షన్ బీచ్ రోడ్ లో ఉన్న టీ టైం వద్ద ఉన్న వ్యర్థాలను కమిషనర్ గమనించి ఆ వ్యర్థాలను టీ టైం నిర్వాహకులచే తొలగింప చేసి ఇకపై వ్యర్థాలు ఉంటే వ్యాపార లైసెన్స్ రద్దుచేసి, షాపును తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఫుట్ పాత్లపై వ్యర్థాలను గమనించి సంబంధిత వార్డు శానిటరీ సెక్రటరీని ఆరా తీస్తూ, నిత్యం వార్డులో పర్యటిస్తూ, రోజు ఉదయాన్నే పారిశుధ్య కార్మికుల హాజరు నమోదు తప్పనిసరిగా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమెకు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ ఎన్ .కిషోర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, హార్టికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీవీపీలో అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్

విశాఖపట్నం సెప్టెంబర్ 9 ప్రభాత వార్త




క్వాంటం టెక్నాలజీల అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఆవిష్కరణలు పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి రూపొందించిన అగ్రగామి కార్యక్రమం అమరావతి క్వాంటం వ్యాలీను కొమ్మాదిలోని గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.బాల కోటేశ్వర రావు, డేటా సైన్స్ డాక్టర్ వై.అనురాధ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆ కళాశాలలో జరిగిన హాకథాన్ పోస్టర్ ఆవిష్కారం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక హాకథాన్ క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, అనుబంధ రంగాలలో యువ మేధావులను ప్రేరేపించడానికి విద్యా శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభమైందని చెప్పారు. అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ పోటీల రీజనల్ రౌండ్ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకి చెందిన విద్యార్థులు కోసం రీజినల్ సెంటర్‌గా తమ గాయత్రీ కళాశాలను ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం 35 జట్లు ఈ మూడు తీర జిల్లాల నుండి పాల్గొంటూ, ఏపీఎస్సిహెచ్ఈ అందించిన 10 సమస్యా ప్రకటనలపై పనిచేస్తాయన్నారు. ఈ పోటీలలో ప్రతి సమస్యకు ఒక విజేత, ఒక రన్నరప్ చొప్పున 10 మంది విజేతలు 10 మంది రన్నరప్‌లు ఎంపిక చేయబడతారన్నారు. వీరిని పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలతో కూడిన జడ్జింగ్ ప్యానెల్ ఎంపిక చేస్తుందన్నారు. ఈ హాకథాన్ ఆరంభోత్సవానికి ఆంధ్ర విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి. రాజశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసున్నారన్నారు. కార్యక్రమం బుధవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుందని, అనంతరం ప్రాజెక్ట్ ప్రజెంటేషన్లు, జడ్జింగ్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో వారెంట్ నిందితుడు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)




ఓ కేసులో అరెస్టై బెయిల్ పై బయటకు వచ్చి ఏడాది న్నర కాలంగా కోర్టుకు హాజరుకాని వారెంటి నిందితుడిని మహారాణిపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో పోక్సో కేసులో అరెస్టు అయిన షేక్ అబ్దుల్ కలాం సుమారు 1 సంవత్సరం 06 నెలలుగా సంబంధిత కోర్టుకి హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. దీంతో కోర్టు అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అతనిని పట్టుకోవటం కోసం స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయగా హైదరాబాద్ బోయినపల్లి , గుత్తి అనంతపూర్ జిల్లాలకు ఆ టీమ్స్ వెళ్లాయి. మొబైల్ ఫోన్ కూడా ఉపయోగించకూడా తప్పించుకు తిరుగుతున్న పోక్సో ముద్దాయిని ఎట్టకేలకు ఎంతో శ్రమించి చాకచక్యంగా పట్టుకున్నారు. మహారాణిపేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కర్రతో దాడి చేసిన ఇద్దరు అరెస్టు

(విశాఖ క్రైమ్- ప్రభాత వార్త)

రాత్రి పూట కర్రతో దాడి చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 8న బాబు కాలనీ, జ్ఞానపురం ప్రాంతానికి చెందిన దేవర కళ్యాణ్ అలియాస్ గొల్ల, అతని స్నేహితుడు దుర్గ ప్రసాద్ అలియాస్ పులి, ఒక ఇంటికి వెళ్లి తలుపు కొట్టారు. ఇంట్లో వాళ్ళు బయపడి ఇంటి ఓనర్స్ అయిన పిల్ల పూర్ణ సాయి నారాయణకి ఫోన్ చేసి చెప్పగా, అతను తన తండ్రీ శ్రీనివాసరావుతో ఆ ఇంటి వద్దకు వచ్చారు. వెంటనే వారిద్దరూ ఓనర్లను కర్రలతో కొట్టి గాయపరిచి పారిపోయారు. ఈ మేరకు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వారిద్దరిని అరెస్టు చేశారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# యుద్ధ ప్రాదిపదికన గెడ్డల్లో వ్యర్థాలను తొలగించండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



నగరంలో వర్షాలు పడు తున్నందున గెడ్డల్లో, కాలువలలో వ్యర్థాలు పేరుకు పోయి అడ్డంకులు ఏర్పడుతున్నందున యుద్ధ ప్రాదిపదికన వ్యర్థాలను తొలగించి తరలించాలని జీవీఎంసీ కమి షనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జీవీఎంసీ 3వ జోన్ 16వ వార్డులలోని ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకుని ఉన్న ప్రధాన గెడ్డను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున గెడ్డలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నాయని వెంటనే నియంత్రణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకొని ఉన్న ప్రధాన గెడ్డలో అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ప్రధాన రోడ్డు అంతర్భాగంలో అడ్డంకులు ఏర్పడినందున వాటిని గమనించి జెట్ మిషన్ తో, జెసిబిలతో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగింపజేశారు. గెడ్డల్లో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడకుండా స్టీల్ మెస్సును వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు. అలాగే నగరంలో ఎన్ని గెడ్డలు ఉన్నాయని ఆరా తీస్తూ, అవసరమైన ప్రతి చోట గెడ్డకు అడ్డంగా స్టీల్ మెస్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించాలని జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్ ను ఆదేశించారు. నిత్యం ప్రధాన రోడ్లలో స్లీపింగ్ మిషన్‌తో రోడ్లను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు. సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వ్యాపార తోపుడు బండి కింద వ్యర్థాలు అధికంగా ఉన్నందున వార్డు శానిటరీ కార్యదర్శిని పరిశుభ్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆరా తీస్తూ, ఆ వ్యాపారస్తులకు జరిమానా విధించమని కార్యదర్శికి ఆదేశించారు. అలాగే ఆమె పరిధిలో ఎన్ని వాహనాలు, ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారి హాజరు మొదలైన వివరాలను చూపించాలని ఆదేశించగా ఆమె తగిన వివరాలు చూపించనందున ఆమెకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం అపోలో ఫార్మసీ సమీపంలో గ్రీన్ బెల్ట్ లో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుపోయి ఉన్నందున హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకిని ఆరా తీస్తూ నిత్యం గ్రీన్ బెల్ట్ లు సెంటర్ మీడియన్ లు పరిశుభ్రంగా పచ్చదనంతో నిండి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ, గంగాధర్, సుధాకర్, ఏ ఎం ఓ హెచ్ బి.ప్రసాద్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి, సహాయక ఇంజనీరు రహీం తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, CHANDINI CHOUBEY D/O MAHENDRA KUMAR CHOUBEY previously called KUMARI CHANDINI CHOUBEY R/O FNO.203, D NAVYA NEW LIFE CONSTRUCTIONS, SHEELANAGAR, VIZAG now changed my name from KUMARI CHANDINI CHOUBEY to CHANDINI CHOUBEY. Henceforth I will be called as CHANDINI CHOUBEY for all purposes.
(Ro.No. 22070)

★ I, BADIREDDI GOWRINAIDU S/O BADIREDDI SURYANARAYANA previously called GOWRI NAIDU BADIREDDY R/O 2-21, GANIVADA, L.KOTA, VIZIANAGARAM, now changed my name from GOWRI NAIDU BADIREDDY to BADIREDDI GOWRINAIDU. Henceforth I will be called as BADIREDDI GOWRINAIDU for all purposes.
(Ro.No. 22061)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బ్యాంకు లావాదేవీలపై అవగాహన అవసరం



మాధవధార, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ప్రజలంతా బ్యాంకు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, డిపాజిట్‌ఖతాల గురించి తెలుసుకోవాలని, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మింది ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ వర్మ అన్నారు. గాజువాక విజ్ఞాన్స్ హైస్కూల్‌లో జరిగిన రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌కు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని బ్యాంకింగ్ రంగ సేవల్లో ఇటీవల కాలంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని, ఖాతాదారులు నగదు రహిత లావా దేవీలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని, బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలన్నారు. విద్యార్థి దశ నుంచే డిపాజిట్ ఖాతాలతో అదనపు ప్రయోజనాలు, సైబర్ క్రైమ్స్‌కి గురి కాకుండా ఏలా ఉండాలి అనేది ప్రతి విద్యార్థి అవగాహనా కలిగి ఉండాలన్నారు. వయోవృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం, రిజర్వ్ బ్యాంక్ ఇటీవలే కలిపించిన సదుపాయాలు గురుంచి అవగాహన కల్పించారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ డైరెక్టర్ వి.ఆంజనేయులు,మేనేజర్ వి.అశోక్ కుమార్,రిసోర్స్ పర్సన్లు హరి,బాలకృష్ణ,ట్రైనర్లు అల్యాణ,దీపక్ ఉన్నారు.

## 1.50 లక్షల మందికి సురక్షిత డ్రైవింగ్ కేంద్రం ద్వారా అవగాహన కల్పించాం..

### రవాణా శాఖ ఇన్చార్జి డిటిసి జయ ప్రకాష్




మాధవధార, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

1.50 లక్షల మందికి పైగా చోదకులకు సురక్షిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ద్వారా రోడ్డు భద్రత నిబంధనల పట్ల అవగాహన కల్పించామని రవాణా శాఖ ఇన్చార్జ్ డిటిసి జయప్రకాష్ పేర్కొన్నారు. హొండా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సురక్షిత డ్రైవింగ్ అవగాహన కేంద్రం ఐదో వార్షికోత్సవం అత్యంత వైభవంగా రవాణా శాఖలో నిర్వహించారు. డిటిసి మాట్లాడుతూ 2020లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఎల్ఎల్ఆర్ పరీక్షకు వచ్చే చోదకులకు ముందుగానే రహదారి నిబంధనల అవగాహన కల్పించి, అనంతరం పరీక్షలో హాజరయ్యేలా, ఎక్కువ శాతం ఉత్తీర్ణుల అయ్యేలా చర్యలు తీసుకున్నామని డిటిసి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్టీవో దేవి, వెహికల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, బుజ్జి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుడికి ఉపాధి సామాగ్రి అందజేత

### 41వ వార్డు కార్పొరేటర్ పూర్ణిమ దాతృత్వం



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 41వ వార్డులో ఉన్న ఎర్రశ్రీను గత కొద్ది కాలంగా సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నామని 41వ వార్డు కార్పొరేటర్ కోడి గుడ్ల పూర్ణిమ, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్‌ని ఆశ్రయించారు. ఆయనకు సొంతగా పనిచేసుకొనుటకు నూతన వెల్డింగ్ మెషిన్ కొనుగోలు చేసి అందించడం జరిగింది. కష్ట కాలంలో తనను ఆదుకున్నందుకు కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేళాంగిణి రావు, పాత్రపల్లి సునీల్, ఈశ్వరి దేవి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## వర్షానికి కొట్టుకుపోయిన అనంతవరం అలోపాలో గెడ్డ అప్రోచ్ రోడ్డు

పద్మనాభం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త


నడచి వెళ్ళడానికి కూడా ప్రమాదంగా మారింది

మండలంలో అనంతవరం, గందవరం గ్రామాల మధ్య ఉన్న అలోపాలో గెడ్డ అప్రోచ్ రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకు పోయింది. దీంతో గందవరం గ్రామ ప్రజలు అనేక అవస్థలు పడు తున్నారు. అయితే ఈ గెడ్డపై సుమారు 43 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి గత సంవత్సరం అక్టోబరులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. అయితే రాకపోకలు సాగడానికి దీని పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక అప్రోచ్ రోడ్డు వర్షాలకు పూర్తిగా ధ్వంసమైంది. నిధులు విడుదలకావు, కల్వర్టు పూర్తి కాదు. తమకు ఇబ్బందులు తప్పవని రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కల్వర్టును మర్చిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ కల్వర్టును పూర్తి చేసి ఇబ్బందులు తప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏపీ టీచర్ ఫెడరేషన్ నిరసన వారం పోస్టర్ ఆవిష్కరణ

### వారం రోజుల పాటు వివిధ రూపాలలో నిరసన




మాధవధార, సెప్టెంబరు 9, ప్రభాతవార్త

ఏపీ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు సెప్టెం బర్ 11నుంచి 19వరకు ఉపాధ్యాయుల సమస్య లపై నిరసన చేయనున్నట్లు విశాఖ జిల్లా ఏపీటిఎఫ్ అధ్యక్షులు కరుణాకర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఏపీటిఎఫ్ కార్యాలయం లో నిరసన వారం పోస్టర్ ఆవిష్కరించారు. పెండింగులో ఉన్న డిఏలు, సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్సి ప్రకటించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పరిమితిని 25లక్షలకు పెంచాలని నిరసన వారాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు కోతపెటే వైఖరిని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తోందని తక్షణమే డిమాండ్లు పరిష్కారం కోరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన,మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శన,ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేత, సీఎం, సిఎస్‌లకు వాట్సాప్, ఇమెయిల్ ద్వారా వినతి అందజేయ నున్నట్లు ప్రకటించారు. ఏపీటిఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ రామకృష్ణరావు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఆరిలోవ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు గాంధీనగర్ కమిటీ హాల్‌లో ప్రధానమంత్రి టీబీ ముక్త భరత్ ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని బీపీ, షుగర్, ఇతర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, స్థానిక సంఘం అధ్యక్షులు క్యాటరింగ్ రాజు, ప్రధాన కార్యదర్శి కందూరి కృష్ణ, హెల్త్ సూపర్వైజర్లు సూర్యనారాయణ, లక్ష్మీ పాల్గొన్నారు.

## విశాఖలో19న రణభేరి బైక్ జాత కార్యక్రమంను విజయవంతం చేయాలి..

పద్మనాభం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త





ఉపాధ్యాయుల సమస్యలపై విశాఖపట్నంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహించనున్న రణభేరి బైక్ జాత కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ కోరారు. మంగళవారం మద్దిగ్రామం, రెడ్డిపల్లి, పొట్నూరు, బి.తాళ్లవలస, రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రణభేరి జాతతో సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ నెల 25న చలో విజయ వాడ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎంవివిఎస్ రెడ్డి, కార్యదర్శి సంజయబాబు,నాయకులు కోలా సన్యాసిరావు, చంటిబాబు, పాల్గొన్నారు.

## ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొన్న ద్విచక్ర వాహనం

### ప్రమాదంలో ఇద్దరు మృతి

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బిఆర్‌టిఎస్ ముడసర్లోవ రోడ్డులో మంగళవారం ఎదురుగా వస్తున్న వ్యాన్‌ని ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకృష్ణపురంకు చెందిన గుడ్ల గోవిందరాజు (34) మరో యువకుడు రొంపల్లి హరీష్ (28) ద్విచక్ర వాహనంపై వెళ్తూ హనుమంతువాక నుండి సింహాచలం వెళ్తున్న మినీ లారీ (వ్యాన్)ను అతివేగంగా ఎదురుగా వెళ్లి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలై మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం చూసిన వాహనదారులు, స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ ఆస్పత్రికి తరలించారు. ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై వై కృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

## యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన క్రికెటర్ కోన శ్రీకర్ భరత్




ఆరిలోవ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మెడికవర్ ఆసుపత్రిలో యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ కార్యక్రమాన్ని ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ ప్రారంభించారు. అనంతరం క్రికెటర్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని, అత్యాధునిక వైద్య పరీక్షల ద్వారా వాటిని చాలా కాలం ముందుగానే గుర్తించవచ్చునన్నారు. అటువంటి ముందస్తు పరీక్షల కోసమే మెడికల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నరన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గుండుకు సంబంధించిన అత్యాధునిక ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. మెడికవర్ చైల్డ్ అండ్ ఉమెన్ హాస్పిటల్, మెడికల్ సూపరిండెండెంట్ అండ్ కన్సల్టెంట్ అనస్తీసియస్ట్ డా.ఎం.సృజనా దేవి మాట్లాడుతూ మనుషులు ఆరోగ్యం బయటకు అంత బాగానే ఉన్నప్పటికీ శరీరం లోపల ఎలా ఉందో తెలుసుకునేందుకు అత్యాధునిక వైద్య పరీక్షలు బాగా ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం యువతలో లైఫ్ స్టైల్ సమస్యలు అధికమవుతున్నాయని, హృదయ సంబంధిత వ్యాధులను అరికట్టాలంటే ఆరోగ్యంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హేమంత్ బెహరా, హాస్పిటల్స్ సిబిఓ మహేష్ దేగ్లూరకర్, సెంట్రల్ హెడ్ డా.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో కమిటీలు నిర్మాణం పూర్తి చేయాలి..

### వార్డులో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేయాలి..కెకె రాజు



విశాఖపట్నం,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

విశాఖ జిల్లా వైసీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి 14 ,24,25 వార్డులకు సంబంధించిన లుకార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఆయా వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కె.కె రాజు మాట్లాడుతూ మీ వార్డులో ఉన్న కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు సమన్వయంతో కలిసి త్వరితగతిన వార్డు స్థాయి కమిటి నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజలు తరుపున పోరాటం చేసినపుడే నిజమైన నాయకుడిగా ప్రజలు గుర్తిస్తారని 2024 ఎన్నికల ముందు టీడీపీ, బిజెపి, జనసేన ఒక కూటమిగా ఏర్పడి అనేక మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్న తీరును ఎండగడుతూ వార్డు స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. మనం అధికారం కోల్పోయిన వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మన నాయకుడు అని వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి విషయంలో అద్భుతమైన పాలన అందించారు కాబట్టే మనం అందరం ప్రజల్లో తలెత్తుకొని తిరగ గలిగే స్థాయి వచ్చిందని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం విఫలం చెంది ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు కాబట్టే "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ "కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మ రెడ్డి, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్‌లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్కింధపురిలో ట్విస్టులు అదిరిపోతాయి

### హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ -ప్రతి సన్నివేశం గూస్ బంప్స్ రప్పిస్తాయి

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



టాలెంటెడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ విశాఖలోని ఒక ప్రైవేటు హోటల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ అంటే నాకు ఎంతో ఇష్టమైన ప్రదేశం.. కూల్ సిటీ.. డెవలపడ్ సిటీ అందరికి ఇష్టమైన విశాఖకు వచ్చి ప్రమోట్ చేయడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ కంటెంట్ మీద చాలా నమ్మకం ఉందనీ చాలా హారర్ సినిమాలు చూస్తుంటారు. కానీ కిష్కింధపురి చాలా ప్రత్యేకం అన్నారు. ఇప్పటివరకు ఇలాంటి హారర్ సినిమా రాలేదు. కాన్సెప్ట్ మీద చాలా నమ్మకంగా ఉన్నాము. ట్విస్టులు, షాక్ ఫ్యాక్టర్స్ చాలా ఉన్నాయి ఈ సినిమాలో అన్నారు.. మాకు మిరాయ్ తో పోటీ లేదు. ముందు మేమే రిలీజ్ డేట్ ముందు ఇచ్చాం. సినిమా బాగుంటే తెలుగు ప్రేక్షకులు అన్ని సినిమాల్ని హిట్ చేస్తారన్నారు. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యాను. ఈ సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా నిర్మాత సాహు గారు నిర్మించారనీ. నిజమైన హంటింగ్ హౌస్‌లో దీన్ని సూట్ చేసామని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ చాలా డిఫరెంట్ ఎక్స్పీరియన్స్. విజువల్ ఎఫెక్ట్స్ చాలా అద్భుతం గా వచ్చాయనీ. ఆడియన్స్ ఒక బెస్ట్ హారర్ సినిమాని ఎక్స్పీరియన్స్ చేయబోతున్నారన్నారు. దర్శకుడు కౌశిక్ పెగల్పాటి మాట్లాడుతూ ఈ సినిమాలో హారర్ ఎలిమెంట్స్ చాలా అద్భుతంగా ఉంటాయనీ 'కిష్కింధపురి' తెలుగు బెస్ట్ హారర్ సినిమాల్లో ఒకటిగా నిలుస్తుంది. మీ అంచనాలను అందుకుంటుందన్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అద్భుతంగా నటించారని నేను ఏదైతే కథ అనుకున్నాను దానికి మంచి అవుట్ అవుతుందని కచ్చితంగా ఈ చిత్రం బ్లాక్ బాస్టర్‌గా నిలవపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖలో 19న రణభేరి బైక్ జాత కార్యక్రమంను విజయవంతం చేయాలి..

పద్మనాభం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యలపై విశాఖపట్నంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహిం చనున్న రణభేరి బైక్ జాత కార్యక్రమంను విజయ వంతం చేయాలని జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ కోరారు. మంగళవారం మద్దిగ్రామం, రెడ్డిపల్లి, పొట్నూరు, బి.తాళ్లవలస, రేవిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను చేపట్టారు. ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రణభేరి జాతతో సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ నెల 25న చలో విజయ వాడ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షుడు ఎంవివిఎస్ రెడ్డి, కార్యదర్శి సంజయబాబు, నాయకులు కోలా సన్యాసిరావు, చంటిబాబు, పాల్గొన్నారు.

## సిద్ధాంజనేయునికి సింధూర అర్చన



విశాఖపట్నం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యానగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామివారికి ఆలయఅర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ప్రత్యేక పూజలు సింధూర అర్చన చేశారు అనంతరం ధూప దీప నైవేద్యం మంత్రపుష్పములు సమర్పించారు. సన్నిధిలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, స్థానికులు, పరిసర ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త




ఆరిలోవ దీనదయాళపురంలో ఉన్న ప్రభుత్వ బాలుర నూతన అదనపు భవనాన్ని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు, బాలల సంక్షేమానికి పెద్దపీఠం వేస్తుందని, ఈ అదనపు భవనం రూ.60 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టారని, భవంతిలో ఉన్న 12 గదులతో వసతిగృహం నిర్వహణ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు తెలిసి తెలియని వయసులో ఏదో ఒక ప్రభావం వల్ల గాని, లేదా చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలు వల్ల గాని ఏదైనా తప్పు జరిగితే ఆ పిల్లలని పూర్తిగా జైల్లో ఉంచకుండా ఇలాంటి వసతి గృహంలో ఉంచి వారికి విద్య బుద్ధులు నేర్పించి వారిని పరివర్తన చెందే విధంగా మార్పును తీసుకొని వచ్చి సమాజంలో పెడితే మంచి పౌరులుగా జీవిస్తారని తెలిపారు. పిల్లలందరూ చదువుకొని సత్ప్రవర్తనతో బయటికి రావాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత, 10వ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, ఒమ్మి సన్యాసిరావు, పాత్రికొండ ధర్మారావు, ఒమ్మి అప్పలరాజు, యల్లమిల్లి సురేష్, ప్రభుత్వ బాలుర ప్రత్యేక గృహం సూపరిండెంట్లు అన్నాజీ, షణ్ముఖరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 105 వినతులు

### - జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభా గాలకు కలిపి 105 విన తులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 105 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 12, 4వ జోన్ కు 15, 5వ జోన్ కు 19, 6వ జోనుకు 14, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 57, ఇంజినీరింగు విభాగమునకు 14, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీలు– కె .వెంకటేశ్వరరావు రామ్మోహన్, మధుసూదనరావు, యుసిడి – డిపిఓలు విజయశంకర్, శాంతి కుమారి, ఏసీపీ లు, సివిఒ డా. ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/9/2025 11:07 PM Page 1






# ఆటో కార్మికులు సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన కార్యక్రమం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**

రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మిక సమస్యల పైన వివిధ రూపాల్లో ఆటో కార్మికులు నిరసన తెలియజేస్తున్న సందర్భంగా రాష్ట్ర ఆటో యూనియన్ ఫెడరేషన్ పిలుపుమేరకు ఎలమంచిలి డివిజన్ ఆటో కార్మికులు పట్టణములో వంటావార్పు చేశారు. భారీ ఎత్తున మెయిన్ రోడ్డు పై ర్యాలీ చేసి అనంతరం డిప్యూటీ తాసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో మోటార్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గని శెట్టి ఏసుదాసు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఉచిత బస్సు ప్రయాణం తో ఆటో కార్మికుల జీవితాలు దుర్భరమయ్యే అని వారిని ఆదుకొని సంవత్సరానికి కనీసం 30 వేల రూపాయలు ఇవ్వాలని, ఆదేవిధంగా వారికి సమగ్ర చట్టం చేసి ఆదుకోవాలని ఆటో స్పేర్ పార్ట్శ్ ఇతర వీడి భాగాల పైన ఉన్నటువంటి ట్యాక్స్ తగ్గించాలని ,వారికి పెట్రోల్ ,డీజిల్ ధరలు తగ్గించి ఆదుకోవాలని ఏసుదాస్ డిమాండ్ చేశారు. అనంతరం ఉత్తరాంధ్ర జనసేన నాయకులు సుందరపు సతీష్ కుమార్ కి ఆటో కార్మి సమస్యల పైన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఆటో కార్మికుల వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమిల్లి నాగేశ్వరరావు( నాగు) మండల ఆటో యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు కొటారు తాతాజీరావు, బంగారు అప్పలనాయుడు, పట్టణంలోనూ మున్సిపాలిటీ పరిధిలో గల స్టాండ్ అధ్యక్షులు




మాణిక్యాలరావు, పిల్ల రాము లచ్చ బాబు ఎలమంచిలి డివిజన్ లో ఉన్న అన్ని ఆటో స్టాండ్ అధ్యక్షులు నాయకులు కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలను తనిఖీ అవగాహన.!

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



మండలంలోని దొంకాడ, కొత్తూరు సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలను ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రాల వద్ద నిల్వ ఉన్న యూరియా ఎరువులకు సంబంధించిన నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు రైతులతో యూరియా వాడకానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అవసరమైన మేరకు రైతులకు ఎరువులను నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలని, వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఎరువులు పంపిణీకి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు పై వీఆర్వో, మహిళా పోలీసులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తో కలిసి చర్చించారు. ఎక్కడ అవకతవకలు జరిగిన క్షమించేది లేదని హెచ్చరించారు. రైతులు ఎరువుల వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు, పంచాయతీ, రెవిన్యూ కార్యదర్శులు ఉన్నారు.

## అరుదైన ఆపరేషన్.. కాలులో కణత కాయి తొలగింపు..

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**





నక్కపల్లి 50 పడకల ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆర్థోవైద్యులు రవికిరణ్ అరుదైన చికిత్స చేసి కాలులో ఉన్న కణత కాయని తొలగించారు. మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన తుమ్మల రాజారావు (75) సంవత్సరాలు వయసులో తన కాళ్లలోకణత కాయి ఉన్నట్లు గుర్తించి వైద్యులు డాక్టర్ రవికిరణ్ ను కలిశారు. వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స చేయాలని నిర్ధారణకు వచ్చారు. ఆ మేరకు ఆసుపత్రిలో చేరిన రాజారావు కు మంగళవారం డాక్టర్ రవి కిరణ్ ఆపరేషన్ చేసి కేజీన్నర కణత కాయని తొలగించారు. ఎంతో ధైర్యంతో సాహసించి ఇటువంటి అరుదైన వైద్యం చేసిన డాక్టర్ రవికిరణ్ కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వర్గాలు, సూపరింటెండెంట్ శిరీష తోపాటు ఆసుపత్రి నిర్వహణ బాధ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు అభినందించారు.

## ఎరువులు దుకాణాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి సత్యనారాయణ

**గొలుగొండ ఆగస్టు 9, (ప్రభాతవార్త)**



మండల పరిధిలో రైతు సేవా కేంద్రాలు... ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తహశీల్దార్ శ్రీనివాసరావు ఇన్చార్జి ఎంపిడిఓ బి బాబూరావు అన్నారు. ఏటి గైరంపేట, చీడిగుమ్మల, కొత్త ఎల్లవరం, జప్తిమదీపేట తో పాటు పలు సచివాలయాల్లో అధికారి రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఏదు ప్రైవేట్ ఎరువుల దుకాణాలు ఉండగా వాటన్నిటిలో యూరియా తోపాటు మిగతా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే గుర్తించిన రైతు సేవా కేంద్రాలు వద్ద కూడా యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు. కృత్రిమ కొరత కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతులు నమ్మవద్దని ప్రభుత్వం ఇప్పటికే అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసిందని, మరికొంత యూరియా ఈ నెల 11 12 తేదీల్లో సేవా కేంద్రాలకు సరఫరా జరుగుతుందని అన్నారు. 40 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరగా ఇంకా 14 మెట్రిక్ యూరియానిలో ఉన్నాయని ఏవో సుధారాణి తెలిపారు. ఏటి గైరంపేటలో ఒక ప్రైవేటు దుకాణంలో 300 బస్తాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క ఫిర్యాదు నమోదైన సంబంధిత దుకాణదారులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతి సాగు రైతుకి యూరియా సమృద్ధిగా అందుతుందని ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిడిజాన రామకృష్ణ, కమిటీరెడ్డి గోవింద, పంచాయతీ కార్యదర్శులు సతీష్, వ్యవసాయ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక బయ్యవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**ఎలమంచిలి,సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



మండలంలోని నీ పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏటికొప్పాక ఎలమంచిలి బయ్యవరం గ్రామాలలో నిర్వహించారు. ముఖ్యంగా యూరియా ఎరువు పైన అవగాహన కల్పిస్తూ ,యూరియా కొరత లేదు అని రైతులందరికీ అవగాహన కల్పించారు. ఏలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులు జ్యోత్స్న మాట్లాడుతూ నానో యూరియా ఎక్కువగా వాడవలసినదిగా రైతు సోదరులందరికీ దాని యొక్క ప్రాముఖ్యత వివరించారు .మండలంలో రానున్న మూడు రోజుల్లో 50 మెట్రిక్ టన్నులు అంటే సుమారుగా 1000 యూరియా బస్తాలు మండల కేంద్రానికి అలాగే చుట్టుపక్కల గ్రామాలలో యూరియా అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ అధికారి మోహనరావు తెలిపారు. రైతులు దఫదఫాలుగా యూరియా ఎరువు వేసుకోవాలని ఎక్కువ మొత్తంలో వాడినట్లయితే పురుగులు తెగులు బెడద ఎక్కువగా ఉంటుందని పొటాషియంపొటాష్ ఎరువు వేసుకున్నట్లయితే పురుగు తెగులు ఉదృత తగ్గుతుందని తెలియజేశారు.రైతు సోదరులు ఎవరు యూరియా దొరకదని ఎటువంటి ఆవేదన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ రైతులతో పాటు వ్యవసాయ సంచాలు వ్యవసాయ వ్యవసాయ సహాయకులు అరుణ పాల్గొన్నారు.

## సాగులో ఇకపై డ్రోన్ సేవలు..

- 9 లక్షల 80 వేలతో అయ్యప్ప గ్రూప్ కొనుగోలు

**గొలుగొండ ఆగస్టు 9, (ప్రభాతవార్త)**



రైతులు సాగు చేసే పంటలపై వ్యాప్తి చెందే చీడపీడలను తరిమికొట్టేందుకు ఇకపై డ్రోన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధారాణి తెలిపారు. మండలానికి నూతనంగా మంజూరైన డ్రోన్ ను అయ్యప్ప డ్రోన్స్ సంఘం కు మంగళవారం అందజేశారు. గ్రూప్ సభ్యులు ఎందుకు సహకరించారని అయ్యప్ప డ్రోన్ గ్రూపుగా ఏర్పడి డ్రోన్ కొనుగోలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగును ప్రోత్సహించేందుకు 780000 సబ్సిడీతో రెండు లక్షల సంఘం వాటాగా సభ్యులు చెల్లించగా ఈ డ్రోన్ మంజూరు చేసింది అన్నారు. సబ్సిడీ మొత్తం పూర్తిగా బ్యాంకు రుణ సదుపాయంగా ప్రస్తుతం అందజేశామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులను కోరారు. కార్యక్రమంలో స్థానిక బ్యాంక్ మేనేజర్, తహసిల్దార్ పి శ్రీనివాసరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఆడిగర్ల అప్పలనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నానిబాబులు, గెద్దం నానాజీ, అయ్యప్ప డ్రోన్ సంఘం అధ్యక్షుడు రాయపురెడ్డి మురళీధర్ సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## విలియం కేరిని సత్కరించిన పాస్టర్ల సంఘం

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా పాయకరావుపేట పట్టణ , మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వల్లా విలియం కేరిని ప్రత్యేక ప్రార్థన అనంతరం ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ లో ఎంతో కష్టపడి కార్యకర్త నుండి ఈ స్థాయికి రావడానికి సహకరించినటువంటి రాష్ట్ర హోం వంగలపూడి అనితకి ఈ సందర్భంగా పాస్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గృహ నిర్బంధంలో మండల వైసీపీ నాయకులు

**గొలుగొండ ఆగస్టు 9, (ప్రభాతవార్త)**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన అన్నదాత పోరుబాట కార్యక్రమంలో పాల్గొనకుండా జిల్లా ఎస్సీ విభాగ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాతను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. వీరితోపాటు మండల వైయస్ ఆర్ సి పి నాయకులను వారి ఇళ్ల వద్దే నిర్బంధించి కట్టడి చేశారు. యూరియా కొత్త పై రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో చేపట్టే రైతు పోరుబాట కార్యక్రమంలో పాల్గొనకుండా నాయకులనంత నిర్బంధించడంతో మండలం నుంచి కొన్ని గ్రామాల నుండి మాత్రమే ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## ప్రధానోపాధ్యాయులు పద్మజకు ఘనంగా సన్మానం

**గొలుగొండ ఆగస్టు 9, (ప్రభాతవార్త)**



రావణాపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన పద్మజా దంపతులను ను ఎంఈఓ సత్యనారాయణ పి ఆర్ టి యు గోపీనాథ్ శాలువా తో అలంకరించి మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంకు గ్రామ పంచాయతీ ల్లో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొని సన్మాన గ్రహీత కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దరమే కాకుండా సమాజానికి మంచి పౌరులను కూడా అందించిన ఘనత పద్మజకు దక్కుతుందన్నారు.ప్రస్తుత స్కూల్ ప్రధానోపాధ్యాయులు హరికృష్ణతో సహా కొల్లు సత్యనారాయణ, నియోజకవర్గం వైసిపి రైతు విభాగం అధ్యక్షులు, చోద్యం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిలపర్తి పెద్దరాజు, కొల్లు రాము మాజీ వైస్ ఉప సర్పంచ్ కొల్లు లోవరాజు, కొల్లుశ్రీనివాస్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూరియాపై వైసీపీ దుష్ప్రచారం మానుకోకుంటే తీవ్ర పరిణామాలు

**అనకాపల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**




రాష్ట్రంలో రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని, దీనిపై వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయం లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే రైతుల విస్తీర్ణం మేరకు అన్నపూర్ణ పిఎసిఎస్ 72 మెట్రిక్ టన్నులు, గౌరీ పిఎసిఎస్ 32, ప్రైవేటు డీలర్స్ ద్వారా 260 మెట్రిక్ టన్నులు యూరియాను అందించడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని 15 రైతు సేవా కేంద్రాల ద్వారా 236 మెట్రిక్ టన్నులు అందజేశామన్నారు. అలాగే ఈనెల 10వ తేదీన మామిడిపాలెం, వెంకుపాలెం, తగరంపూడి, సంపత్ పురం, పిసినిగాడ, గవరపాలెం రైతు సేవా కేంద్రాల కు అరవై మెట్రిక్ టన్నులు వస్తుందన్నారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం వైసీపీ చేస్తున్న ఈ దుష్ప్రచారం మానుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు నూకరాజు, దండుపాటి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్బంధంలో వైకాపా రాష్ట్ర నేత వీసం ..

**నక్కపల్లి, (ప్రభాతవార్త)**



అన్నదాత పోరు కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం బయలుదేరడానికి సిద్ధపడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణను సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో ట్రైన్ ఎస్సై సాహిబా అంజుమ్ తో పాటు ఏఎస్ఐ ,సిబ్బంది కలసి గృహనిర్బంధం చేశారు. అన్నదాత పోరు ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ,మండల పార్టీ నాయకులు , సర్పంచులు, ఎంపీటీసీలు సురకాసుల గోవిందు, గొర్ల గోవిందు, మన బాల తాతారావు, తల్లా భార్గవ్, గంట తిరుపతిరావు, కొప్పిశెట్టి హరిబాబు ,యందనపు రాము, ఉప సర్పంచ్ వీసం రాజు, సొసైటీ చైర్మన్ గిడుతూరి నాగబాబు, త్రిమూర్తులు, మత్స్యకార సొసైటీ నాయకులు కోవీరి రమణ, అల్లాడ కొండబాబు, పిక్కి తాతీలు, పక్కుర్తి రమణ, గొడుగుల బంగారాజు తదితరులు చేరుకున్నారు

## అన్నదాతపోరుకు సిద్దమైన వైసీపీ నాయకులు గృహనిర్బంధం

**మాకవరపాలెం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



మాకవరపాలెం ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు, మండల వైసీపీ అధ్యక్షులు చిటికెల వెంకటరమణ, వైసీపీ సీనియర్ నాయకులు రుత్తల వాసు, మాకిరెడ్డి అయ్యప్ప ఇతరులను గృహ నిర్బంధంలో ఉంచారు. మంగళవారం ఉదయం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ పిలుపుమేరకు ఎరువులు కొరతపై రైతన్నలకు అండగా అన్నదాత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మాకవరపాలెం మండలం నుంచి వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఎస్సై దామోదరనాయుడు మన సిబ్బందితో వైసిపి ముఖ్య నాయకులను గృహ నిర్బంధం చేశారు. నర్సీపట్నం నియోజకవర్గ స్థాయిలో డివిజనల్ రెవిన్యూ అధికారికి నిరసనతో పాటు వినతిపత్రం అందజేయాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పోలీసుల నిర్బంధ కార్యక్రమములో భాగంగా ఎక్కడికి అక్కడే నాయకులు అన్నదాత పోరుకు వెళ్లైన పరిస్థితి ఏర్పడింది. ఈసందర్భంగా ఎంపీపీ రుత్తల సర్వం, మండల పార్టీ అధ్యక్షులు చిటికెల రమణ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయలేని అసమర్ధ ప్రభుత్వంపై నిరసనగలం వినిపిస్తుంటే, పోలీసుల సహకారంతో నిర్బంధించడం సరికాదని దుయ్యపట్టారు.

## ఇందిరా కాలనీలో 104 సేవలు

**చోడవరం, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త)**



చోడవరం ఇందిరా కాలనీలో మంగళవారం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాల మేరకు 104 సేవలు నిర్వహించారు. ఎవరైతే అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు ఉన్నారో వారందరికీ ఆరోగ్య పరీక్షలు, బిపి షుగర్ థైరాయిడ్ వంటి వాటికి తనిఖీలు నిర్వహించారు. అందరికీ మందులు అందజేశారు. అలాగే క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడా పరిసర ప్రాంతాలన్నీ కూడా శుభ్రపరుచుకొని ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి నూకాలమ్మ, గవర్నమెంట్ హాస్పటల్ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు, హాస్పటల్ డైరెక్టర్ పప్పు శ్రీను,ఎంపీటీసీ చిన్న, హాస్పటల్ డైరెక్టర్ బొబ్బిలి ఈశ్వరరావు, ఆశా కార్యకర్తలు 104 సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులను గృహనిర్బంధన చేసిన పోలీసులు

**ఎలమంచిలి సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



పట్టణంలోనే ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్త ,బెజవాడ నాగేశ్వరరావు లను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున గృహనిర్బంధన చేశారు. కూటమి ప్రభుత్వం ఎరువులను రైతులకు సరఫరా చేయడంలో విఫలం చెందిందంటూ మంగళవారం ఆర్డీవో కార్యాలయానికి తరలి వెళ్లి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాలని వైఎస్ఆర్సిపి సిద్ధమైన తరుణంలో మంగళవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా గృహనిర్బంధన చేశారు. దీనిపై ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ తమనే ఇంటి వద్దనే నిర్బంధించి పోరాటాలను చేయకుండా ఉండేందుకు ప్రభుత్వం పోలీసులను వాడుకుంటుందని ఏది ఏమైనా రైతుల తరఫున ప్రజల తరఫున పోరాడుతామని స్పష్టం చేశారు.

## 3వ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో అనకాపల్లి క్రీడాకారులు ప్రతిభ

**అనకాపల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



విశాఖపట్నంలో గల తాడిచెట్లపాలెం ఆశీర్వాద కల్యాణ మండపంలో జరిగిన మూడవ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో అనకాపల్లి దీక్షిత కరాటే అసోసియేషన్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన వారిలో పి. సంప్రీత్ కటలో గోల్డ్ మెడల్ , కుమిటీలో గోల్డ్ మెడల్ సాధించారు. బి. శివ కార్తిక్ కటలో గోల్డ్ మెడల్ కుమిటి లో గోల్డ్ మెడల్ ,బి.వరుణ్ తేజ్ కటలో గోల్డ్ మెడల్, ఆర్.సహస్ర కటలో గోల్డ్ మెడల్, యమ్.నవ్య శ్రీ గోల్డ్ మెడల్, ఎ.దివ్య కటలో సిల్వర్ మెడల్, కుమిటిలో గోల్డ్ మెడల్ ,పి.నికిత కటలో గోల్డ్ మెడల్, కుమిటిలో సిల్వర్ మెడల్ ,యమ్.శ్రీనిధి కటలో సిల్వర్ మెడల్ ,యమ్.గౌతం కటలో సిల్వర్ మెడల్ , బి.అవినాష్ కటలో సిల్వర్ మెడల్ ,కుమిటిలో సిల్వర్ మెడల్ ,కె.వర్షిత్ కటలో గోల్డ్ మెడల్ ,కుమిటిలో సిల్వర్ మెడల్ , ఎ.ప్రణీత్ కటలో గోల్డ్ మెడల్, కమిటీలో బ్రాంజ్ మెడల్ ,జోషిత కటలో బ్రాంజ్ మెడల్ ,కుమిటిలో బ్రాంజ్ మెడల్,ఎస్.కార్తీక్ కటలో బ్రాంజ్ మెడల్, కుమిటిలో బ్రాంజ్ మెడల్ ,వి.శ్యామ్ కటలో సిల్వర్ మెడల్ ,కుమిటిలో బ్రాంజ్ మెడల్ ,డి.బాల భవ్య శ్రీ కటలో బ్రాంజ్ మెడల్ , చతుర్వాద కటలో బ్రాంజ్ మెడల్ ,కుమిటిలో సిల్వర్ మెడల్ ,చిన్మయి కటలో బ్రాంజ్ మెడల్, విష్ణు ప్రియ కటలో బ్రాంజ్ మెడల్ ,ఎస్.ప్రవీణ్ కటలో బ్రాంజ్ మెడల్, కుమిటీలో బ్రాంజ్ మెడల్ , బి.శశిధర్ కటలో బ్రాంజ్ మెడల్ , కె.యశ్వంత్ కటలో బ్రాంజ్ మెడల్ , ఆర్.లాలా కటలో బ్రాంజ్ మెడల్, ఎస్.కార్తికేయ కటలో బ్రాంజ్ మెడల్ ,ఆశ్లేష కటలో సిల్వర్ మెడల్, టీ.హృతిక్ రోషన్ కటలో సిల్వర్ మెడల్ , కుమిటీ సిల్వర్ మెడల్, టీ.హంసవల్లి కటలోసిల్వర్ మెడల్ ,ఎస్. శ్యామ్ ప్రవీణ్ కటలో బ్రాంజ్ మెడల్ సాధించారు. వారిని కోచ్ టి. ఈశ్వర్ రావు అభినందించారు.

## హోంగార్డు సీంద్రి కోమలకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ

**అనకాపల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా అన్నవరం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డు గా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన సీంద్రి కోమల కు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించగా, ఆ నిధితో కూడిన రూ.4,04,890/ చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో సీంద్రి కోమల కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ,"సీంద్రి కోమల విధులను నిబద్ధతతో, విశ్వాసపాత్రంగా నిర్వర్తించారని, ఆమె సేవలు ప్రశంసనీయమైనవి" అన్నారు. హోంగార్డుల సంక్షేమం దృష్ట్యా, విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందిన సహోద్యోగులకు సహాయం అందించడానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చిన హోంగార్డుల స్ఫూర్తి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి

**అనకాపల్లి, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జిల్లా పర్యటన ఈనెల 11న జరుగనున్న నేపథ్యంలో కార్యక్రమాలు విజయవంతం చేయాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పిలుపునిచ్చారు. బిజెపి మండల అధ్యక్షులు మల్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నాగులపల్లి గ్రామంలో బిజెపి మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అనకాపల్లి ఈనెల 11 వ తారీకున జిల్లా పర్యటన విజయవంతం చేయాలని, అలాగే 14వ తారీఖున బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరు కానున్న విశాఖపట్నం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు జరపాలని, మండలాలలో పార్టీ బలోపేతం చేయాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని గెలుపు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కరరావు, మాజీ అధ్యక్షులు ఎల్లపు రాజేశ్వరరావు, దొడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మల్ల మల్లయ్య నాయుడు, వేగి అప్పలనాయుడు, రామ జోగి నాయుడు, సత్యనారాయణ, వేగి సోమేశ్వరరావు, సరగడం జగన్మోహన్ రావు, సూరిశెట్టి రామకృష్ణ, బద్దం ప్రతాప్, బలిరెడ్డి శ్రీను, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాండ్రేగుల గణేష్, మొల్లేటి జగదీశ్వరరావు, మద్దాల వెంకట నర్సింగ్, ఎల్లపు శ్రీనివాసరావు, నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ గోల్డెన్ స్టార్ అవార్డుల పంపిణీ

**చోడవరం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)**



చోడవరం మండలం గవరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ గోల్డెన్ స్టార్ అవార్డులను పంపిణీ చేశారు ప్రతి తరగతి గదిలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బిగ్ హెల్ప్ గోల్డెన్ స్టార్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు జీజే సుందర్ సింగ్ మాస్టర్ చేతుల మీదుగా ప్రతి ఒక్కరికి వంద రూపాయలు విలువ గల జామెంట్రీ బాక్స్ లను 50 మందికి అందజేశారు. అలాగే వారికి బ్యాడ్జీలను కూడా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రణాళికాబద్ధంగా గోల్డెన్ స్టార్ అవార్డులను అందుకునేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అవార్డులు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య ప్రకాష్, అవార్డు డైరెక్టర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎస్పై కే.సురేష్‌ని కలిసిన జిల్లా బిజెపి నాయకులు

**జీ.కే వీధి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



జి కే వీధి మండలం నూతనంగా నియమితులైన ఎస్పై కే.సురేష్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా, మండల బిజెపి నాయకులు.అనంతరం ఆయనకు పూలగుచుం ఇచి దుషాలువతో సన్మానించారు.అనంతరం మండలంలో పలు విషయాల గురించి చర్చించడం జరిగింది. పోలీస్ సిబంది ప్రజలకు సహకరించి మారుమూల గ్రామ ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ కే.శేఖర్, ఎంపీటీసీ రీమల రాజేశ్వరి,జిల్లా బిజెపి నాయకులు బొండ్ల చిరంజీవి,రీమల పాల్ పాల్గొన్నారు.

## అంగన్వాడి వేతనాలు పెంచకపోతే ఉద్యమం తప్పదు

**పాడేరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



అంగన్వాడి వేతనాలు పెంచకపోతే ఉద్యమం తప్పదు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పద్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం పాడేరు మోదకొండమ్మ గుడి వద్ద యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభ ఘనంగా నిర్వహించారు మహాసభ కి యూనియన్ జిల్లా అధ్యక్షులు డి. నాగమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, చిన్నారి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు మహాసభ కి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర నాయకులు పద్మ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కి వేతనాలు పెంచాల్సిందేనని తెలిపారు లేకుంటే మరో ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు పని భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆయాములో 42 రోజులు సమ్మె చారిత్రాత్మకంగా ఉందని కొనియాడారు.ఎం కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులు కాదని చెప్పిన ప్రభుత్వం అంగన్వాడీల పోరాటాలకి తలగ్గి సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రావడం అంగన్వాడీలు పోరాట విజయమని తెలిపారు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. భాగ్యలక్ష్మి గత మూడు సంవత్సరాలు కార్యకలాపాలు ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్బిఐ పోతురాజు, సహాయకార్యదర్శి, శంకర్రావు, విశాఖపట్నం అంగన్వాడీ యూనియన్ నాయకులు శోభ, జిల్లా 11 మండలాల నుండి ప్రాజెక్ట్ నాయకులు హాజరయ్యారు.

## ఆదికర్మ యువజన కార్యక్రమంలో వెల్లువెత్తిన గ్రామ సమస్యలు

**జీ.కే వీధి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రింతాడ పంచాయతీ సచివాలయం 2 దుచ్చర పాలెంలో ఆదికర్మ యోజన కార్యక్రమంలో భాగంగా ఏబులం,పెదపాడు పారికల గ్రామాలు ప్రజల ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మడపాల సోమేష్ కుమార్, కార్యదర్శి అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మండల పీసా కార్యదర్శి గబులంగి గణేష్ మాట్లాడుతూ, ఏబులంలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా డ్రైనేజ్,మినీ అంగన్వాడి, పంట కాలువ డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్,మినీ గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు పై అధికారులను తెలియజేయడం జరిగిందన్నారు.దుచ్చరపాలెంలో సీసీ రోడ్లు,జీసిసి ద్వారా డిపో,కమ్యూనిటీ భవనం ఏర్పాటు, చెక్ డాం పూడికతీత చేయాలని, గ్రామాలలోని పలు సమస్యలను ఆదికర్మ యోజన కార్యక్రమంలో పలువురు రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సాగిన జోగి పడాల్,పిసా కమిటీ అధ్యక్షులు సాగిన భీమేశ్వర్ పడాల్,కూటమి నాయకులు మార్కెట్ యాడ్ చైర్మన్ మొట్టడం శరబన్న దొర, జనసేన నాయకులు సాగిన బ్రహ్మ చేపడాల్,అనిల్, వంద్రంగి సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ ఖఘుపతి, రమేష్ ,సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సక్రమ రేషన్ పంపిణీకే స్మార్ట్ కార్డ్స్: తహసీల్దార్ సుబ్బారావు

**ఎటపాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రేషన్ పంపిణీని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందు కే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని స్థానిక తహసిల్దార్ కారం సుబ్బారావు అన్నారు. నెల్లిపాక గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డ్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల వ్యాపితంగా 13,741 అలాగే నెల్లిపాక పంచాయతీ పరిధిలో 866 స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ జరుగుతోందన్నారు.అలాగే కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక సర్పంచ్ కొర్సా భద్రమ్మ మాట్లాడుతూ... ప్రభుత్వం ఏ లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశ పెట్టిందో ఆ లక్ష్యం చెడకుండా లబ్ధిదారులు రేషన్ పంపిణీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెదేపా నాయకులు పుట్టి రమేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను పథకాలు పారదర్శకంగా అమలు చేయాలన్న లక్ష్యం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా తహసిల్దార్ సుబ్బారావు స్థానిక సర్పంచ్ భద్రమ్మకి తొలి స్మార్ట్‌రేషన్ కార్డ్ అందించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్వో వెంకట రమణ,సచివాలయ సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగు యువత మాజీ కార్యదర్శి నలజాల శ్రీకాంత్, తెదేపా గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రెడ్డి రామకృష్ణ,కార్యదర్శి నరేష్ కుమార్, యూనిట్ కన్వీనర్ ఏలూరి వెంకన్న,బూత్ కన్వీనర్ ఏలూరి ఠాగూర్,మాగంటి సాయి,స్కూల్ ఛైర్మన్ గద్దల ప్రసాద్ పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఏ.ఎన్.యంకు సన్మానం


**రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**



అమినాబాద్ ఏఎన్‌యంగా పని చేసి ఎల్లవరం పి.హెచ్.సికి బదిలీపై వెళ్లిన నీలాద్రి వరలక్ష్మని గ్రామస్తులు అంగన్వాడీ, ఆశ, వైద్య సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి,శాలువాలను కప్పి సత్కరించారు. తన పట్ల ఉన్న అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని వరలక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎన్. యం లు శేషారత్నం, మల్లేశ్వరి, యం. ఎల్. హెచ్. పి కుమారి, అంగన్వాడీ వర్కర్స్ యం.కుమారి, కె.రమాదేవి, జె. లోవమ్మ, కె. సూర్యనాగమ్మ, వి. చెల్లయ్యమ్మ,, ఆశవర్కర్స్ పి. రాజులమ్మ, వెంకటలక్ష్మీ, ఉషారాణి, ఆర్.జమున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎటపాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మంగళవారం నాడు ఎటపాక నందు ఆదివాసి టాప్ టెన్ నాయకులు తెల్లం నవీన్ బాబు అధ్యక్షతన 13వ తారీఖున జరిగే జాతి స్థాయి సెమినార్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న ఆదివాసుల హక్కుల కోసం ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటన సెప్టెంబర్ 13 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల స్థాయి సెమినార్ లను గిరిజన అభ్యుదయ భవన్ భద్రాచలం నందు ఆదివాసి టాప్ టెన్ టీం ఆధ్వర్యంలో వంద మందికి ఒకరోజు ఆదివాసి హక్కులు చట్టాలపై శిక్షణ ఉంటుందని తెలియజేశారు.కార్యక్రమానికి యావత్ ఆదివాసి యువత విద్యావంతులు ఉద్యోగ ఉపాధ్యాయులు మేధావులు హాజరై ఏజెన్సీ ఏరియాలో ఉన్నటువంటి చట్టాలపై అవగాహన కలిగించు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో కురసం రాంబాబు, తుర్రం శ్రీను, కురసం కృష్ణ, పెనుబల్లి సమ్మయ్య, ఇర్పమంగేశ్వరరావు, కురసం రాజశేఖర్, గుండి కోటి, మహేష్ తుర్రం అర్జున్ ఉమల దుర్గారెడ్డి,వెంకటేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కాళ్ళ వాపులు పట్ల ప్రజలు ఆందోళన వద్దు

- ప్రజలు ఇంటిలో పిచికారీ.
పారిశుద్ధ్యం నివారణకు సహకరించాలి..
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

కాళ్ళ వాపులు, జ్వరాలు పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని అల్లూరిజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రజలకు తెలియజేసారు. లాగరాయి పి. హెచ్.సి పరిధిలో జ్వరాలు, కాళ్ళ వాపులతో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య ఇబ్బందులపై జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ మంగళవారం లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల్లో జరిగే వైద్య శిబిరాలను అయన పరిశీలించారు. లాగరాయి పి. హెచ్. సి లో గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. గర్భిణీలను హెచ్. బి శాతం ఎంత ఉందని కలెక్టర్ అడగటం జరిగింది.గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉండగా బ్లీచింగ్ ఎక్కువగా జల్లడం వల్ల ఉపయోగం ఏమిటని పంచాయితీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర నివేదికను ఇవ్వాలని జిల్లావైద్యాధికారి విశ్వేశ్వరనాయుడుకు సూచించారు. లాగరాయి పి. హెచ్. సి కి అంబులెన్స్, చుట్టూ ప్రహరీగోడ కావాలని ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, లాగరాయి సర్పంచ్ గణలక్ష్మి జిల్లా కలెక్టర్ ను కోరారు. కింద్ర వైద్య శిభిరాన్ని అయన పరిశీలించి, వ్యాధి పై వైద్యాధికారులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం పాత్రికేయులతో కలెక్టర్ మాట్లాడుతూ జూలై, అగస్టు నెలల్లో ఇదే తరహాలో వైద్య పరీక్షలను చేసి శాంపిల్స్ ను పంపగా రెండు చికెన్ గున్యా గా నిర్ధారణ అయ్యిందని అన్నారు. ఇప్పుడున్న కాళ్ళవాపు, జ్వరం వైరల్ ఫీవర్, చికెన్ గున్యాగా కలెక్టర్



వెల్లడించారు. శానిటేషన్, ఇంటిలో దోమలు మందు పిచికారీకి ప్రజలు సహకరించాలన్నారు. ఏంటీ లార్వా ఆపరేషన్ జరుగుతుందన్నారు. చుట్టు ప్రక్కల గ్రామాల్లో కూడా సర్వే చేసి వైద్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. చికెన్ గున్యాకు మందులు ఉన్నాయని భయప దవద్దని, వ్యాది మూడు వారాల్లో మందులు వాడితే తగ్గుతుందన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం బవ్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వరనాయుడు, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ,



సర్పంచులు బూసరి సత్యనారాయణ, గణలక్ష్మీ, గొల్లపూడి రమణి, ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, ఏ.యం.సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఇన్‌చార్జ్ జిల్లా మలేరియా అధికారి జి జ్ఞానేశ్వరి, అడిషనల్ డి. యం. అండ్ హెచ్. ఓ డా. దేవిడ్, డా. శిరీష, ఏ. యం ఓ భాస్కరరావు, శ్రీనివాసరాజు, ట్రై బల్ వెల్ఫేర్ డి. ఇ గౌతమి, సిడిపిఓ సుజాత, ఏ.ఓ చక్రధర్, రాజవొమ్మంగి సి. ఐ గౌరీశంకర్, ఇన్ ఛార్జి ఎస్. ఐ చినబాబు పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి

**- జనసేన మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్,తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎం చిన్ని బాబు**

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్ మండలం ఏనుగు రాయి పంచాయతీ, బొండాపుట్టు, దిగు బోండాపుట్టు, కొండపడ గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను జనసేన మండల అధ్యక్షులు ఆర్ శ్రావణ్ కుమార్, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి చిన్ని బాబు లు కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగాకూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కూటమి ప్రభుత్వం అహర్నిసలా కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవలను అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పిసా కార్యదర్శి కె అర్జున్, వార్డు మెంబర్ కే బలరం, కే తిరుపతి, కే అర్జున్, మధు, గోవింద్, సీనియర్ నాయకులు కే మల్లయ్య కే గోపాలరావు సిద్దేశ్వరరావు,లక్ష్మన్న,నారాయణ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు మహిళలు,డీలర్లు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నూతన కమిటీ ఏర్పాటు

**పాడేరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



పాడేరు ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఉన్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించనున్నామని ఉత్సవ గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు, రొబ్బి రాము పేర్కొన్నారు. శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఉత్సవాలు నిర్వాహణకు నూతన కమిటీని ఎన్ను కున్నారు.ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వియ్యపు వెంకట్, సెక్రటరీగా బండారు మాణిక్యం(బుజ్జి),కోశాధికారిగా అప్పారావు, ఉపాధ్యక్షులుగా గబ్బంగి ప్రసాద్, కొట్టగుల్లి మత్యరాజు, మోద ప్రసాద్,కే.రవి,షారుక్ ఖాన్, డీ.వెంకటరమ ణ,సంజీవ్,నాయుడు లను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా కొట్టగుల్లి సుబ్బారావు, రొబ్బి రాము,డొంకి నాగు వ్యవహరించనున్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న సమరాధన

**పాడేరు,సెప్టెంబర్9, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ మో కొండమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. మంగళవారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు అలా కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు ఆద్వర్యంలో శత్రుగున ప్రసాద్‌సింగ్ ఆర్థిక సహాయంతో అన్న సమ రాధన ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పసుపు దిగుబడులు, విలువ హెచ్చింపులపై రైతులకు అవగాహన


**పాడేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



స్నేహల్ స్వచ్ఛంద సంస్థ అద్వర్యం లో ఎన్ ఎస్ ఎస్ పి వారి సహకారంతో 75 మంది పసుపు పండించే జోడ్ల ఎఫ్ పీ ఓ రైతులకు పసుపు దిగుబడులు, విలువ హెచ్చింపులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పి రిసోర్స్ పర్సన్ గా శ్యాం సుందర్ రెడ్డి పాల్గొని పసుపు పంటకి నేల సిద్ధం చేయడం దగ్గర నుండి పంట కోత చేసి మార్కెటింగ్ చేసుకునే వరకు పాటించవలసిన సేంద్రియ పద్దతులలో ఉన్న మెలుకువులు ఎఫ్పీఓ రైతులకు నేర్పించారు. అదేవిధముగా పసుపుకు వచ్చే తెగుళ్ళు మరియు పురుగులు నివారణకు తగిన కాషాయాలు మరియు ద్రావణాలు పై స్టడీ మెటీరియల్ ఇచ్చి అవగాహన కల్పించారు. స్నేహల్ డైరెక్టర్ మురళి వ్యవసాయ దిగుబడులు అధికం చేసుకోవడానికి ప్రకృతి వ్యవసాయం తోనే సాధ్యం అవుతుందని,అదేవిధముగా మంచి గిట్టుబాటు ధర పొందుతారు అని, అలానే విలువ హెచ్చింపు చేస్తే అదనపు ఆదాయం పెరుగుతుంది అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా పసుపు పంట డైరీలు రైతులకు అందజేసారు. రిసోర్స్ పర్సన్ రవి కుమార్ ఎఫ్ పీ ఓ గురించి రైతులకు వివరించారు.రిసోర్స్ పర్సన్ రోజీ ప్రకృతి వ్యవసాయం పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ మీద రైతులకు వివరించడం జరిగింది. రిసోర్స్ పర్సన్ గంగతల్లి అటవీ చట్టం కొరకు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్, రైతులు,స్నేహల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నవయుగ కంపెనీ పై గిరిజన సంఘం ఫిర్యాదు: అట్రాసిటీ కేసు నమోదు

**పాడేరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



చిట్టాంవలస, గుజ్జీలిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గిరిజన భూములపై అక్రమంగా సరిహద్దు దిమ్మలు నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు, గిరిజన సంఘం నాయకులు జిల్లా ఎస్.పీ. అమిత్ బర్దర్ కి మంగళవారం ఫిర్యాదు చేశారు. నవయుగ కంపెనీ వారిపై ఎస్టీ ఎస్సి అట్రాసిటీ కేసు కింద కేసు నమోదు చేయాలని జాతీయ కార్యవర్గ సభ్యులు పీ.అప్పల నరస కోరారు.హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గిరిజన భూములపై అక్రమ సరిహద్దు దిమ్మలు నిర్మించబడుతున్నాయనీ,ఈ చర్యలు గ్రామ సభల అనుమతి లేకుండా, రాష్ట్ర రీతి చట్టం పీసా 1996 , అడవుల హక్కుల చట్టం ( ఎఫ్ అర్ ఏ 2006), మరియు భూమి సేకరణ చట్టం (లితిళిళి, 2013)లను ఉల్లంఘిస్తున్నాయన్నారు. ఈ అక్రమ చర్యలు గిరిజనుల జీవనోపాధిని, సాంస్క ృతిక వారసత్వాన్ని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాయనీ, గిరిజనులకు చెందిన భూములను బలవంతంగా ఆక్రమించడం, వారి హక్కులను కాలరాస్తూ, బెదిరింపులు, హింస ద్వారా అణచివేత జరుగుతోందనీ అప్పలనర్స పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ. అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర, అనంతగిరి జడ్పీటీసీ డి. గంగరాజు, లక్ష్మిపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పీ. బాల్ దేవ్, జిల్లా టీ. కృష్ణ రావు, కిండంగి రామారావు, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ కన్వీనర్ కృష్ణ రాజు, బొంజుబాబు స్థానిక ఎంపిటిసి ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ...

**ఎటపాక, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని తోటపల్లి సచివాలయం వద్ద మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోసం రాజులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, యూనిట్ ఇన్చార్జి మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు వేలంక సుధాకర్ బాబు పూరేటి వెంకటేశ్వరరావు బూత్ కన్వీనర్లు నలజాల శ్రీనివాసరావు వల్లభనేని రమేష్ దుద్దుకూరి నగేష్ కొట్టే బాబు , ముక్తేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బెర్రి బేరర్ కీటకంతో కాఫీ రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ మాలిపుట్ గ్రామంలో కాఫీ రైతులతో కలిసి కాఫీ తోటలను టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాండురంగ స్వామి మాట్లాడుతూ కాఫీ తోటలకు బోర్రి బేరర్ కీటకం ద్వారా కాఫీ తోటలు నాశనం అవుతుందని బోర్రి బేరర్ కిటకం కాఫీ తోటలకు సోకినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని బోర్రి బేరర్ కీటాకానికి బయపడనవసరం లేదని ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం కాఫీ తోటలో సోకినా కిటకాలు యుద్ధప్రాతి పదికన సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి కాఫీ రైతులు నష్టం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మధు,అగ్రికల్చర్ అసిస్టెంట్ హార్టికల్చర్ అసిస్టెంట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దారెల గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డు పంపిణీ

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ కేంద్రంలో రేషన్ కార్డు దారులకు దారెల సర్పంచ్ పాంగి .పాండురంగ స్వామి ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో స్మార్ట్ కార్డుతో ఎక్కడికైనా రేషన్ కార్డు తీసుకునే అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వమని రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా స్మార్ట్ రెషన్ కార్డు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు దారుడు ట్రాన్స్పరెన్స్ గా నిత్యావసర సరుకులు తీసుకునేలా ప్రతి డి ఆర్ డిపోలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తుందని ప్రజలందరు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు స్మార్ట్ కార్డు తీసుకోవాలని దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ సర్పంచ్ కంబిడి జ్ఞానప్రకాష్, వైస్ సర్పంచ్ మధు, గూడ వైస్ సర్పంచ్ రాంబాబు వార్డు మెంబెర్ రాంబాబు, టీడీపీ నాయకులు గోపాలం, మాణిక్యం లోహితాసుడు తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ విషయంలో రైతులు చింతించవద్దు

**జీ.కే వీధి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మండల రైతులకు యూరియా బస్తాలు అందుబాటులోకి వచ్చిందని రైతులందరూ ప్రభుత్వం అందించే ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని మండల బిజెపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఎరువులు కొరత ఉండకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులందరికీ ఎరువులు అందించే దిశగా సన్నహాలు చేస్తామని అన్నారు. అదేవిధంగా వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మొద్దని వారి ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిన ఎరువుల ధరను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తగ్గించారనే విషయాన్ని మర్చిపోయి, వైసిపి ప్రభుత్వం నాయకులు రైతు సమస్యలను గూర్చి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై విష ప్రయోగాలు మానుకుంటే మంచిదని అన్నారు.మొదటి విడత ఎరువులు చాలకపోతే రెండో విడత మరియు మూడో విడత లో ఎరువులను అందించే విధంగా ప్రభుత్వం ఉంటుందని రైతులందరూ ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్,బిజెపి మండల అధ్యక్షులు కాకురి శేఖర్,స్థానిక బిజెపి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి,బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి మరియు రైతులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో పొలం పిలుస్తుంది రైతు సదస్సు

**జీ.కే వీధి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని వంచల పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో గూడెం కొత్త వీధి వ్యవసాయ అధికారి గిరిబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామంలోని రైతులకు రైతు సదస్సు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గిరిబాబు మాట్లాడుతూ కొత్తపాలెం గ్రామంలో ప్రధానంగా వరి సాగుతో వేరుశనగ పంటను రైతులు అధికంగా పండిస్తున్నారని వరిలో వచ్చే తెగులు తెల్ల దోమ,కాండం తెలుసు పురుగులపై రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగలు అధిక దిగుబడి రావటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి వ్యవసాయ పంటలలో ఎటువంటి సమస్యలు ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా మాకు తెలియజేయాలని ఆయన రైతులకు తెలిపారు.

## గృహ నిర్మాణశాఖ ఏ. ఇ గా శ్రీకాంత్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం శరభవరం సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ అడపా శ్రీకాంత్ ను మండల గృహ నిర్మాణ శాఖ ఏ. ఇ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలను జారీ చేశారు. రాజవొమ్మంగి మండలానికి గత రెండేళ్లుగా ఏ. ఇ లేరు. జిల్లాలో 14 ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఏ.ఇ పోస్టులు భర్తీకి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌ను నియమిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ అయ్యాయి.

Main tab page 8_Main tab page 8.qxd 9/9/2025 11:08 PM Page 1



# కిర్రాబు అనకట్ట..పలు సమస్యలపై కలెక్టర్‌కు అర్జీల వెల్లువ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

మండలంలో లబ్బర్తి, లాగరాయి, కింద్ర మూడు గ్రామాల్లో జ్వరం కాళ్ళ వాపులుతో ప్రజలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యల పరిశీలనకు వచ్చిన అల్లూరి కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఆదివాసీ నేతలు, ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై కలెక్టర్ కు అర్జీలను ఇవ్వడం జరిగింది. కిర్రాబు గ్రామ సమీపంలో మడేరు వాగు పై ఆనకట్ట నిర్మాణం విషయంలో 21 గ్రామాల గిరిజనులకు సాగునీరు సుమారు 3000 హెక్టార్ల నీరు అందటానికి దోహద పడుతుందని, నారా చంద్రబాబు నాయుడు ఈఆనకట్ట విషయమై 2016 సం.లో రూ.34 కోట్ల మంజూరు చేసి ఉన్నారన్నారని ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, గంపా నాగరాజు కలెక్టర్ కు అర్జీని ఇచ్చి వివరించారు.. 2010 సం. లో హైడ్రాలిక్ క్లియరెన్స్ వచ్చిందని మైనర్ ఇరిగేషన్ ఇ.ఇ వెంకటేశ్వరరావు తెలిపారని అర్జీలో పేర్కొన్నారు. ఆనకట్ట సర్వే పూర్తితో బాటు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి చేరి, టెండర్ ప్రక్రియలో ఆగిపోయిందని బాలకృష్ణ అన్నారు. ఇది ఎన్నో ఏళ్లుగా శంకుస్థాపనలకు పరిమితం అవుతుందన్నారు. 2006 సం.లో అటవీ భూములకు పట్టాల కోసం 129 దరఖాస్తులను చేసుకోవడం జరిగిందని, గత 30 సం.లుగా సాగు చేస్తూ అటవీ భూములకు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ గిరిజనులైన పేదలకు ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని కలెక్టర్ కు అర్జీని ఇచ్చారు. అటవీ భూము



లకు పట్టాలను ఇప్పించాలని ఆదివాసీ జె.ఏ.సి సభ్యులు గోకిరి గంగరాజు,పామి మాధవన్,ఎల్లం లక్ష్మణ్‌రెడ్డి, గుమ్మిడి లోవప్రసాద్ కోరారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని రాజ్యాంగ బద్ధమైన ఆదివాసీల హక్కుల చట్టాలను పరిగణలోకి తీసుకొని నూరుశాతం ఉద్యోగాలు గిరిజన అభ్యర్థులకు కేటాయించాలని వంతు బాలకృష్ణ, చెన్నాడ వెంకటరావు కలెక్టర్‌ను కోరారు. అనకట్ట సమస్య పై పరిశీలించిఉన్నతస్థాయి అధికారులకు పంపుతానని కలెక్టర్ అన్నారు. జీ వో నెంబర్. 3 విషయమై కోర్టు రద్దు చేసిన విషయాన్ని వివరించారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి ని సి. హెచ్. సి గా అప్‌గ్రేడ్ చేయాలని, వయ్యాడ, బొరుగుపల్లి, ముర్లవానిపాలెం, లక్కవరప్పాడు, శ్రీరామ్ నగర్ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు లేవని రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు కలెక్టర్ కు అర్జీని ఇచ్చి కోరారు. రాజవొమ్మంగి పంచాయితీ పరిధిలో శ్రీరామ్ నగర్, శాంతినగర్ కు విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు సహకరించాలని వినతులను ఇచ్చారు. రాజవొమ్మంగి ఏకలవ్య మోడల్ స్కూల్‌లో మురుకు నీరు పొలాల్లోకి వెళ్లడం వల్ల రైతులు పడే ఇబ్బందులపై డ్రైనేజీ ఏర్పాటుకు ఎస్టిమేషన్‌ను కలెక్టర్‌కు పెద్దిరాజు అందించారు. అప్పల రాజుపేట, చిన్నయ్యపాలెం, దోనేలపాలెం గ్రామాల్లో ఉన్న పి. వి. టి. జి (గదబ)లకు ఒక్కో కుటుంబానికి 35 కిలోలు బియ్యం ఇచ్చేలా సహకారం అందించాలని వైస్సార్సీపీ నేత కనిగిరి దుర్గాప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు అర్జీని ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శుభం బవ్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వరనాయుడు, ఎంపిపి గోము వెంకటలక్ష్మీ, సర్పంచులు బూసరి సత్యనారాయణ, గనిలక్ష్మి, గొల్లపూడి రమణి, ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, ఏ.యం.సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వర రావు, ఇన్ చార్జ్ జిల్లా మలేరియా అధికారిణి జ్ఞానేశ్వరి, అడి షనల్ డి.యం.హెచ్.ఓడా. డేవిడ్, డా. శిరీష, ఏ. యం ఓ భాస్కరరావు, శ్రీనివాసరాజు, ట్రై బుల్ వెల్ఫేర్ డి. ఇ గౌతమి తదితరులున్నారు.

## గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

**రాజవొమ్మంగి సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి గ్రామ స్థానిక 99 బిల్డింగ్స్ రహదారిలో పూజలను అందుకొన్న శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆలయ కమిటీ వారు భారీ అన్నసమారాధన నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం మొదలుకొని ప్రతి రోజూ స్వామివారికి రామాలయం పంతులు శంకరం వేద మంత్రాల నడుమ నిత్య క్రతువులు గావించారు. ఆలయ కమిటీ వారు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా వినాయకుడుని ఊరేగింపు నిర్వహించి గంగమ్మఒడిని నిమజ్జనం చేసారు. ఆలయకమిటీ, గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులు సహాయ సహకారాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నసమారాధన జరిగిందని గణేష్ యూత్ తెలిపారు.



## జాతీయ రహదారిపై ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు

**- అక్కడికక్కడే ఒకరి మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**చింతూరు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



చింతూరు మండలం చట్టి గొర్లెగూడెం గ్రామాల మధ్య జాతీయ రహదారి ఎన్ హెచ్ 30 పై మంగళవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.



మృతిచెందిన వ్యక్తి చత్తీస్గఢ్ కు చెందిన వాడిగా అనుమానిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది. గాయపడ్డ వారిని చింతూరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందజేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తగలబడుతున్న ప్రజల వినతి పత్రాలు

**జీకే వీధి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



ప్రజలు తమ కష్టాలను వివరిస్తూ అధికారులకు వినతులు తెలియజేస్తుంటారు కానీ అదే వినతి పత్రాలు తగలబడుతుంటే వారి కష్టాలను కూడా తగలబడుతున్నాయని అర్థమవుతుంది. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కాగితం విలువైనది వాటిని భద్రపరచాల్సి న బాధ్యత అధికారులు వారి సిబ్బందికి కానీ వారే వాటిని రహస్యంగా తగలబెడుతున్నారు. అలాంటి ఒక సన్నివేశం ఆలస్యంగా వెలుగు చూసింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విద్యాశాఖ కార్యాలయాలు ఉన్నాయి రహస్యంగా సోమవారం సాయంత్రం విలువైన కాగితాలు తగలబెడుతున్న దృశ్యమిది .ఇవి ఏ శాఖకు సంబంధించిన పత్రాలు దస్త్రాలు విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ

**చింతూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. చింతూరులో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మీ హాజరయ్యారు. యూరియా సమస్యను పరిష్కరించాలని కోరుతూ చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి వైసిపి నాయకులు, కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అనంతబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలను మోసం చేసిందని, అందుకే,ప్రజలు గొంతుకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు పాలన తీసుకురావడం కోసం జగన్మోహన్ రెడ్డి నూతన సంస్కరణలు తీసుకొస్తే చంద్రబాబు నాయుడు వాటిని ధ్వంసం చేసేందుకు వ్యూహరచన చేస్తున్నారన్నారు. ఎలక్షన్లలో హామీలను ఇచ్చి గద్దినెక్కిన కూటమి పార్టీ ఈరోజు వాటిలో అమలు చేయడంలో కాకమ్మ కథలు చెబుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయించేందుకు శ్రద్ధ చూపిస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల పార్టీ అధ్యక్షులు, విఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు, చింతూరు జడ్పిటిసి ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు ఎంపిటిసిలు ,సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తా

**- రంపచోడవరం ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్**

**పాడేరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మర్యాదపూర్వకంగా అల్లూరి జిల్లా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. 2022 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన స్మరణ్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలోని విద్యానగర్ కు చెందినవారు. నూజివీడు సబ్ కలెక్టర్గా పనిచేస్తు రంపచోడవరం ప్రాజెక్టు అధికారిగా పదోన్నతి పొందియున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి కాఫీ హౌస్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నీ కలవగా పలు సూచనలు చేశారన్నారు.అలాగే జిల్లా కలెక్టర్ రంపచోడవరం ఐటిడిఏ గురించి వివరించారని, జిల్లా కలెక్టర్ సూచనలు ఆదేశాలు అమలు చేసి గిరిజన అభివృద్ధికి కృషి చేస్తానని కొత్త పీఓ స్మరణ్ రాజ్ చెప్పారు. గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడం తనకు చాలా తృప్తి నిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల, గిరిజనుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.అలాగే గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టనున్నట్లు, అలాగే విద్య వైద్యం రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, డిఆర్ డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి.కాంతారావు

**అనంతగిరి, ప్రభాతవార్త**



మండలంలోని అనంతగిరి, బొర్రా పంచాయితీ పరిధిలోగల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, డీఆర్ డిపోలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి. కాంతారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అనంతగిరి డిఆర్ డిపోను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. బొర్రా గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలకు వెళ్లి మెనూ పరిశీలించారు. బొర్రా డిఆర్ డిపో తనిఖీ చేశారు. నిన్నిమామిడి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అనంతగిరి బాలికల2 పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతగిరి పెద్దూరు ఎంపీపీ పాఠశాలలను తనిఖీ చేసి, రికార్డుల ప్రకారం 130 గుడ్లు లేకపోవడంపై హెచ్‌ఎం కుమారికి మెమో ఇవ్వాలని, సంబధిత అధికారులను ఆదేశించారు. ఫుడ్ కమిషన్ సభ్యుడు వెంట ఐసీడీఎస్ పిడి జాన్సీ బాయ్, సివిల్ సప్లై డిఎస్వో పి.మోహన్ బాబు, సిఎస్ డిటి ప్రశాంత్ కుమార్, ఫుడ్ సేఫ్టీ అధికారిణి గ్రీష్మ, లైజనింగ్ అధికారి (ఎంపీడీఓ) తేజ, తహసీల్దార్ వీరభద్రచారి, ఏటిడబ్లువో కూడ వెంకట రమణ, ఎంఈవో2 నాగేశ్వరరావు, సీడీపీవో సుగుణ, తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి స్మార్ట్ కార్డుల పంపిణీ

**కూనవరం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



కూనవరం మండలంలో రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నేటి నుండి (బుధవారం) ప్రారంభం కానున్నట్లు స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో నున్న 8370 పాత రేషన్ కార్డుల స్థానంలో ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ చేయడం జరగనుంది. ఏటీఎం కార్డు సైజులో ఉండే స్మార్ట్ కార్డుల ద్వారా క్యూఆర్ కోడ్ ఆధారంగా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు పొందవచ్చు. త్వరలోనే రేషన్ దుకాణాలకు క్యూఆర్ కోడ్ మిషన్లు పంపిణీ చేసే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా.. నేటి నుండి మండలంలో వరద సాయం క్రింద నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రతి రేషన్ కార్డుకు మంచి నూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయను న్నారు. వరదల కారణంగా గ్రామాలు జలదిగ్బంధంలో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద ప్రాంతాలకు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి ఇటీవల పర్యటించడం, బాధితులు అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని హామీలు ఇవ్వడం జరిగింది. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల వారికి వరద సాయం క్రింద కుటుంబానికి 3000 రూపాయలు ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈ మేరకు అన్ని కుటుంబాల నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లను సేకరిస్తున్నారు. త్వరలోనే మండలంలో అన్ని కుటుంబాలకు వరద సాయం క్రింద 3 వేల రూపాయలు వేల రూపాయలు అందుకోనున్నట్లు తెలుస్తుంది.

## కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత అనంత బాబుకు లేదు

**- జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ.రంగారెడ్డి**

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



గోదావరి వరదల నేపథ్యంలో ఎమ్మెల్సీ అనంతబాబుకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కులేదని,వి.ఆర్. పురం జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి హితవు పలికారు. మంగళవారం రేఖపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో రంగారెడ్డి మాట్లాడారు. గోదావరి వరద బాదితులను పరామర్శించడానికి ఆదివారం వి.ఆర్.పురం వచ్చిన ఎమ్మెల్సీ అనంతబాబు, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మిలు, వరద బాదితులు ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించటాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ సమావేశంలో వైస్.ఎంపిపి వడ్డాణపు.భాగ్యలక్ష్మి, కో.ఆపరేటివ్ సొసైటి అధ్యక్షులు గొంది.చంద్రయ్య, ఎంపిటిసి సభ్యులు వాళ్ళ. వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ జడ్.పి.టి.సి సభ్యులు ముత్యాల.రామారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా.నరసింహారావు, ఆచంట.శ్రీనివాస్ రావు,బీరకా.సూర్యప్రకాష్ రావు, బొర్రా.నరేష్ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా విత్తనాలు పంపిణీ చేయాలి: ధనుంజయ్

**చింతపల్లి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలు కూటమి ప్రభుత్వం పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనంజయ్ డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం తాజంగి సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రం వద్ద జరుగు తున్న రాజ్మా చిక్కుళ్ళ విత్తనాల పంపిణీ కార్య క్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలిం చారు. అనంతరం రైతుల సమస్య లను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 5 కేజీల, రాజ్మా విత్తనాలు ఇస్తున్నారని అన్నారు. నాణ్యమైన రాజ్మా విత్త నాలు పంపిణీ చేయడంతో పాటు రైతులకు సరిపడా విత్తనాలు అందజేయాలని కూటమి ప్రభుత్వా నికి ధనుంజయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సీసా ప్రభాకర్, పోతురాజు తో పాటు ఆయా గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి సమస్య పరిష్కారానికై కదలిరండి...

**12 న రాస్తారోకో - ఆదివాసి గిరిజన సంఘం పిలుపు**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**



ఏలేశ్వరం నుండి గొంటువానిపాలెంమీదుగా జె అన్నవరం గ్రామం వరకూ రహదారి నిర్మాణ సమస్య పరిష్కారంకై ఏజెన్సీ వాసులు కదలి రావాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మంగళవారం పిలుపునిచ్చారు. ఈనెల 12న శుక్రవారం రాస్తారోకో చేపట్టే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజన వాసులు తరలి రావాలని పలు గ్రామాల్లో వాతా రామారావు సమావేశాలు ఏర్పాటు చేసి పిలునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రతీ ఒక్కరికీ సంభందించినదని రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోసూరి చిన్నాలమ్మ, వంచంగి గ్రామస్థులు బి చిన్న జయబాబు, చవల చిన్ని బాబు, చవల రాజు, జర్తా బాలరాజు, పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు (బెర్రీ బోరర్) ప్రత్యేక అవగాహన సభలు

**జీకే వీధి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



మండలంలోని కాఫీ సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు కాఫీ పంటలను పీడిస్తున్న కాయ తొలిచూ పురుగు యొక్క తెగులు (బెర్రీ బోరర్) పై నివారణ కోసం,కాఫీ పంటలను నాశనం చేస్తున్న కాయ తోలుచు పురుగు బెర్రీ బోరార్ పై అవగాహన సభలు అన్ని గ్రామ పంచాయితీలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వంచుల, దామానాపల్లి మరియు సంకాడ గ్రామ పంచాయితీలలో కాఫీ రైతులకు ప్రత్యేక అవగాహన సభలు. కాఫీ తోటలను సందర్శించి అవగాహన కల్పించే కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలాసుందర్,జీ.కే విధి తాసిల్దార్ అన్నాజీ రావు, ఎంపీడీవో ఇమాన్యుల్ పలువురు అధికారులు పాల్గొని అవగాహన నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోని కాఫీ సాగు చేస్తున్న రైతులు ఈ బెర్రీ బోరర్ పురుగు యొక్క సంకేతాలు తెగులులు మీ తోటలలో కనిపించినట్లయితే తగిన జాగ్రత్తలు పాటిస్తూ, సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు కోరారు.పురుగు నివారణ కోసం కాఫీ శాఖ ద్వారా మందులు పంపిణీ చేసి నివారణ చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రాంప్రసాద్,హెచ్ ఓ,వి ఏ ఏ ఎస్, ఎన్.ఆర్.ఇజిఎస్ సిబ్బంది,కాఫీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎస్ఎంఏ కార్యక్రమాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా లెప్రసి, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్**

**చింతపల్లి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్య క్రమాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా లెప్రసి, క్షయ వ్యాధి(టీ. బీ) నియంత్రణ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం చింతపల్లి, గూడెం కొత్తవీధి మండ లాల్లో పర్యటించిన అనంతరం జర్రెల, కోరుకొండ, లమ్మసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీ లించారు. ఈ కార్య క్రమానికి హాజరైన గర్భవతుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీల సౌకర్యార్థం ప్రతినెల తొమ్మిది,,పదవ తేదీ లలో జరుగుతున్న పీఎం ఎస్ఎంఏ కార్యక్రమాలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమం తప్ప కుండా హెల్త్ చెకప్ లు (ఆరోగ్య పరీక్షలు)చేయించుకోవాలన్నారు. అదే విధంగా వైద్యాధి కారులు సూచించిన విధంగా ప్రసవ తేదీకి రెండు వారాల ముందుగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రు లలో సురక్షిత ప్రసవం నిమిత్తం జాయిన్ అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి టీ బీ సూపర్వైజర్ ప్రసాద్, నగేష్, చిట్టిబాబు తో పాటు వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు కలెక్టర్ కార్యాలయం వద్దవైసీపీ అన్న దాత పోరు..ధర్నా

**పాడేరు,సెప్టెంబర్9, ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన "అన్నదాత పోరు" కార్యక్రమం పాడేరు జిల్లా కేంద్రంలో పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కు వినతిపత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు అందజేశారు. ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు,అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం,పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రైతుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడి యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి బ్లాక్ మార్కెట్లను నియంత్రించాలి ఎరువులు పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి ఉచిత పంటలను భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపచేయాలనీ డిమాండ్ చేసారు. వర్షాల కారణంగా పంటపొలాలు దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అరకు నియోజకవర్గాల నుండీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా వివిధ అనుబంధ విభాగాల నాయకులు జడ్పిటిసిలు , ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు,

## సమన్వయంతో పనిచేసి బెర్రీ బోరర్ వ్యాప్తిని నివారించండి

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో కాఫీ తోటలకు వ్యాపిస్తున్న బెర్రీ బోరర్ తెగులు నివారించడానికి, కాఫీ రైతులు, అన్ని శాఖల ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి పి. యస్.కుమార్ సూచించారు. మంగళవారం ముంచంగిపుట్టు మండలంలోని బంగారుమెట్ట గ్రామంలోని కాఫీ తోటలను అధికారుల బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. మండలంలో సుమారు 303 గ్రామాలలో కాఫీ సాగు చేస్తున్నందున బెర్రీ బోరర్ తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ రోజూ కాఫీ తోటలను పరిశీలించుకోవాలని, బెర్రీ బోరర్ సోకినట్లయితే, వెంటనే వ్యవసాయ,ఉద్యానశాఖ అధికారులకు తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం. పీ.డి.ఓ మూర్తి, తహశీల్దార్ శంకర్ రావు, వ్యవసాయ అధికారి మురళి, ఉద్యానశాఖ అధికారి శరణ్య , డిప్యూటీ . ఈ ఓ పి ఆర్ డి చిన్నన్న, పంచాయతీ కార్యదర్శి ఫాతిమా పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయండి

**జీ కే వీధి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలో 16 పంచాయతీలలో 15 గ్రామాలు మారుమూల గ్రామాలు కావడం వలన రోడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఆ 15 గ్రామాలకు సంబంధించి మెటల్,బిటి ,సిసి రోడ్లు మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డీ.ఈ.ఈ రఘునాధరావు కి వినతిపత్రం సమర్పించిన గూడెం కొత్త వీధి తెదేపా నాయకులు.వంచుల పంచాయతీ అడగరపల్లి,జె. కొత్తూరు,మండలంలోని కాకరపాడు, పనసలొద్ది తదితర గ్రామంలో బీటి, మెటల్,సిసి రోడ్లు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంచుల పంచాయతీ జనసేన అధ్యక్షులు కూడ మధు కుమార్,జీ.కే వీధి క్లస్టర్ యూనిట్ ఇంచార్జి వడేలి పాండురాజు,ముర్ల భూపతి పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ.. నిర్మలా సీతారామన్ ఫోటోలకు పాలాభిషేకం

**పాడేరు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించి వస్తువులపై పన్ను రేట్లను తగ్గిస్తూ కేంద్రప్రభుత్వంతో నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అదేశాలు మేరకు జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, బీజేపీ గిరిజన రాష్ట్ర మోర్చా అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, సల్లా రామకృష్ణ బీజేపీ శ్రేణులు ఆద్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటో లకు పాడేరు అంబెడ్కర్ సెంటర్‌లో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసారం కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇంచార్జ్ పుట్టా గంగయ్య, బిజెపి సేవా పక్వడా జిల్లా ఇంచార్జి లు రవికుమార్ పెనుమాక స్వప్న కుమారి,స్వాభి రామచంధర్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాంగి రాజారావు,సల్లా రామకృష్ణ,ట్రైకార్ కూడా కృష్ణా రావు,వి దేవదాసు, నందోలి ఉమా మహేష్, దొంబు నాయుడు,లకే అబ్బాయి దొర,కుడుముల వెంకట రమణ, మినుముల గోపాల పాత్రుడు, సత్యనారాయణ మ్మ, బచ్చుల మంగతల్లి,వేమనబాబు,అన్ని మండలాల్లో ఉన్న మండల ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ జె. ఇ గా శివకిరణ్

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 09, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో జె. ఇ గా శివకిరణ్ విధుల్లోకి చేరారని ఇన్ ఛార్జి ఏ. ఇ కొంగర అబ్బాయిదొర తెలిపారు. చింతపల్లి నుండి బదిలీపై శివకిరణ్ వచ్చారు. ఇప్పటివరకూ జె. ఇ గా పనిచేసిన పోలేశ్వరరావు తొండంగి బదిలీ అయ్యారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## వాలేటి ఉత్తమ పురస్కారం ఎమ్మెల్యే

బొబ్బిలి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

వాలేటికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయడం చాలా ఆనందించే విషయం అని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వి ఎస్కే కే.రంగారావు అన్నారు. మంగళవారం స్థానిక దర్బార్ మహల్‌లో నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గురువులకు నా వంతు సత్కారం చేయడం ఎంతో బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. నిరంతరం ఉపాధ్యాయుల వృత్తిలో ఉంటూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ శక్తికి మించి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ సత్కారం ఏమాత్రం కాదని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కాకుండా ఉపాధ్యాయేతర అంశాలలో తనదైన శైలిలో సేవలు అందించడం. జిల్లా ఉపాధ్యాయ, పిఆర్‌టియు సంఘ నాయకులుగా ప్రతి ఉపాధ్యాయులకు అందవలసిన సేవలను ప్రభుత్వం నుంచి అందే విధంగా కృషి చేసిన వ్యక్తి ఆయన అన్నారు. ప్రతి ఉపాధ్యాయులతో తనలో ఉన్న యుక్తిని ప్రదర్శించి విద్యా ర్థులకు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆయన కృషి మరువలేనిది అని ఎమ్మెల్యే బేబీ నాయన కొనియాడారు.

## కళ్ళు లేని కబోధీ పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం.. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




చీపురుపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కళ్ళులేని కబోదు పాలన సాగిస్తుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఎరువుల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంగళవారం చీపురుపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని లావేరు రోడ్డు చివర్లలో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వైసీపీ శ్రేణులు రైతులు సంయుక్తంగా నిరసన ర్యాలీని చేపట్టారు. ప్రస్తుత సీజనకు అవసరమైన ఎరువులను సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేయకపోవడం వల్ల తీవ్ర నష్టాలకు రైతులు గురవుతున్నారు అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికార పార్టీ పిలుపుమేరకు డిఎస్పి రాఘవులు సారాధ్యంలో పోలీస్ బలగాలు భారీగా మోహరించి వైసీపీ శ్రేణులను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీస్ బలగాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు స్థానిక మూడు రోడ్ల కూడలి వంశీ విష్ణు సినిమాహాల సమీపంలో కూడా వైసీపీ శ్రేణులు అడ్డుకోవడం ప్రయత్నించినప్పటికీ వైసీపీ శ్రేణులు రైతులు దీటుగా పోలీసులు ఎదుర్కొనడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయానికి వైసీపీ శ్రేణులు తరలి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ, చీపురుపల్లి గరివిడి గుర్ల మేరకముడుదాం రాజాం తదితర ప్రాంతాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం ప్రక్కనే మద్యం సీసాలు



దత్తిరాజేలు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోగల పెదమానాపురం గ్రామ సచివాలయం పక్క ఖాళీ స్థలంలో చెత్త మద్యం బాటిల్ తో దర్శనం ఇస్తున్నాయి. ప్రతిరోజు సచివాలయ ఉద్యోగస్తులు అవి దాటుకుని లోపల విధులు నిర్వహిస్తారు ఆ పక్కనే అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి ప్రతిరోజు వాటిని చూస్తారు కానీ అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు కాలువలో చెత్త చెదారం పేరుకుపోయిందని పూడిక తీత పనులు చేపట్టలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాలువలో చెత్త అధికంగా ఉండడం వల్ల దోమలు చేరి వాటి వల్ల ప్రజలు అనారోగ్యాలు చేరుతాయని ప్రజలు భయాందోళ చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త మద్యం సీసాలు లేకుండా చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన రైతు అవగాహన సదస్సులు

### 348 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ



గరివిడి సెప్టెంబర్,9 ప్రభాతవార్త

ఎరువుల వినియోగంపై మూడు రోజులు నిర్వహించిన రైతు అవగాహన సదస్సులు మంగళవారంతో ముగిసాయని మండల వ్యవసాయ అధికారి పక్కి ప్రసాద రావు తెలిపారు. మండలానికి 348 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. రైతులకు అవసరమైన మేరకు ఎరువులు పంపిణీ చేశామన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో తహాశీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సహాయ సంచాలకులు కోటేశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు రైతులకు అవగాహన సదస్సులు మూడు రోజులు పాటు కల్పించామన్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమంతో స్వల్ప ఉద్రిక్తత

పార్వతీపురం, సెప్టెంబర్9, ప్రభాతవార్త



రాష్ట్రంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది వైయస్సార్సీపి నాయకులు విమర్శించారు. వైయస్సార్సీపి నాయకులు మంగళవారం యూరి యా కోసం అన్నదాత పూర్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన నిర్వ హించారు. స్థానిక వైయస్సార్ విగ్రహం నుండి ర్యాలీగా ఆర్డిఓ కార్యాలానికి చేరుకున్నారు. ఆర్డీవో కార్యా లయం దగ్గరలో పోలీసులు ర్యాలీకి అంత మందికి పర్మిషన్ లేదంటూ అడ్డుకొనడంతో పోలీసులు వైఎస్సా ర్సీపీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. కొంత సమయం తర్వాత కొంత మందికి అనుమతి ఇవ్వడంతో అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## గర్భాం నాలుగు రోడ్ల కూడలికి మహర్దశ

### తారు రోడ్డు కిరువైపులా కాలువ నిర్మాణాలు -అక్రమార్కులు అడ్డు తగిలినా ఆగని నిర్మాణ పనులు -ట్రాఫిక్ జామ్‌కి చెక్ -ఆనందం వ్యక్తం చేస్తున్న గర్భాం మరియు పరిసర గ్రామ ప్రజలు

మెరకముడిదాం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలో మేజర్ పంచాయతీ గర్భాం నాలుగు రోడ్లు కూడలికి ఎన్నో ఏళ్ల తర్వాత మహర్దశ పట్టింది. ఈ గ్రామం మేజర్ పంచాయతీతో పాటు, మైనింగ్ ఏరియా కావడం, రైస్ మిల్లులు ఉండటంతో పాటు, పోరలి క్వారీ నుంచి లారీలు, భారీ వాహనాల రాకపోకలు సాగుతూ ఉండేవి. తారు రోడ్డుకి ఇరువైపులా కొన్ని ఏళ్ల తరబడి అక్రమంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని దుకాణాలు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు దుకానుదారులు తారు రోడ్డుకి ఆనుకొని వ్యాపారాలు సాగిస్తూ ఉండేవారు. దీంతో భారీ వాహనాల రాకపోకలకు, వాహన చోదకులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు నానా ఇబ్బందులు ఉండేవి. ఈ గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెండు ప్రైవేట్ పాఠశాలలు ఉండడంతో పాటు మండల కేంద్రంకి వెళ్లే రహదారి కూడా ఇదే కావడంతో నిత్యం రద్దీగా ఉండేది. ఇప్పుడు ఆక్రమణదారుల షాపులు తొలగించి రోడ్డుకు ఇరువైపులా కాలువ నిర్మాణాలు చేపడుతుండడంతో గర్భాం, పరిసర గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, స్థానిక తెలుగుదేశం నాయకులు తాడ్డి శ్రీధర్, తాడ్డి సన్యాసినాయుడు, తాడ్డి చంద్రశేఖర్, గర్భాం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ తాడ్డి సత్యం నాయుడు ఆధ్వర్యంలో ఈ కాలువ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇటు వీధి కాలువల సమస్యతో పాటు, ట్రాఫిక్ జామ్‌కి చెక్ పడటంతో గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యూరియా వాడకం తగ్గించాలి-ఏడీ భానులత సూచన..

శృంగవరపుకోట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రైతులు యూరియా వాడకం తగ్గించాలని కొత్తవలస వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడీ) బి.భానులత తెలిపారు. మంగళవారం మండలంలోని బొడ్డవర సచివాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏడీ భానులత పాల్గొని మాట్లాడుతూ యూరియా వాడకం అలాగే నానో యూరియా వాడకం వలన కలిగే ప్రయోజనాలు,అవశ్యకతను గురించి ఆమె రైతులకు వివరించారు.అలాగే వరి పంటలో వేయవలసిన ఎరువులు మోతాదు మించి వేస్తున్నారని అందువలన యూరియా వాడకం బాగా తగ్గించాలని తద్వారా పురుగు ఆశించే అవకాశం తగ్గుతుందన్నారు.దీని వలన పెట్టుబడి తగ్గుతుందని ఆరోగ్యమైన పంట పండుతుందని వాతావరణ సమతుల్యం కాపాడుకోవచ్చునని ఆమె తెలిపారు.అనంతరం సచివాలయం వద్ద జరుగుతున్న, యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. మండల వ్యవసాయ శాఖాధికారి కె.రవీంద్ర, సహాయకులు సురేష్, జగన్నాథం, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో కలుగు ప్రయోజనాలు : ఏఓ శిరీషా



సాలూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

సాలూరు మండలం జిగీరాం ఇంకా తుండ రైతుసేవ కేంద్రంలో ఖరీఫ్ సీజన్లో రైతులకు అందించే యూరియా సరఫరాను స్పెషల్ ఆఫీసర్ కె. రామారావు అలాగే తాసిల్దార్ నీలకంఠరావు పర్యవేక్షించారు. మంగళవారం ఉదయం మండల వ్యవసాయ అధికారి కె. శిరీషా స్థానిక విలేకరులకు తెలియజేసిన వివరాలు ప్రకారం జిగీరాం గ్రామంలో 139 యూరియా బ్యాగులు రైతులకు అందించామని అలాగే తుండ పంచాయితీలో ఉన్న కొదమ,పట్టుచెన్నూరు ఇంకా పగులుచెన్నూరు గ్రామాల్లో ఉన్న రైతులకు 120 యూరియా బస్తాలు పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం అవుట్ రీచ్ ప్రోగ్రాంలో భాగంగా అధిక యూరియా వాడటం వలన నష్టాలు అలాగే నానో యూరియాతో కలుగు ప్రయోజనాలు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గొల్లపల్లి.పార్వతీ ఇంకా వ్యవసాయశాఖ సిబ్బంది పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత త్రినాధ రావు మాస్టారికి ఘన సత్కారం

నెల్లిమర్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాధ రావు మాస్టారి దంపతులకు ఆ పాఠశాలలో మంగళవారం ఘన సత్కారం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవాల్లో భాగంగా అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా త్రినాధ రావు మాస్టారు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ పాఠశాలలో క్లస్టర్‌లో ఉన్న 11 పాఠశాలల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మాస్టారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి ఉపాధ్యాయులందరి తరఫున త్రినాధ రావు మాస్థారి దంపతులకు దుస్సాలువ పూలదండలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మూర్తి మాట్లాడుతూ బోధనలో వినూత్న పద్ధతులు రూపకల్పన చేసి అవలంబించిన త్రినాధ రావుకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించిందని అన్నారు. త్రినాధ రావు మాస్టారుని ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంకితభావంతో విధులను నిర్వర్తించిన ప్రతి ఉద్యోగికి అధికారుల వద్ద ప్రజల వద్ద మంచి ఆదరణ గుర్తింపు లభిస్తాయని అన్నారు. కొండవెలగాడ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ధూళికేశ్వరరావు, 11 పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండవెలగాడలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



నెల్లిమర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యూరియా అందుబాటు, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నానో యూరియా ఉపయోగాల గురించి విశదీకరించి, సాంకేతికపరమైన ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రైతులు సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ఉపయోగించడం ద్వారా ఉత్పాదకత పెంపు, ఖర్చుల తగ్గింపు, నేల సారవంతత కాపాడుకోవడం వంటి ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు.మండలంలో ప్రైవేట్ ఎరువుల విక్రయ దారులు ఎవరైనా ఒక నెలలో ఆధార్ నెంబర్ ప్రకారం ఐఎఫ్ఎంఎస్ లో 5 బస్తాల కంటే ఎక్కువ పంపిణీ చేసినట్లు అయితే ఆ వివరాలు జిల్లా కలెక్టర్ లాగిన్‌కి వచ్చినట్లు అయితే అట్టి ఎరువుల దుకాణ దారుల లైసెన్స్ లు సస్పెండ్ చెయ్యడానికి సిఫారసు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకరాలు యామిని, రైతులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద నిర్వాసితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



లక్కవరపుకోట మండలంలోని మార్లపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వలన ఇళ్లు కాలిపోయి నిర్వాశితులు అయిన సంగతి పాటకులకు విధితమే ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అగ్నిప్రమాద నిర్వాసితులను మంగళవారం పరామర్శించడంతో పాటు నిత్యావసర సరుకుల పంపిణీ చేసారుఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే తన సొంత నిధులు కొంత అలాగే రెడ్ క్రాస్ సంస్థ వారి సహకారంతో అగ్ని ప్రమాద నిర్వాసితులకు నిత్యవసర సరుకులు, రైస్ బ్యాగులు, దుప్పట్లు అందించడం జరిగింది..బాధితులకు. ఏ అవసరం ఉన్న తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యడ్ల పైడిరాజు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అయితే గ్రామ సర్పంచ్ గోగాడ సత్యం ఈ కార్యక్రమంకి హాజరు కాలేదు గ్రామంలో ఆ సమయంలో లేరో లేక ఎమ్మెల్యే వస్తున్నా సమాచారం సర్పంచ్‌కి ముందుగా తెలియలేదా లేక కావాలని సర్పంచ్‌ని పిలువలేదా అనే ప్రశ్నలు గ్రామస్థుల్లో నెలకొన్నాయి.

## ఏఎంసీ డైరెక్టర్ ఎం.ఎం. నాయుడుకు ఘన సత్కారం



నెల్లిమర్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ.ఎం.సి) డైరెక్టర్గా నియమితులైన నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు ఎం.ఎం నాయుడుకు ఆ గ్రామంలో ఘన సత్కారం జరిగింది. గ్రామంలోని పోలుబోతు వారి ఇలవేల్పు, ఇష్టదైవం ఒడ్డు పోలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నాయుడుకు దుస్సాలువ కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ప్రజా సేవకు అంకితమైన నాయుడు రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గరివిడి ఎంఈఓ పోలుబోతు రామారావు, మాజీ డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి, రాము, నారాయణరావు, దుర్గాప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

## రైతులు సాగు ఖర్చు తగ్గిస్తూ అదనపు ఆదాయం పొందాలి

### సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యవతి

పాచిపెంట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రైతులు విచక్షణ రహితంగా రసాయనాలు వాడకుండా దిగుబడి పెంచడమే కాకుండా సాగు ఖర్చులను కూడా తగ్గిస్తూ భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ అంతర పంటలు గట్లు మీద కంది విత్తనాలు ద్వారా అదనపు ఆదాయాన్ని పొందే విధంగా ఆలోచించాలని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యవతి అన్నారు. మండలంలో పి కొనవలస గ్రామంలో పొలం పిలుస్తోంది. రైతులతో మాట్లాడుతూ రైతులు అనవసరంగా దుబ్బు గుళికలు వంటి వాటిపై అదనపు ఖర్చులు పెడుతున్నారని వ్యవసాయ శాఖ సూచనలు తీసుకుని సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. అనంతరం పనుకోవలస విశ్వనాధపురం రైతులకు యూరియా పంపిణీ పరిశీలించి విచక్షణ రహితంగా యూరియాను వాడొద్దని ప్రస్తుత సాగు అవసరాలకు సరిపడా యూరియాను మాత్రమే రైతులకు తీసుకుని వెళ్లాలని తదుపరి దఫా కోసం మరల ఎరువులు వస్తాయని ఆందోళన పడవద్దని తెలిపారు. ప్రకృతి సేద్య సిఆర్పి విజయ్ ఆధ్వర్యంలో బొబ్బిలి వలసలో ప్రకృతి సేద్య రైతు మృత్యుంజయరావు తయారుచేసిన 600 లీటర్ల ఘనజీవామృతం తయారీలో పాల్గొన్నారు ఘన ద్రవ జీవామృతల తయారీ ద్వారా రసాయన ఎరువులు పై భారం తగ్గించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య అధికారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీ.. వృద్ధుడు మృతి- ఎడ్ల బండి ప్రమాదంలో మరొకరు మృతి



శృంగవరపుకోట,సెప్టెంబర్9, ప్రభాతవార్త

ట్రాక్టర్ డీకొనడంతో వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఎస్.కోటలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు మేరకు ఎస్.కోట కొటాన వీధికి చెందిన కోటాన వల్లయ్య అనే వృద్ధుడు వన్ వే ట్రాఫిక్ జంక్షన్ సమీపంలో ఉన్న తమ అన్న కొడుకు నారాయణరావు ఇంటికి బోజనానికి నడుచు కుంటూ వెలుతుండగా వెనుక నుంచి వచ్చిన ట్రాక్టర్ అకస్మాత్తుగా వల్లయ్యను డీకొంది.దింతో వల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.ఈమేరకు మృతుడి వల్లయ్య అన్న కొడుకు ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేశారు. అదేవిధంగా మండల పరిధిలో వేములాపల్లి గ్రామానికి చెందిన బొడబల్ల సన్యాసిరావు(48)తన ఎడ్ల బండిపై ఇసుకను తరలిస్తుండగా అకస్మాత్తుగా కిందకు జారిపడడంతో అతనిపై నుంచి ఎడ్ల బండి ఎక్కిపోవడంతో స్థానికులు గమనించి వెంటనే సన్యాసిరావును ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రికి తరలించారు.అయితే అతను చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈమేరకు అతను భార్య బొడబల్ల ఉమ ఇచ్చిన పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వివిన్ మూర్తి తెలిపారు.

## 10 గ్రామాల నుంచి 102 రెవెన్యూ వినతులు తహసీల్దార్



లక్కవరపుకోట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రెవిన్యూ గ్రీవెన్స్‌లో 10 గ్రామాల రైతులు భూ యజమానుల నుంచి ఒక్క రోజులో 102 వినతులు వచ్చాయి అని ఎల్ కోట మండల తహసీల్దార్ కోరాడ శ్రీనివాస్ తెలిపారు మండలంలో ఇంకా రీ సర్వే జరగని 20 రెవెన్యూ గ్రామాలలో గల రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులు నిర్వహించే ఈ గ్రీవెన్స్‌లో మెదటి రోజు మంగళవారం భారీ స్పందన లభించింది అని ఈ గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తా మన్నారు 10వతేది మిగిలిన 10 గ్రామాల రైతుల నుంచి వినతులు స్వీకరి స్తాము అన్నారు 10న ఎల్ కోట గని వాడ మల్లీవీడు నిడు గట్టు రేగ వెంకన్న పాలెం చందులూరు శ్రీరామ్ పురం తామరపల్లి గజపతి నగరం గ్రామాల రైతులు పాల్గొని దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

## వైసిపి నాయకుల హౌస్ అరెస్ట్

మక్కువ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



యూరియా కొరతపై మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు పోరుబాట కార్యక్రమానికి బయలుదేరుతున్న వైసీపీ శ్రేణులను వారి ఇల్లు దగ్గర పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పార్వతీపురం జిల్లా కేంద్రంలో జరగనున్న "రైతు పోరుబాట" కార్యక్రమానికి హాజరవడానికి బయలు దేరుతున్న రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెడ్పిటిసి మావుడి శ్రీనివాసరావును, మక్కువ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడుని, మక్కువ మండల వైసిపి నాయకులను కార్యకర్తలను వారి ఇంటి వద్ద గృహనిర్బంధం చేశారు.

## బొడ్డవరలో రైతులకు యూరియా పంపిణీ



శృంగవరపుకోట,సెప్టెంబర్9, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర సచివాలయం వద్ద మంగళవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మూల బొడ్డవర, దారపర్తి గిరిజన పంచాయతీల్లో ఉన్న రైతులకు ఒక్కొక్క బస్తా చెప్పున యూరియాను పంపిణీ చేశారు. దారపర్తి సర్పంచ్ బట్నాని సన్యాసి తమ పంచాయతీలో ఉన్న పలు గ్రామాల గిరిజన రైతులకు దగ్గరుండి యూరియా బస్తాలను అందజేశారు. ప్రస్తుతం సచివాలయానికి వచ్చిన పది టన్నుల యూరియాను క్లస్టర్ పరిధిలో ఉన్న మూల బొడ్డవర,దారపర్తి పంచాయతీల రైతులకు పంపిణీ చేస్తున్నామని మరో రెండు రోజుల్లో మళ్లి యూరియా స్టాకు వస్తుందని సచివాలయం హార్టీకల్చర్ సిబ్బంది జగన్నాథం తెలిపారు.

## యూరియ కోసం రైతు సేవా కేంద్రం వద్ద బారులు తీరిన రైతులు

దత్తిరాజేరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని టీ బూర్జు వలస రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులుబారులు తీశారు యూరియా అందక రైతులు గొడవ చేశారు భూపాల రాజపురం రైతులు భూములు ఆన్లైన్లో లేవని మీకు యూరియా ఇవ్వలేమని వ్యవసాయ సహాయకురాలు చెప్పడంతో లైన్‌లో ఉన్న రైతులందరూ ఒక్కసారి గొడవపడ్డారు. వరి పంటకు ఎకరాకు 10వేలు రూపాయలు దాటి ఖర్చయిందని ఇప్పుడు కనీసం ఏరువు లేకుండా పంట ఎలా పండుతాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఎప్పుడు ఇటువంటి పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రైతుకు కష్టాలు మొదలయ్యాయని ఎన్నికల్లో రైతుని రాజుని చేస్తా రైతు లేనిదే రాజ్యాలు లేవని చెప్పిన నాయకులు కనీసం రైతుకి ఎరువు కూడా లేకుండా చేస్తున్నారని రైతు కడుపు మంటతో నిలువున ముంచి అన్నదాత ఆవేదన పట్టించుకోవాలని ప్రభుత్వాన్ని మొరపెట్టుకుంటున్నారు పోలీసుల చొరవతో పై అధికారులతో మాట్లాడి ప్రతి రైతుకు ఒక్కొక్క బస్తా యూరియా ఇవ్వడంతో రైతులు సంతృప్తి చెందారు.

## యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తుంది టీడీపీ అండ్ కో...!

### వైసీపీ ప్రభుత్వంలో యూరియా రైతులు ఇంటికి -కూటమి సర్కార్ హయంలో ఎరువుకు కరువు -మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆగ్రహం



సాలూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్నది టిడిపి నాయకులు ఇంకా పెద్దలు అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కూటమి ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. మంగళవారం మన్యం జిల్లాలో జరిగిన అన్నదాత పోరు శాంతియుత నిరసన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తూ గత వైసీపీ ప్రభుత్వంలో యూరియా అన్నదాతలు ఇంటికి నేరుగా వాలంటర్లే పంపిణీ చేసేవారని స్పష్టం చేశారు. ఇప్పుడు కూటమి సర్కార్‌లో ఉన్న టిడిపి అండ్ కో బ్యాచ్ యూరియా బ్లాక్ మార్కట్ కు తరలించి రైతన్నకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహించారు.అలాగే ఈ విషయాన్ని జిల్లా అధికారులతో యూరియా కొరత లేదంటు టిడిపి ప్రజాప్రతినిధులు మభ్య పెడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఖరీఫ్ సీజన్ సగం ముగిసిందని అయినా అవసరమైన ఎరువులు అందక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అందువలనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "అన్నదాత పోరు" నిరసన కార్యక్రమం చేస్తుందని అలాగే రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర క్లారిటీ ఇచ్చారు.

## పారిశుధ్య పనులు మెరుగ్గా ఉండాలి

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



స్థానిక కొత్తమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు 23 నుంచి 25వ తేదీవరకు నిర్వహించనున్నారని, ఆలయ ప్రాంగణంలో పారిశద్య కార్యక్రమాలు మెరుగ్గా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య అన్నారు. ఆలయ పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఆలయ ఈవోతో మాట్లాడారు. జాతరకు సంబంధించి తగిన సలహాలు సూచనలు అందించారు. ఈ పరిశీలనతో డీఎల్‌పీవో ఐ.వి.రమణ, డిప్యూటీ ఎంపీడీవో ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు పోతున్నాయని వైసీపీ ధర్నా

బొబ్బిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:




రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలి పోతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఎస్.వెంకట్ చిన్నప్ప నాయుడు, బెల్లాన చంద్రశేఖర్, వైయస్సార్సీపి కమిటీ సభ్యులు, రైతులు ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం 15 మందికి అనుమతి ఇవ్వడంతో డీఎస్పీ భవ్యశ్రీ, సీఐ కె.సతీష్‌కుమార్‌లు పార్టీ కార్యాలయం ముందు నేతలను నిలువరించి ముఖ్య నేతలు 15 మందిని ఆర్డిఓ కార్యాలయంలోకి వెళ్లడానికి అనుమతి ఇవ్వడంతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని, దీనికి ప్రభుత్వ అసమర్ధతే ముఖ్య కారణమన్నారు. దీన్ని కప్పిపుచ్చుకోవడానికి మా నుంచి వ్యతిరేకత రాకుండా ఎక్కడికక్కడే పోలీసులు మోహరించి మా నోళ్లు మూయించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు దీనిపై స్పందించి రైతులకు సరఫరా చేయాల్సిన ఎరువులు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోకపోతే మేము పోరుబాట పట్టడం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు లెక్కల నాయుడుబాబు, ఇంటి గోపాలరావు. రమేష్ నాయుడు. తూముల భాస్కరరావు, పార్టీ కార్యకర్తలు, వైయస్సార్సీపి నియోజకవర్గస్థాయి ఎంపీపీలు, జెడ్పీటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

9-9-TERA PAGE 8.qxd:9-9-TERA PAGE 8.qxd 1/1/02 6:02 AM Page 1



# 'దక్ష ' ట్రైలర్‌పై అల్లు అర్జున్ ప్రశంసలు

## సెప్టెంబరు 19న విడుదల..



మంచు లక్ష్మీ ప్రసన్న ప్రధాన పాత్రలో శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ అండ్ మంచు ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై రూపుదిద్దుకుంటున్న చిత్రం 'దక్ష ది డెడ్‌లీ కాన్స్పిరసీ'. ఇందులో డాక్టర్ మంచు మోహన్ బాబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ, కూతుళ్లు కలిసి మొదటి సారిగా ఇందులో కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వంశీ కృష్ణ మల్లా అందించారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని, సెన్సార్ బోర్డ్ నుంచి యు/ఎ సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదల చేసేందుకు మేకర్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా విడుదల చేసి, చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తన ట్వీట్‌లో.. నా మిత్రురాలు, ఆప్తురాలైన లక్ష్మీ మంచుకి, ఆమె తదుపరి చిత్రం దక్షకు శుభాకాంక్షలు. మీకు ఆత్మీయమైన నా ప్రేమను తెలియజేస్తున్నాను. మీరు, మోహన్‌బాబు కలిసి తెరపై కనిపించడం చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వంశీ కృష్ణ మల్లా చిత్ర బృందానికి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు వంశీ కృష్ణ మల్లా మాట్లాడుతూ, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సార్‌కు థ్యాంక్స్. ఆయనకు ట్రైలర్ నచ్చినందుకు చాలా చాలా హ్యాపీగా ఉంది. దుబాయ్‌లో జరిగిన సైమా2025 వేడుకల్లోనూ ట్రైలర్‌ను ప్రదర్శించగా, అక్కడ కూడా అందరికీ నచ్చింది. ఈ సినిమాపై ఎంతో నమ్మకంతో
ఉన్నాం. మా సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచు లక్ష్మీ ఇప్పటి వరకు చేయని అద్భుతమైన పాత్రని ఇందులో
చేశారు. అలాగే మోహన్ బాబుని, మంచు లక్ష్మీని ఏకకాలంలో డైరెక్ట్ చేసే అవకాశం వచ్చినందుకు చాలా హ్యాపీ. సినిమా చాలా బాగా వచ్చింది. సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. అందరూ ఈ సినిమాను థియేటర్లలో చూసి ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. మంచు మోహన్‌బాబు, మంచు లక్ష్మీ, సముద్రఖని, మలయాళ నటుడు సిద్దిక్, విశ్వంత్, చిత్రా శుక్లా, రంగస్థలం మహేష్, జెమినీ సురేష్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: అచు రాజమణిఛాయాగ్రహణం: గోకుల్ భారతి, నృత్య దర్శకురాలు: బృంద
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వంశీ కృష్ణ మల్లా.





# కనకరత్నమ్మ కొడుకు కావడం

## గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను అల్లు అరవింద్..

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి కనకరత్నమ్మ దశదిన కర్మనుసోమవారం నాడు నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లతో పాటుగా రామ్ చరణ్, సాయి ధరమ్ తేజ్‌ఇలా మెగా హీరోలంతా అల్లు కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ తన తల్లి గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు.



పరిపూర్ణమైన జీవితాన్ని గడిపిన అల్లు కనకరత్నమ్మ గురించి ఆయన ఇంకేం చెప్పారంటే..మా అమ్మ ఇహలోకాల్ని వదిలి పరలోకాలకు ప్రయాణించే మొదటి రోజుని సంతోషంగా నిర్వహించాం. మా అమ్మ 11వ రోజుని సెలెబ్రేట్ చేశాం. అలా ఎందుకు సెలెబ్రేట్ చేశామన్న వివరణ అందరికీ ఇవ్వాలని అనిపించింది. మా తల్లి చనిపోయినప్పుడు మా ఫ్యామిలీ మెంబర్స్ అంతా కూడా కొంత బాధపడ్డాం. మా తల్లి మా నుంచి విడిపోయిందని బాధపడ్డాం కానీ ఓ రెండు గంటల తరువాత దాన్నుంచి బయటకు వచ్చాం. మా తల్లిని సంతోషంగా సాగనంపాలని నిర్ణయించుకున్నాం. నాకు తెలిసి ఇటువంటి ఈ 94 ఏళ్ల సుదీర్ఘమైన జీవితం ఎవ్వరికీ కలిగి ఉండకపోవచ్చు. వెయ్యి చిత్రాలకు పైగా నటించిన అల్లు రామలింగయ్య భార్యగా జీవితాన్ని సాగించారు. ఆమె కన్నవారిలో నేను ఉన్నాను. నా గురించి ఎద్దగా చెప్పుకోవాల్సి న పని లేదు. మెగాస్టార్, గొప్ప మానవతావాది లాంటి చిరంజీవిని అల్లుడిలా పొందారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అల్లు అర్జున్, రామ్‌చరణ్, అల్లు శిరీష్, అల్లు వెంకటేష్ వంటి మనవళ్లను చూశారు. వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ ఇలా మా కుటుంబంలో ఎంతో మంది స్టార్స్ ఉన్నారు. వారందరినీ మా అమ్మ చూస్తూ సంతోషించేవారు. 12 మంది ముని మనవళ్లు, మనవరాళ్లతో సంతోషంగా గడిపేవారు. ఆమె తుది ప్రయాణంలో ఇలా ముని మనవళ్లు, ముని మనవరాల్లు పాల్గొన్నారు.

.పదహారేళ్ల బాలిక రాట్నం ఉడుకుతుంటే.. యువకుడైన రామలింగయ్య చూసి ఇష్టపడ్డారు. అలా వారిద్దరి ప్రయాణం మొదలైంది. మా నాన్న హార్డ్ కోర్ కమ్యూనిస్టు. మా నాన్న అర్ధరాత్రి సహచరులతో వచ్చినా సరే మా అమ్మవండి పెట్టేవారు. నేను మా అమ్మ కడుపులో ఉండగా మా నాన్నని కడలూరు జైల్లో పెట్టారు. స్వతంత్ర్య పోరాటం, కమ్యూనిస్టుగా ఉండటం, జైలుకు వెళ్లడం వంటివి జరుగుతుండేవి. అయితే ఆ తరువాత ఎక్కువ అవకాశాలేవీ రాలేదు. ఆ సమయంలో కుటుంబ పోషణ కష్టంగా ఉండేదని మా అమ్మ చెబుతుండేవారు. మూగ మనసులుతరువాత స్టార్డం వచ్చింది. అలాంటి ప్రయాణం సాగించిన వ్యక్తి జీవితా న్ని వివరంగా చెప్పాలని అనుకుంటున్నాను. అల్లు అర్జున్ ఆర్య సక్సెస్ చూసిన తరువాతే మా నాన్న చనిపోయారు. అంటే మనవడి సక్సెస్ చూసిన తరువాత ఆయన చనిపోయారు. నాన్న గారు చనిపోయిన తరువాత కూడా మా తల్లి ఒంటరిగానే ఉంటూ వచ్చారు. మాతల్లి కోసం డాక్టరైన మా చెల్లి వసంత లక్ష్మీ, అక్కని కూడా పక్క ఇంట్లోనే పెట్టాను. మా బంధువు కాకపోయినా.. కూతురి కన్నా ఎక్కువగా ప్రేమించి, దగ్గరుండి చూసుకున్న టేక్ కేర్ లక్ష్మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఆమెకు ఎంత డబ్బు ఇచ్చినా కూడా రుణం తీరేది కాదు. పక్కింట్లోనే ఉండి డాక్టర్ వెంకటేశ్వరరావు నిరంతరం పర్యవేక్షిస్తుండేవారు. ఆమెకు చివరి క్షణాల్లో చిరంజీవికి ఆమెను చూడడానికి వచ్చారు.ఆమె సంతోషంతో కళ్లు తెరిచి.. ఏదో చెప్పాలని ప్రయత్నించారు. అంతలా ఆమెకు చిరంజీవి గారంటే ఇష్టం. కూడా మా అమ్మగారంటే చాలా ఇష్టం. ఇలా మా కుటుంబంలో ప్రతీ ఒక్కరితోనూ ఆమెకు ఎంతో అనుబంధం ఉంది.అలాంటి గొప్ప తల్లి కడుపున పుట్టడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న జాన్వీకపూర్..



దివంగత నటీమణి శ్రీదేవి కూతురిగా, ప్రముఖ నిర్మాత బోనీకపూర్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ చిన్నది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే తన అందంతో అభిమానులను మాయ చేసింది. అటు తెలుగు ఆడియన్స్ కూడా ఈ ముద్దుగుమ్మ తెలుగులో నటించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి తోడు శ్రీదేవి కూడా తన కూతురి మొదటి ఎంట్రీ సీనియర్ ఎన్టీఆర్ మనవడు జూనియర్ ఎన్టీఆర్ తోనే జరగాలి అని, తన కోరికను జూనియర్ ఎన్టీఆర్ తో చెప్పిందట. ఆయన ఈ విషయాన్ని గతంలో చెప్పగా.. జాన్వీకపూర్ కూడా తన తల్లి కోరికను నెరవేరుస్తూ.. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమయ్యింది. గంటలపాటు తీవ్ర భావోద్వేగంతో ఉండిపోయాం: అల్లు అరవింద్ అలా మొదటి సినిమాతోనే మంచి విజయం అందుకున్న ఈమె.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది.. కేవలం తనకున్న క్రేజ్ కారణంతోనే తెలుగు తొలి చిత్రం దేవర కోసం ఏకంగా రూ.5కోట్లు తీసుకొని సరికొత్త రికార్డు సృష్టించింది జాన్వీ కపూర్. ఇకపోతే జాన్వీ కపూర్ కి కూడా.. కానీ అసలు విషయాన్ని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు బోనీకపూర్.

# ది బ్యూటిఫుల్ అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ రిలీజ్



రోషన్, ప్రదీప్ అద్వైతం, స్వప్న సినిమాస్, ఆనందిఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ ఛాంపియన్ నుంచి చంద్రకళగా యంగ్ హీరో రోషన్ ప్రస్తుతం తన లేటెస్ట్ ఫిల్మ్ ఛాంపియన్ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాను, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఛాంపియన్ ఫస్ట్ లుక్, ఆసక్తికరమైన టీజర్ గ్లింప్స్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. మేకర్స్ ఇప్పుడు సినిమా హీరోయిన్ ను పరిచయం చేశారు. స్వప్న సినిమాస్ కొత్త ట్యాలెంట్ ని వెలుగులోకి తీసుకురావడంలో ముందువరుసలో వుంటుంది. బ్లాక్‌బస్టర్ సీతా రామంతో తెలుగులోకి అడుగుపెట్టిన మృణాల్ ఠాకూర్ అందుకు నిదర్శనం. ఇప్పుడు ఆమె పరిశ్రమలో అత్యంత బిజీగా ఉన్న నటీమణులలో ఒకరు. ఆ ట్రెడిషన్ ని కొనసాగిస్తూ, ఛాంపియన్‌లో ట్యాలెంటెడ్ మలయాళ నటి అనస్వర రాజన్‌ను పరిచయం చేస్తోంది.


ఆమె పుట్టినరోజు సందర్భంగా, చంద్రకళగా అనశ్వర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ రెట్రోస్టైల్ దుస్తులలో గాజులు, సింధూరంతో అందంగా కనిపించింది. కథలో ఇంపాక్ట్ క్రియేట్ చేసే పాత్రను ఫస్ట్‌లుక్ చూస్తే అర్థమోతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్. మాధీ, సంగీతం మిక్కీ జె. మేయర్. ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి. ఇతర తారాగణం, సిబ్బంది వివరాలు త్వరలో తెలిజేస్తారు.

తారాగణం: రోషన్, అనస్వర రాజన్. సాంకేతిక సిబ్బంది:నిర్మాణ బ్యానర్లు: స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్, సమర్పణ: జీ స్టూడియోస్‌దర్శకత్వం: ప్రదీప్ అద్వైతం, డిఓపి: ఆర్ మాధీ, సంగీతం: మిక్కీ జె మేయంఆర్ట్ డైరెక్టర్: తోటతరణి, పీఆర్వో: వంశీశేఖర్.

# టాలీవుడ్ లో సత్తా చాటుతున్న తెలుగమ్మాయి



సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే. మిగతా భాష ఇండస్ట్రీలతో పోల్చుకుంటే టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు అవకాశాలు చాలా తక్కువగా ఇస్తారని.. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై తమ గొంతును వినిపించారు. ముఖ్యంగా అంజలి, అనన నాగళ్ళ ఇలా ఎంతోమంది తెలుగు హీరోయిన్స్ సత్తా చాటే ప్రయత్నం చేశారు కానీ సొంత భాషలో అవకాశాలు రాకపోవడంతో పరాయి భాషలో అవకాశాలు అందుకొని.. అక్కడ స్టార్ హీరోయిన్ లుగా చలామణి అవుతున్నారు. కానీ ఇప్పుడిప్పుడే తెలుగు హీరోయిన్లు కూడా టాలీవుడ్ లో సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బేబీ సినిమాతో సంచలనం సృష్టించి అందరి దృష్టిని ఆకట్టుకుంది వైష్ణవి చైతన్య. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో తెలుగమ్మాయి కూడా వచ్చి చేరింది. ఆమె శివాని నాగారం. తాజాగా వచ్చిన ఖిలిటిల్ హార్ట్స్ఖి అనే సినిమాతో సరికొత్త విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ చిన్నది. అసలు విషయంలోకి వెళ్తే... షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టి ఇప్పుడు బిగ్ స్క్రీన్ లో సత్తా చాటుతూ ముందుకు వెళ్తోంది హైదరాబాదీ అమ్మాయి. ప్రస్తుతం 90ఎస్ బయోపిక్ ఫేమ్ మోళి సరసన లిటిల్ హార్ట్స్ సినిమాలో కాత్యాయని పాత్ర పోషించి యువ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు పెద్ద పెద్ద స్టార్ సెలబ్రిటీల చిత్రాలకు పోటీగా నిలిచి స్వదేశీ ప్రతిభ బలంగా నిలబడగలదు అని నిరూపించింది ఈ ముద్దుగుమ్మ. విషయంలోకి వెళ్తే.. సెప్టెంబర్ 5వ తేదీన లిటిల్ హార్ట్స్ సినిమా విడుదలైన విషయం తెలిసిందే.



# మెగా సుప్రీం సంబరాల ఏటిగట్టు పీటర్‌హెయిన్‌తో కీలక షెడ్యూల్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ పాన్‌ఇండియా మూవీ సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి ) పీటర్ హెయిన్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్స్ తో కీలక షెడ్యూల్

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి) కీలకమైన షూటింగ్ షెడ్యూల్ లోకి ఎంటరైయింది. రోహిత్ కెపి దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మించిన ఈ చిత్రం 125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇది సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. సెప్టెంబర్ మధ్యలో ప్రారంభమయ్యే అప్ కమింగ్ షెడ్యూల్‌లో పీటర్ హెయిన్ కొరియోగ్రఫీ చేసిన అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటుంది.

పవర్ ఫుల్ విలన్ పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో సాయి దుర్గ తేజ్ తలపడతారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సిజిఐ వర్క్ కూడా వేగంగా జరుగుతోంది. సాయి దుర్గ తేజ్ గత రెండు సంవత్సరాలుగా 'సంబరాల ఏటి గట్టు' కోసం అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ పాత్రకు అద్భుతంగా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. మొదట దసరా సందర్భంగా విడుదల చేయాలని అనుకున్నా, ఇండస్ట్రీ సమ్మె కారణంగా రిలీజ్ వాయిదా పడింది. త్వరలోనే మేకర్స్ కొత్త రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు.

హనుమాన్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఎస్‌వైజి ఒకటిగా నిలుస్తోంది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న సంబరాల యేటి గట్టు పాన్‌ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: సాయి దుర్గ తేజ్, ఐశ్వర్య లక్ష్మీ, జగపతి బాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల, రవికృష్ణ.

# ఎక్స్‌ట్రార్డినరీ ఫాంటసీ విజువల్ వండర్ "మిరాయ్"





సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా విజువల్ వండర్ మిరాయ్. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథ మీరు చేయడానికి కారణం?**

నాకు చిన్నప్పుడు చందమామ కథలు, అమరచిత్ర కథలు అంటే చాలా ఇష్టం. ఆ కథలన్నీ కూడా మన రామాయణ మహాభారత ఇతిహాసాలకి కనెక్ట్ గా ఉంటాయి. మిరాయ్ కూడా అద్భుతమైన ఫాంటసీ అడ్వెంచర్. చరిత్రతో పాటు ఫిక్షన్ కూడా బ్లెండ్ అయి ఉంది. కార్తీక్ కథ చెప్పగానే చాలా నచ్చింది. అశోకుడు మొత్తం జ్ఞానాన్ని 9 పుస్తకాల్లో నిక్షిప్తం చేశాడు. అందులో వాటి రక్షణ ఎనిమిది మంది యోధులకు ఇస్తాడు. ఒక పుస్తకం మాత్రం ఒక ఆశ్రమానికి ఇస్తాడు.

**ఆ పుస్తకాల ప్రాధాన్యత ఏమిటి?**వాటి గురించి హీరో, విలన్ ఎలాంటి పోరాటం చేశారనే అద్భుతంగా వుంటుంది. తేజ చాలా హార్డ్ వర్క్ చేశారు. థాయిలాండ్ లో యాక్షన్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. అలాగే మనోజ్ పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపిస్తారు. చాలా అనుభవం వున్న నటీనటులు ఇందులో చాలా ముఖ్యమైన పాత్రలు పోషించారు. మిరాయి ఒక తల్లి సంకల్పంతో ముడిపడిన కథ, ఆ సంకల్పం ఏమిటనే తెరపై అద్భుతంగా వచ్చింది.

**కార్తీక్ బ్రిలియంట్ సినిమాటోగ్రఫర్. తనకిలోకేషన్‌లో ఏం కావాలి?** సెట్లో ఏం ఉండాలి, ఏవి గ్రాఫిక్స్ లో ఉండాలనే ఫుల్ క్లారిటీ ఉంది. ఈ సినిమాలో లోకేషన్స్, గ్రాఫిక్స్ ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ఫాంటసీలో ప్రీమియర్స్ వేసే ఆలోచన ఉందా? డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాలి.

**ఈ సినిమాకి మీరు చాలా ఇన్వాల్వ్ చేసినట్టుగా అనిపిస్తోంది?**నేను డీప్ గా ఇన్వాల్వ్ అయిన చేసిన సినిమా ఇదే. బిగ్ కాన్వాస్ ఉన్న సినిమా ఇది శ్రీరాముల వారు కనిపించడానికి మంచి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉంటుంది. అది థియేటర్స్ లో చాలా మంచి ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

**రాజాసాబ్ గురించి?**

రాజాసాబ్ జనవరి 9న వస్తుంది. కాంతార2 తో ట్రైలర్ రిలీజ్ చేస్తున్నాం. ప్రభాస్ గారికి బర్త్ డే కి ఫస్ట్ సింగిల్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నాం.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

తెలుసు కదా నెక్స్ట మంత్ వస్తుంది. తర్వాత మోగ్లీ ఉంటుంది.